

విజయవాడ పంపేందుకు ఆహార ప్యాకెట్లను సిద్ధం చేస్తున్న కార్మికులు

# మేము సైతం

- వరద బాధితుల కోసం కదిలిన యంత్రాంగం
- ఒంగోలు నుంచి విజయవాడకు ఆహారం
- ప్రత్యేక వాహనాల్లో తరలింపు
- 75వేల భోజనం ప్యాకెట్లు, ఇతర నిత్యావసరాలు
- లారీలలో వెళ్లిన 35 బోట్లు
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అన్సారియా
- ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా అధికారుల చర్యలు

ఒంగోలు (కలెక్టరేట్), సెప్టెంబరు 2: వాయుగుండం ప్రభావంతో అతలాకుతలమైన ఎన్టీఆర్ జిల్లాకు అవసరమైన ఆహారం, మంచినీళ్ల బాటిళ్లు, మజ్జిగ, ఇతర నిత్యావసరాలను పంపేందుకు అవసరమైన చర్యలలో జిల్లా యంత్రాంగం నిమగ్నమైంది. సోమవారం మధ్యాహ్నం ఒక విడత వాహనాలలో పంపగా, రాత్రికి కూడా తరలించింది ఎన్టీఆర్ జిల్లాను గత మూడు రోజుల నుంచి వరద ముంచెత్తుతుండటంతో సమీపంలో ఉన్న ప్రకాశం జిల్లా నుంచి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు చేపట్టారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా నేతృత్వంలో రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న బచ్చల బాలయ్య కళ్యాణ మండపంలో అందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. సోమవారం ఉదయం పది గంటలకే ఎన్టీఆర్ జిల్లాకు 25వేల ఆహార పొట్లాలతోపాటు వాటర్ బాటిళ్లు, మజ్జిగ, బిస్కెట్ ప్యాకెట్లను ప్రత్యేక వాహనాల్లో అధికారులు పంపారు. రాత్రికి మరో 50వేల ఆహార ప్యాకెట్లను పంపించారు. మరోవైపు ముంపు ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలను చేపట్టేందుకు జిల్లా నుంచి అధికారులు అక్కడికి వెళ్లారు. వారంతా ముంపు ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. మరోవైపు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ముంపు బాధితుల కోసం బ్రెడ్లు లాంటి నిల్వ ఉండే ఆహార పదార్థాలను కూడా ప్రత్యేక వాహనాల్లో తరలించారు. కాగా బచ్చల బాలయ్య కళ్యాణ మండపంలో ఏర్పాట్లను కలెక్టర్ తమీమ్ అన్సారియా పరిశీలించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.



విజయవాడకు తరలిస్తున్న బోట్లు

# జిల్లాపై వాయుగుండం ప్రభావం తక్కువే

- మార్కాపురం డివిజన్‌లో ఎక్కువ వర్షపాతం
- ఎన్టీఆర్ జిల్లాకు ఆహార ప్యాకెట్లు
- అక్కడ సహాయక చర్యల్లో జేసీతోపాటు పలుశాఖల అధికారులు
- కలెక్టర్ తమీమ్ అన్సారియా వెల్లడి

ఒంగోలు (కలెక్టరేట్), సెప్టెంబరు 2 : 'వాయుగుండం ప్రభావం జిల్లాలో తక్కువే. మార్కాపురం డివిజన్‌లో మాత్రం ఎక్కువ వర్షపాతం నమోదైంది. దీంతో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ప్రజలు అటువైపు వెళ్లకుండా అవసరమైన బందోబస్తును ఏర్పాటు చేశాం' అని కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వాయుగుండం ప్రభావం జిల్లాపై తక్కువగా ఉన్నా మార్కాపురం డివిజన్‌లో మాత్రం అధికంగా వర్షం పడిందన్నారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి



ఒంగోలులో అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ అన్సారియా

నష్టం జరగకుండా రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ అధికారులను సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. వర్షాలకు జిల్లాలోని రాచర్ల, సీఎస్‌పురం మండలాలతోపాటు పలుప్రాంతాల్లో కొంతమేర పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు పేర్కొన్నారు. వాయుగుండం ప్రభావం ఎక్కువగా ఉన్న ఎన్టీఆర్ జిల్లాకు సహాయక చర్యల నిమిత్తం కొత్తపట్నం, సింగరాయకొండ ప్రాంతాల నుంచి 35 బోట్లను పంపించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఒంగోలు నుంచి ఎన్టీఆర్ జిల్లాకు 25 వేల భోజన ప్యాకెట్లు, మంచినీళ్ల బాటిళ్లు, బిస్కెట్లు, మజ్జిగ పంపామని వివరించారు. రాత్రికి మరో 50వేల భోజన ప్యాకెట్లను పంపేందుకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా నుంచి సహాయక చర్యల్లో భాగంగా జేసీతోపాటు పలువురు అధికారులు, రెవెన్యూ సిబ్బందిని అక్కడికి పంపామని చెప్పారు. వాయుగుండం బాధితులకు సహాయం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని కలెక్టర్ అన్సారియా కోరారు.



నీటితో కళకళలాడుతున్న కంభం చెరువు

# తెరిపిచ్చిన వాన

కోస్తాంధ్రను వణికించిన వానలు ఎట్టకేలకు తెరిపిచ్చాయి. వాయుగుండం ప్రభావంతో జిల్లాలో నాలుగురోజులపాటు కురిసిన వర్షాలతో అక్కడక్కడా కొద్దిపాటి నష్టాలు జరిగాయి. అదే సమయంలో సాగునీటి వనరులు జలకళను సంతరించుకున్నాయి. పొలాల్లో ఉన్న పైర్లకు మేలు చేకూరింది. మిగతా పంటల సాగుకు ఊతం లభించడంతో రైతులు పొలం పనులకు సిద్ధమవుతున్నారు. ముసురు వీడటంతో ప్రజలు ఊరట చెందారు. రోజువారీ పనుల్లో నిమగ్నమయ్యారు. వర్షాలకు ఊరూవాడా పారిశుధ్యం అధ్వానంగా మారింది. రహదారులు దెబ్బతిన్నాయి. ఇక వరదలతో అతలాకుతలమైన ఎన్టీఆర్ జిల్లాను ఆదుకునేందుకు జిల్లా యంత్రాంగం కదిలింది. సహాయక చర్యల్లో నిమగ్నమైంది. బాధితుల కోసం భారీ ఎత్తున ఆహారపదార్థాలను సిద్ధం చేసి ప్రత్యేక వాహనాల్లో తరలిస్తోంది.

- ఊరట చెందిన జనం
- సాగు, తాగునీటి వనరుల్లో జలకళ
- కళకళలాడుతున్న పైర్లు
- సాగుకు ఉపక్రమిస్తున్న రైతులు
- అక్కడక్కడా స్వల్ప నష్టాలు
- ఛిద్రమైన రోడ్లతో జనం అవస్థలు
- వాగులు, వంకల వద్ద పోలీసులతో పహారా : కలెక్టర్
- ఎన్టీఆర్ జిల్లాలో వరద సహాయక చర్యల్లో జిల్లా యంత్రాంగం
- భారీగా ఆహారం, సరుకులు, బోట్లు తరలింపు


ఒంగోలు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇంచుమించు నాలుగు రోజులపాటు కురిసిన వర్షాలు సోమవారం తెరిపిచ్చాయి. ముసురుపట్టి పడిన వానతో అవస్థ పడిన ప్రజానీకం ఎట్టకేలకు రోజువారీ పనుల్లో నిమగ్నమైంది. మూడు, నాలుగు రోజుల్లో జిల్లాలో సగటున 93.2 మి.మీ వర్షపాతం నమోదైంది. దాదాపు సగం మండలాల్లో 100 మి.మీ కన్నా అధికంగా కురిసింది. దీంతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేకించి పశ్చిమప్రాంతంలో సాగు, తాగునీటి వనరులుగా ఉండే గుండ్లకమ్మ, సగిలేరు, ఉప్పుటేరు, తీగలేరు వంటి వాటితోపాటు పలు వాగులు, వంకలు, చెరువుల్లోకి భారీగా వర్షపు నీరు చేరి జలకళను సంతరించుకున్నాయి. కంభం చెరువుతోపాటు పశ్చిమప్రాంతంలోని అనేక చెరువులకు నీరు చేరింది. దీంతో ఆ ప్రాంతంలో భూగర్భ జలం పెరగనుంది. తూర్పుప్రాంతంలో ఆ స్థాయిలో నీరు చేరకపోయినా సాగుకు ఉపకరించేలా వర్షాలు కురిశాయి.

## పెరగనున్న సాగు

తాజా వర్షాలతో పొలాల్లో ఉన్న పైర్లు కళకళలాడుతున్నాయి. తదుపరి పంటల సాగు ఊపందుకోనుంది. భారీ వర్షాలతో ఎగువ నుంచి వస్తున్న నీటితో గుండ్లకమ్మ ప్రాజెక్టు కూడా జలకళను సంతరించుకుంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 1.10 టీఎంసీల నీరు ఉండగా ఎగువ నుంచి వస్తున్న ఏడు వేల క్యూసెక్కుల నీటిని నాలుగు గేట్లు ఎత్తి కిందకు వదిలేస్తున్నారు. కంభం చెరువు కూడా కనువిందు చేస్తోంది. కాగా తాజా వర్షాలతో అక్కడక్కడా పంటలకు స్వల్ప నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. కంభం ప్రాంతంలో అరటితోటలు, ఇతర ప్రాంతాల్లో సుమారు మూడున్నర వేల ఎకరాలలో నువ్వు, సజ్జ, కొర్ర వంటి పైర్లు దెబ్బతిన్నాయి.

## దెబ్బతిన్న రహదారులు

జిల్లాలో ఈదురుగాలుల వల్ల అక్కడక్కడా విద్యుత్ స్తంభాలు పడిపోయి కొంత నష్టం జరిగింది. రోడ్ల పరిస్థితి మాత్రం దారుణంగా ఉంది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రోడ్ల నిర్వహణను పట్టించుకున్న పాపానపోకపోవడంతో ఆర్అండ్‌బీ, పీఆర్, ఇతర పలు రోడ్లు గోతులమయంగా మారాయి. అలాంటి వాటిలో ప్రస్తుతం వర్షపు నీరు చేరి అధ్వానంగా తయారయ్యాయి. ఇక గ్రామీణ రోడ్లు మరింత దారుణంగా ఉండి ప్రజలు అవస్థ పడుతున్నారు. రోడ్లు, డ్రైన్లు ఏకమై మురుగు నీరంతా రోడ్లపైకి రావడంతో పారిశుధ్య పరిస్థితి కూడా అస్తవ్యస్తంగా ఉంది.



గుండ్లకమ్మ గేట్లు ఎత్తడంతో దిగువకు ప్రవహిస్తున్న నీరు



పెద్ద కందుకూరు వద్ద వర్షపు నీటికి కోతకు గురైన సీతారురోడ్డు



కంభంలో ఈదురు గాలులకు నేలకొరిగిన అరటి తోటలు



తిమ్మాపురం వద్ద తీగలేరు కాలువ కట్టకు గండిపడి బయటకు వెళ్తున్న నీరు

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో పద్మజ

జిల్లాలో వర్షాల ప్రభావంతో ప్రజానీకం వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ పద్మజ కోరారు. ఆ మేరకు సోమవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. వర్షాల వల్ల డయేరియాతోపాటు డెంగ్యూ మలేరియా జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల ప్రజానీకం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

- కాచి చల్లార్చిన లేదా క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే తాగాలి
- భోజనానికి ముందు, మల విసర్జన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలి
- ఈగలు వాలిన, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు, పానీయాలు తీసుకోకూడదు
- పాడైన, చెడిపోయిన కూరగాయలు, పండ్లు, చేపలు, మాంసం తిన కూడదు
- మల విసర్జనకు తప్పనిసరిగా వ్యక్తిగత లేదా సామాజిక మరుగుదొడ్లు మాత్రమే వినియోగించాలి
- బహిరంగ ప్రదేశాల్లో చెడిపోయిన ఆహార పదార్థాలు, చెత్తాచెదారాన్ని వేయరాదు.
- అప్పుడే వండిన పదార్థాలను, తాజా ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి.
- ఇంటి లోపలా, బయట పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- ఎవరైనా అనారోగ్యానికి గురైతే సమీపంలోని వైద్యారోగ్య సిబ్బందిని, ప్రాథమిక లేదా పట్టణ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి వెంటనే వైద్య సహాయం పొందాలి.



పొదిలి ప్రధాన రహదారిపై నిలిచి ఉన్న వర్షపు నీరు

# ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

- పలుచోట్ల రక్తదాన శిబిరాలు, అన్నదానాలు
- మొక్కలు నాటడంతోపాటు ఇతర సేవా కార్యక్రమాల నిర్వహణ
- మంత్రి స్వామితో సహా టీడీపీ, జనసేన నేతలు హాజరు

ఒంగోలు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. జనసేన శ్రేణులు, పవన్ అభిమానులు పలు ప్రాంతాల్లో కార్యక్రమాలు ఏర్పాటుచేయగా టీడీపీకి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లాలోని ప్రధాన పట్టణాలు, మండల కేంద్రాల్లో కేక్ కటింగ్‌లు చేసి సభలు, సమావేశాలు నిర్వహించడంతోపాటు పెద్దఎత్తున రక్తదాన శిబిరాలను నిర్వహించారు. అలాగే పలుచోట్ల మొక్కలు నాటారు. కొన్నిచోట్ల అన్నదానాలు కూడా చేశారు. సింగరాయకొండలోని సరస్వతి కల్యాణమండపంలో జనసేన కార్యకర్తలు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ స్వామి ప్రారంభించారు. అనంతరం అక్కడి గురుకుల పాఠశాలలో మొక్కలు నాటారు. ఒంగోలులోని డీఆర్ఆర్ఎం స్కూలు ఆవరణలో జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పాల్గొన్నారు. రక్తదాన శిబిరంతోపాటు మొక్కలు నాటారు. ఎస్ఎన్‌పాడు నియోజకవర్గంలోని చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడుల్లో జనసేన శ్రేణులు నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి కందుకూరి బాబులు పాల్గొన్నారు. మార్కాపురంలో జనసేన నేత ఇమ్మడి కాశీనాథ్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలను అక్కడి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. గిద్దలూరులో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి స్థానిక జనసేన శ్రేణులు ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొని కేక్ కట్ చేయగా నియోజకవర్గ జనసేన కన్వీనర్ బెల్లంకొండ సాయిబాబు పాల్గొన్నారు. కనిగిరిలో జనసేన ఇన్‌చార్జి వరికూటి నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. దర్శి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జనసేన శ్రేణులు నిర్వహించిన పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకల్లో టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు.



సింగరాయకొండలో మొక్కను నాటుతున్న మంత్రి స్వామి



ఒంగోలులోని జనసేన కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల, రియాజ్

# ఉద్యోగులకు జీతాలు పడ్డాయ్

- విజయవాడలో ఇబ్బందికర పరిస్థితులున్నా వేతనాలు

ఒంగోలు (కలెక్టరేట్), సెప్టెంబరు 2 : ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు పడ్డాయి. 1వ తేదీ ఆదివారం కావడంతో సోమవారం ఉదయం నుంచి ఉద్యోగులకు వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలు భారీవర్షాలతో అతలాకుతలమైనా ప్రభుత్వం ఆ ఎఫెక్ట్‌ను జీతాలపై పడనీయలేదు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉద్యోగులకు చెప్పిన విధంగా వారి వేతనాలు వారి అకౌంట్లలో జమ చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. జిల్లావ్యాప్తంగా 50శాతానికిపైగా ఉద్యోగులు తమ జీతాలను అందుకున్నారు. మిగిలిన వారికి మంగళ, బుధవారాల్లో జమయ్యే అవకాశం ఉంది. మరోవైపు రిటైర్డ్ ఉద్యోగులకు కూడా వారి పెన్షన్లు బ్యాంకు అకౌంట్లలో జమయ్యాయి. గత వైసీపీ ప్రభుత్వంలో జీతాలు రాక రోజుల తరబడి ఎదురుచూసే ఉద్యోగులకు మూడు నెలల నుంచి క్రమంతప్పకుండా 1, 2 తేదీల్లోనే జీతాలు పడుతున్నాయి.

# పంటల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసులు

ఒంగోలు (కలెక్టరేట్), సెప్టెంబరు 2 : అధిక వర్షాలు కురిసిన నేపథ్యంలో సాగులో ఉన్న వివిధ రకాల పైర్లకు సంబంధించి రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్.శ్రీనివాసులు, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్ ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. వరి, మొక్కజొన్న, కంది, మిరప, పత్తి, మినుము, నువ్వు, వేరుశనగ తదితర పంటలు దెబ్బతినకుండా చూసుకోవాలన్నారు. ఎదుగుదల దశలో ఉన్న వరి పంటలో నిలిచిన వర్షపు నీటిని త్వరగా బయటకు పంపించడంతోపాటు ఎకరానికి 30 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్‌ను పైపాటుగా వేయాలన్నారు. వరికి పాముపొడ ఆశించే అవకాశం ఎక్కువ ఉందన్నారు. దాని నివారణకు ప్రొఫికోనజోల్ 1మి.లీ లేదా వాలిడామైసిన్ 2 మి.లీ లేక హెక్సాకోనజోల్ 2.మి.లీ లీటరు నీటిలో కలిపి దుబ్బుకు తాకేలా 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలని సూచించారు. మొక్కజొన్న పంటలో కూడా నీటిని పొలం నుంచి బయటకు పంపాలన్నారు. ఎకరానికి 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఎరువును వేయాలన్నారు. కాండం తొలిచే పురుగు, ఎండు తెగులు ఉధృతి ఎక్కువయ్యే అవకాశం ఉందన్నారు. దాని నివారణకు ఎకరానికి 400 మి.లీ ప్రొఫినోఫాస్, ప్రొఫికోనజోల్ 200 మి.లీ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. కందితో పాటు ఇతర పంటలకు సంబంధించి రైతులు వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలను పాటించాలని వారు కోరారు.



టంగుటూరు మండలంలో కంది పైరును పరిశీలిస్తున్న డీఏవో, ఇతర అధికారులు

# జనసేనలో గ్రూపుల గొడవ

- అధినేత పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకల్లో బహిర్గతం
- పోటాపోటీ కార్యక్రమాలతో ఇబ్బందిపడ్డ టీడీపీ నేతలు


వివరాలు లోపలి పేజీల్లో..

# మురుగు కాలువలు మూసుకుపోతున్నాయి..!

- నగరంలో చినుకు పడితే చెరువులే!
- కాలువలపై దుకాణాలు
- ఆక్రమణలు తొలగిస్తేనే పరిష్కారం

ఒంగోలు (కార్పొరేషన్), సెప్టెంబరు 2: నగరం విస్తీర్ణంతోపాటు జనాభా పెరిగింది. వీటిని దృష్టిలో పెట్టుకుని ఒంగోలుకు కార్పొరేషన్ హోదా కల్పించింది. అందుకనుగుణంగా డ్రైనేజీ సౌకర్యం మెరుగుపడలేదు. ఒంగోలు మునిసిపాలిటీగా ఏర్పడిన నాటినుంచి ఇరుకైన కాలువలు, వాటిపై ఆక్రమణలు తప్ప మురుగునీరు పారుదల వ్యవస్థ మెరుగుపడటం లేదు. దీంతో ఎప్పటికపుడు తాత్కాలిక పనులకే పరిమితమయ్యారు. ప్రతి ఏడాది ఓపెన్ డ్రెయిన్‌ల నిర్మాణం కోసం రూ.50 నుంచి రూ.60 లక్షల వరకు ఖర్చు చేస్తున్న అధికారులు శాశ్వత పరిష్కారదిశగా ప్రతిపాదనలు చేపట్టడంలో విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం హయాంలో కనీస ప్రగతి వైపు కన్నెత్తి చూడకపోగా, కొద్దిపాటి వాన కురిసినా నగరం చెరువులను తలపించేది. వర్షాకాలంలో మురుగునీరు సమస్యను అధిగమించేందు అధికారుల ముందస్తు చర్యలు చేపడుతున్నా, పెద్దగా ప్రయోజనం కనిపించని పరిస్థితి నెలకొంది. ఏటా కోట్లు ఖర్చు చేస్తున్న అధికారులు కాలువల్లో పూడిక తీత పనులు చేపడుతున్నారే తప్ప కాలువలను ఆధునీకరించి, సమస్య తీరే వైపుగా దృష్టి సారించడంలేదు. కొద్దిపాటి వర్షం కురిసినా నగరమంతా నీట మునిగిపోతున్నా అధికారుల్లో చలనం లేదు. ప్రధాన రహదారులతోపాటు, శివారు కాలనీల్లో పరిస్థితి మరింతదారుణంగా మారింది. మోకాళ్లలోతు నీరు రోడ్లపైకి చేరడంతో సమస్య పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వంపై కోటి ఆశలతో ఎదురు చేస్తున్నారు.

### ఆక్రమణల్లో డ్రయినేజీలు

నగరంలో కొద్దిపాటి వర్షం కురిసినా రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. ప్రధాన రోడ్లపై బురదనీరు పేరుకుపోయి అస్తవ్యస్తంగా మారుతున్నాయి. దీంతో ప్రజలు పడుతున్న పాట్లు అధికారులకు తెలిసినా ప్రత్యేక దృష్టి సారించడం లేదు. ఆయా వ్యాపార సముదాయల ముందు వాహనాల పార్కింగ్ కోసం, ఫుట్‌పాత్ వ్యాపారాల కోసం కాలువల పైకప్పు మూసివేయడంతో కనీస పారిశుధ్యం, పూడిక తీత పనులు కూడా జరగడం లేదు. కాలువల్లో ఏదైనా వ్యర్థపదార్థాలు అడ్డుపడి మురుగు రోడ్లపైకి చేరినప్పుడు మొక్కుబడి చర్యగా తాత్కాలిక పారిశుధ్యం నిర్వహించి చేతులు దు లుపుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి.


అరవై అడుగుల రోడ్డులో కనిపించని కాలువ


కొత్తపట్నం బస్టాండ్ వద్ద ఇలా..


బాపూజీ కాంప్లెక్స్ వద్ద కాలువపై దుకాణాల సామగ్రి

### ఇష్టారాజ్యంగా ర్యాంపులు

నగరంలోని పలు ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురవుతున్నాయి. మరికొన్నిచోట్ల స్థానిక షాపు యజమానులే ఫుట్‌పాత్‌లను, కాలువలను ఆక్రమించి చిరువ్యాపారులకు అద్దెలకు కేటాయిస్తూ వేలకు వేలు దండుకుంటున్నారు. అక్రమార్జనే ధ్యేయంగా, కార్పొరేషన్ స్థలం కనిపిస్తే కబ్జాలకు కొందరు పాల్పడుతున్నారు. ఫుట్‌పాత్‌లను సైతం వదలకుండా ఆక్రమించినా టౌన్‌ప్లానింగ్ అధికారులు కన్నెత్తి చూడటం లేదు. ఒంగోలు నగరంలో వందల సంఖ్యలో ప్రభుత్వ రహదారులు, ఖాళీ స్థలాలు ఆక్రమణలు జరిగినట్లు సమాచారం. తొలుత చిరువ్యాపారం కోసం కొంత మేర జాగా ఏర్పాటుచేసుకొని, అతర్వాత శాశ్వత కట్టడాలు నిర్మిస్తున్నారు. ప్రధానంగా కార్పొరేషన్ కాంప్లెక్స్‌ల్లో సైడు కాలువలపైనా ఈ వ్యవహారం జోరుగా సాగుతుంది. షాపులు దక్కించుకున్నవారు వ్యాపారాలు చేయకుండా, ఇతరులకిచ్చి వేలల్లో అద్దె వసూలు చేస్తున్నారు.

## ఒంగోలులో ఏరువాక కేంద్రం ఏర్పాటుచేయాలి


ఎంపీ మాగుంటకు వినతిపత్రం అందజేస్తున్న రంగా కిసాన్ సంస్థ ప్రతినిధులు

ఒంగోలు (కలెక్టరేట్), సెప్టెంబరు 2: ఒంగోలులో వ్యవసాయసాంకేతిక సలహా కేంద్రం(డాట్) పునః ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రతినిధులు కోరారు. సోమవారం స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో ఎంపీ శ్రీనివాసులురెడ్డిని కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. రైతులకు విశిష్ట సేవలు అందించిన ఏరువాక కేంద్రాన్ని గత వైసీపీ ప్రభుత్వం ఒంగోలు నుంచి పల్నాడు జిల్లాకు తరలించిందన్నారు. ఆకేంద్రాన్ని తిరిగి ఒంగోలులో ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపి మాగుంటను కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆళ్ల వెంకటేశ్వరరావు, చుంచు శేషయ్య మండవ శ్రీనివాసరావు, నన్నూరి నాగేశ్వరరావు, బి.కోటేశ్వరరావు, అవనీంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వెస్లీకి నివాళి


వెస్లీకి నివాళులర్పిస్తున్న ఎస్పీ దామోదర్ తదితరులు

ఒంగోలు(క్రైం), సెప్టెంబరు 2: విధి నిర్వహణలో ప్రాణాలొదిలిన ఐపీఎస్ అధికారి అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీ త్యాగాలను ఎస్పీ దామోదర్ కొనియాడారు సోమవారం వెస్లీ 15వ వర్ధంతి సందర్భంగా స్థానిక చర్చి సెంటర్‌లో ఆయన విగ్రహనికి ఎస్పీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వెస్లీ కుటుంబానికి పోలీసు శాఖ అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ అశోక్‌బాబు, ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, సీఐలు నాగరాజు , పాండురంగారావు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఎస్సైలు కిశోర్‌బాబు, బ్రహ్మనాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

## రక్షణ పరిశోధనల్లో భారత్ మేటి

ఒంగోలు(విద్య), సెప్టెంబరు 2: రక్షణ పరిశోధనల్లో ప్రపంచదేశాల్లో భారతదేశం మేటిగా నిలిచిందని డీఆర్‌డీవో మాజీ చైర్మన్, రక్షణ శాఖమంత్రి సలహాదారులుగా పనిచేసిన డాక్టర్ జి.సతీష్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా పరిశోధనల్లో డీఆర్‌డీవో నుంచి విద్యాసంస్థలు ఎటువంటి ప్రయోజనాలు పొందవచ్చు అనే అంశంపై ఆయన మాట్లాడారు. దేశంలో తయారైన ఇన్సాస్‌రైఫిల్స్ ప్రపంచ దేశాల్లో వాడే రైఫిల్స్ కంటే ఎక్కువ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయన్నారు. దేశంలోని ప్రతిష్టాత్మకంగా పరిశోధనా సంస్థలైన ఇస్రో, ఎన్‌పీఎల్ ఢిల్లీ, డీఆర్‌డీవో సంస్థలు పరిశోధనలను ప్రోత్సహించేందుకు విద్యార్థులకు కోట్లాది రూపాయాల ఆర్థిక సహాయం అందజేస్తున్నాయని చెప్పారు. పీహెచ్‌డీ చేసి ఇంజనీరింగ్ కళాశాలల్లో పనిచేస్తున్నవారు పరిశోధన చేసేందుకు ప్రభుత్వం ఉదారంగా ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. భారతదేశం ప్రపంచదేశాలతో పోటీపడాలంటలే అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధనల వైపు మొగ్గు చూపాలని ఆయన కోరారు. వికసిత భారత్-2047 లక్ష్యంగా అధ్యాపకులు, విద్యార్థులు పనిచేసి సాంకేతికపరంగా దేశాన్ని ముందు వరుసలో ఉంచాలని కోరారు. కార్యక్రమంలో క్విస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నిడమానూరి సూర్యకళ్యాణ్ చక్రవర్తి, డీపీఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.సుబ్బారావు, ప్రిన్సిపాల్ వై.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్‌కు నివాళి


వైఎస్‌కు నివాళులర్పిస్తున్న జంకె వెంకటరెడ్డి, తదితరులు

ఒంగోలు(కలెక్టరేట్), సెప్టెంబరు 2: మాజీముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు సోమవారం ఒంగోలులో ఘనంగా జరిగాయి. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చర్చి సెంటర్‌లోని వైఎస్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం నగరంలోని పలు ప్రాంతాల్లో రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షుడు కఠారి శంకర్, కాకుమాను రాజశేఖర్, కె.ఆదెన్న, డీఎస్ క్రాంతికుమార్, బొట్లా సుబ్బారావు, గోపిరెడ్డి గోపాల్‌రెడ్డి, సువర్ణ, ఇందిర, దాసరి కరుణాకర్, వెంకటరెడ్డి, భూమిరెడ్డి రమణమ్మ, రాయని వెంకట్రావు, రాయపాటి అంకయ్య, తేళ్ళ విక్టర్‌పాల్, కొండయ్య, భాస్కర్, కొమ్ము శామ్యూల్, బొమ్మినేని మురళీ, తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి: వైఎస్ వర్ధంతి సందర్భంగా సోమవారం చీమకుర్తి పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన విగ్రహనికి జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, పమిడి వెంకటేశ్వర్లు, మస్తాన్‌రెడ్డి, పాలడుగు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: వైఎస్ వర్ధంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. పోతవరం గ్రామంలో ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, సర్పంచ్ శీలం రేణుక సురేష్ వైఎస్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఒమ్మెవరంలో జరిగిన కార్యక్రమంలో గండు హరిబాబు, నక్కల నాగరేణు, పిర్ల రంగారావు, పొట్టేటి అశోక్, నాగులుప్పలపాడులో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోలవరపు శ్రీమన్నారాయణ వైఎస్ విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

## నేడు మండల స్థాయి ఎస్‌జీటీల సర్దుబాటు

ఒంగోలు(విద్య), సెప్టెంబరు 2: ఉపాధ్యాయుల పని సర్దుబాటులో భాగంగా మూడవ దశలో మండల స్థాయిలో సెకండరీ గ్రేడ్‌టీచర్ల సర్దుబాటు కౌన్సెలింగ్ మంగళవారం నిర్వహిస్తారు. మొదటదశలో మండల స్థాయిలో హైస్కూళ్లలో సబ్జెక్టు టీచర్ల కొరతను తీర్చేందుకు సర్దుబాటు కౌన్సెలింగ్ నిర్వహిం చారు. మండలాల్లో మిగులుగా తేలిన సబ్జెక్టు టీచర్లు, సబ్జెక్టు టీచర్ల విద్యార్హతలున్న ఎస్‌జీటీలను డివిజన్ స్థాయిలో అవసరమున్న పాఠశాలలకు కేటాయించారు. ప్రస్తుతం మూడవ దశ కౌన్సెలింగ్‌లో మండలాల్లో మిగులుగా తేలిన ఎస్‌జీటీలను ఆయా మండలాల్లో అవసరమున్న పాఠశాలలకు సర్దుబాటు చేస్తారు. ఈసర్దుబాటు కౌన్సెలింగ్‌కు మండల విద్యాధికారుల లాగిన్‌కు మండలంలోని మిగులు టీచర్లు, ఖాళీల డిస్‌ప్లే అవుతున్నాయి. మండల విద్యాధికారులు సీనియారిటీ జాబితాలు, ఖాళీల వివరాలను సరిచూసుకొని మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించి మిగులు టీచర్లను సర్దుబాటు చేయాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశించారు. ఎంఈవోలు మిగులు టీచర్లందరికి తెలియజేసి కౌన్సెలింగ్‌కు పిలిచి సర్దుబాటు కార్యక్రమం పూర్తి చేయనున్నారు.

## ఒంగోలు ఉప విద్యాధికారిగా సుబ్బారావు

ఒంగోలు(విద్య), సెప్టెంబరు 2: ఒంగోలు డివిజన్ ఇన్‌చార్జ్ ఉపవిద్యాధికారిగా మైనంపాడు డైట్ సీనియర్ అధ్యాపకులు సోమా సుబ్బారావును నియమితులయ్యారు. ఈమేరకు డీఈవో సుభద్ర ఉత్తర్వులు జారీచేశారు. ఇక్కడ పనిచేస్తున్న అనితారోజ్‌రాణి గతనెల 31న పదవీవిరమణ చేయడంతో ఆమె స్థానంలో సుబ్బారావును ఇన్‌చార్జ్ ఉప విద్యాధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. అనితారోజ్‌రాణి డీఈవో కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తుండటంతో ఆబాధ్యతలను కూడా ఆయనకు అప్పగించారు.

# గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

- సింగిల్ విండో విధానం అమలులోకితెచ్చిన ప్రభుత్వం
- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు
- ఎస్పీ దామోదర్ హెచ్చరిక

ఒంగోలు(క్రైం), సెప్టెంబరు 1: వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు చేసుకునేందుకు ప్రభుత్వం సింగిల్ విండో విధానం అమలులోకి తెచ్చింది. అనుమతులు పొందిన తరువాతమాత్రమే విగ్రహాలు ఏర్పాటుచేయాలని ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

### అనుమతులు పొందడం ఇలా..

గణేష్ విగ్రహాలు ఏర్పాటుచేసేవారు ఆన్‌లైన్‌లో అనుమతులు తీసుకునే విధానం ప్రభుత్వం ప్రవేశ పెట్టింది.

గణేష్ విగ్రహాలు ఏర్పాటుచేసే బాధ్యులు ఫోన్‌లో వాట్సప్ 79950 95800 నంబరుకు హయ్ అని సందేశం పంపిస్తే, నిరభ్యంతర పత్రం కోసం అనుసరించాల్సిన విధానం అంతా వాట్సప్‌లోకి వస్తుంది.

ఆన్‌లైన్‌లో గణేష్ ఉత్సవ. నెట్ అని ఇంగ్లీష్‌లో టైప్ చేస్తే సంబంధిత వెబ్‌సైట్ అందుబాటులోకి వస్తుంది. ఆ వెబ్‌సైట్‌లో గణేష్ మండపం ఏర్పాటు కమిటీ వివరాలు, ఏప్రాతంలో ఏర్పాటుచేస్తున్నారు అనే చిరునామా, పోలీసు స్టేషన్ పరిధి, విగ్రహనికి సంబంధించిన వివరాలు నమోదు చేయాలి. నిమజ్జనం ఎక్కడ చేస్తారు, ఎప్పుడు చేస్తారు, ఏవాహనంలో తీసుకెళతారు అనేది కూడా దరఖాస్తులో పూర్తిచేయాలి.

ఆన్‌లైన్‌లో దరఖాస్తును పరిశీలించిన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారి, అగ్నిమాపక శాఖ, పురపాలకశాఖ, విద్యుత్ శాఖ అధికారులు కలిసి విగ్రహం ఏర్పాటుచేసే ప్రాంతాన్ని పరిశీలిస్తారు. అనంతరం క్యూఆర్ కోడ్‌తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని జారీ చేస్తారు.

సంబంధిత పత్రాన్ని ప్రింట్ తీసి గణేష్ మండపంలో ఉంచాలి.

### విగ్రహ కమిటీ పాటించాల్సిన నిబంధనలు

గణేష్ మండపాల బాధ్యత పూర్తిగా కమిటీ వారిదే

విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనసరి

విద్యుత్, అగ్నిమాపక శాఖల నిబంధనలకు లోబడి మండపాలు ఏర్పాటుచేయాలి

మండపాల వద్ద ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు స్పీకర్లు వినియోగించాలి

మైక్‌లు, సౌండ్ బాక్స్‌లకు డీఎస్పీల వద్ద అనుమతి పొందాలి

అనుచిత ప్రదర్శనలు నిషేధం

నిమజ్జనాన్ని అనుమతి ఇచ్చినరోజే చేయాలి

# తహసీల్దార్ కార్యాలయంలో కొరవడిన సేవలు

- అందుబాటులోలేని అధికారులు
- సర్టిఫికెట్లు మంజూరుకాక విద్యార్థుల అవస్థలు



చీమకుర్తి తహసీల్దార్ కార్యాలయం

చీమకుర్తి, సెప్టెంబరు 2: చీమకుర్తి తహసీల్దార్ కార్యాలయంలో ప్రజలకు అందాల్సిన సేవలు కొరవడ్డాయి. అధికారులు అందుబాటులోలేక పాలన స్తంభించిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. సకాలంలో సర్టిఫికెట్లు మంజూరుకాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభంకావడంతో రుణాలకు అవసరమైన పత్రాలకోసం రైతులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అధికారులు లేవపోవడంతో అవస్థలు పడుతున్నారు.

గత నెలలో బదిలీపై వచ్చి చేరిన నూతన తహసీల్దార్ బ్రహ్మయ్య అనారోగ్య కారణాలతో ఒకటిరెండు రోజులు తప్ప కార్యాలయానికి హాజరుకాలేదు. మెడికల్ లీవ్‌పై వెళ్లారు. డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న సాయి ప్రమోషన్‌పై బదిలీ అయ్యారు. ఇంకా ఎవరిని నియమించలేదు. ఎన్నికల డీటీ తాత్కాలికంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నా సర్టిఫికెట్లు మంజూరు, రుణాలకు అవసరమైన పత్రాలు మంజూరుచేసే అధికారం ఆయనకు లేకపోవటంతో సమస్యగా మారింది. కుల ధ్రువీకరణ, ఇన్‌కం సర్టిఫికెట్‌లు సకాలంలో అందక , కళాశాలలో పత్రాలు సమర్పించలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక సాధారణ సమస్యలు, భూసంబంధిత సమస్యల పరిష్కారానికి కార్యాలయానికి వస్తున్నవారు అధికారులు లేకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఉన్నతాధికారులు దృష్టిసారించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## నగరంలో వర్షం నష్టం రూ.2.45 కోట్లు

ఒంగోలు (కార్పొరేషన్), సెప్టెంబరు 2: అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షానికి ఒంగోలు నగరంలో సుమారు రూ.2.45 కోట్లు నష్టం వాటిల్లినట్లు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. గత మూడు రోజులుగా నగరంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో నగరం తడిసి ముద్దయింది. ఈవర్షానికి నగరంలో సుమారు 2.1 కి.మీ రోడ్లు దెబ్బతినగా, 0.7 కి.మీ డ్రయినేజీలు దెబ్బతిన్నాయి. చెట్లు విరిగిపడటంతో సుమారు 490 వీధి లైట్లు మరమ్మతులకు గురైనట్లు కార్పొరేషన్ అధికారులు అంచనాకు వచ్చారు.

నగరంలో 315 కి.మీ సీసీ రోడ్లు, 197.70 కి.మీ బీటీ రోడ్లు, 7.80 కి.మీ డబ్ల్యూఎం. రోడ్లు, 63.50 కి.మీ. కచ్చా రోడ్లు ఉన్నాయి. దాంతోపాటు పక్కా డ్రెయిన్‌లు 348 కి.మీ, కచ్చా డ్రెయిన్‌లు 175 కి.మీ, స్ట్రోమ్ వాటర్ డ్రయినేజీలు 23.50 కి.మీ విస్తరించి ఉన్నాయి. పాడైన రోడ్లకు రూ.153 లక్షలు, దెబ్బతిన్న డ్రయినేజీల మరమ్మతుల కోసం రూ.80 లక్షలు, సుమారు 490 వీధి దీపాల మరమ్మతులకు రూ.12.5 లక్షలు అవసరం ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

## ఎస్సీ బాలుర వసతి గృహం తనిఖీ

సంతనూతలపాడు, సెప్టెంబరు 2: సంతనూతలపాడులోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఎంఈవో వెంకారెడ్డి సోమవారం తనిఖీచేశారు. వర్షాలు పడుతున్న సందర్భంగా విద్యార్థులకు కాచి చల్లార్చిన నీటిని అందజేయాలని సూచించారు. అనంతరం ఏపీఆర్ఎస్, బీసీ బాలుర వసతి గృహాన్ని తనిఖీచేశారు.

## డేవిడ్‌రాజు కుటుంబాన్ని పరామర్శించిన దామచర్ల


డేవిడ్‌రాజుకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఒంగోలు (కార్పొరేషన్), సెప్టెంబరు 2: జడ్పీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పాలపర్తి డేవిడ్‌రాజు కుటుంబాన్ని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సోమవారం పరామర్శించారు. స్థానిక క్లౌపేటలోని డేవిడ్ రాజు నివాసానికి వెళ్ళి తన సానుభూతి తెలిపారు. తెలుగుదేశం పార్టీలో ఆయన సేవలు మరువలేనివన్నారు. ప్రజా సేవకుడుగా, నిబద్ధత కలిగిన రాజకీయ నేతగా డేవిడ్ రాజు రాజకీయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు.

ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే జనార్దన్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్, మాజీ మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, టీడీపీ నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ షేక్ కపిల్ బాషా, డివిజన్ అధ్యక్షుడు గంగవరపు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

ఒంగోలు(కలెక్టరేట్), సెప్టెంబరు 2: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను శాస్త్రవేత్తలతో కలిసి వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించారు. టంగుటూరు, ముండ్లమూరు మండలాల్లో సజ్జ, కంది, నువ్వు పంటలను సోమవారం పరిశీలించారు. దర్శి కేవీకే ఆర్ డీఏవో కోఆర్డినేటర్ రమేష్ ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ అధికారులు ఆయా మండలాల్లో పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంటలకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. సజ్జ పంటను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం


రక్తదాన శిబిరంలో పాల్గొన్న వాసవీ క్లబ్ సభ్యులు

నాగులుప్పలపాడు సెప్టెంబరు 2: వాసవీ క్లబ్ వ్యవస్థాపకులు కేసీ గుప్తా జయంతి సందర్భంగా సోమవారం ఉప్పుగుండూరులోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్ఐ బి.శ్రీకాంత్ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కేసీ గుప్తా ఆదర్శప్రాయులన్నారు. శిబిరంలో 20 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మున్నంగి వెంకటరావు, కొంజేటి సురేష్‌బాబు, అమరా వేణు, పులకణం రాజేష్, చంద్రశేఖర్ గుప్తా, దేసు రవిసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

ఒంగోలు(క్రైం), సెప్టెంబరు 2: ప్రజా ఫిర్యాదులపై సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ ఏఆర్ దామోదర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక పోలీసు కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 69 ఫిర్యాదులు వచ్చాయి. ఎస్పీ స్వయంగా ఫిర్యాదుదారులతో మాట్లడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి ఫిర్యాదులను సత్వరమే చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు.

తాళ్ళూరు మండలానికి చెందిన ఓ వ్యక్తి ఐదుగురు వద్ద ట్రాక్టర్లు తక్కువ ధరకు ఇప్పిస్తామని చెప్పి రూ 2.5 లక్షలు తీసుకొని ఇప్పించలేదు. తిరిగి నగదు అడుగుతుంటే బెదిరిస్తున్నాడని బాధితులు ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

తన కుమారుడుకి ఆర్టీసీలో పర్మినెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని ఓవ్యక్తి రూ.3.5 లక్షలు తీసుకొని తాత్కాలిక ఉద్యోగం ఇప్పించి మోసం చేశాడని బేస్తవారపేటకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎస్వీ శ్రీధర్‌రావు, కె.నాగేశ్వరరావు, తాలుకా సీఐ అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## నేడు విజయవాడ బాధితులకు ఆహారం పంపిణీ

ఒంగోలు (కార్పొరేషన్), సెప్టెంబరు 2: విజయవాడను వరద ముంచెత్తడంతో అక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ స్పందించారు. ఈమేరకు మంగళవారం దామచర్ల నేతృత్వంలో ఒంగోలు నుంచి 30వేల మందికి పులిహోర, పెరుగు అన్నం ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. ఇందుకు సంబంధించి విజయవాడలో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు వలంటీర్లు అవసరం ఉంది. ఆసక్తి కలిగినవారు మంగళవారం ఉదయం 8గంటలకు ఒంగోలులోని టీడీపీ కార్యాలయం వద్దకు రావాలని పార్టీ శ్రేణులు కోరారు. ఇందుకుసంబంధించి రాంబాబు 9615555567, సురేష్ 9856569999 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## పాఠశాలల టాయిలెట్లకు రూ.87.90 కోట్లు విడుదల

ఒంగోలు(విద్య), సెప్టెంబరు 2: పాఠశాలల్లో టాయిలెట్ల నిర్వహణకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.87.90 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యా ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. టాయిలెట్ల నిర్వహణ నిధి నుంచి ఈ మొత్తాన్ని విడుదల చేశారు. కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం నుంచి పాఠశాలల్లో స్వచ్ఛత పక్వాడా కార్యక్రమం అమలులోకి వచ్చిన నేపథ్యంలో పాఠశాలల్లో మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచేందుకు ఈ నిధులను మంజూరుచేశారు. ఆయాలు, నైట్ వాచ్‌మెన్లకు గౌరవవేతనం చెల్లించేందుకు రూ. 64.38 కోట్లు, క్లీనింగ్ మెటీరియల్‌కు రూ.23.52 కోట్లు కేటాయించారు.

## నువ్వు కుప్పలను పరిశీలించిన వ్యవసాయాధికారులు


కుప్పేసిన నువ్వును పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

టంగుటూరు, సెప్టెంబరు 2: మండలంలోని మల్లవరప్పాడు, శివపురం గ్రామాల్లో కోసి నూర్పిడికి సిద్ధంగా ఉన్న నువ్వు కుప్పలను, నూర్పిళ్లను జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు, కేవీకే శాస్త్రవేత్త రమేష్ సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం వర్షాల నేపథ్యంలో కుప్పలు వేసిన రైతులు ఎకరాకు 10 కిలోల ఉప్పు చల్లుకున్నట్లైతే తేమ వాతావరణానికి బూజు రాకుండా నివారించవచ్చన్నారు. 10 రోజుల ముందు కోసి కుప్పలు వేసిన రైతులు త్వరగా నూర్పిళ్లు చేసుకోవాలని సూచించారు. వారి వెంట ఒంగోలు వ్యవసాయ సహాయ సంచాలకులు బి.రమేష్ మండల వ్యవసాయాధికారి జి.స్వర్ణలత, రైతు సేవా కేంద్రం ఇన్‌చార్జి వీఏఏ శ్రీనివాసరెడ్డి, ఏఈవో ఎన్.వెంకటేశ్వర్లు ఉన్నారు.

# ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు

- ఒంగోలులో పలు సేవా కార్యక్రమాలు


చీమకుర్తిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీఎన్

ఒంగోలు(కలెక్టరేట్), సెప్టెంబరు 2: జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి కె.పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం ఒంగోలులో ఘనంగా జరిగాయి. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ ఆధ్వర్యంలో స్థానిక డీఆర్ఆర్ఎం మునిసిపల్ స్కూలులో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌లు ప్రారంభించారు. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. స్థానిక కర్నూలు రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద డొక్కా సీతమ్మ పేరుతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు మలగా రమేష్, ఆలా నారాయణ, కొట్టె శ్రీనివాసరావు, యోగయ్య యాదవ్, తాతా ప్రసాద్, టీవీ శ్రీరామమూర్తి, కుప్పా రంగసాయి, ముత్యాళ కల్యాణ్, చిట్టెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాగుంట కార్యాలయంలో పవన్ కల్యాణ్ జన్మదిన కేక్‌ను ఎంపీ శ్రీనివాసులురెడ్డి కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాతా ప్రసాద్, కుప్పా రంగసాయి, ఆత్మకూరి బ్రహ్మయ్య, బెల్లం సత్యనారాయణ, నాదెండ్ల సుధాకర్, కండే శ్రీను, చింతపల్లి గోపి, తదితరులు పాల్గొన్నారు. అలాగే, జనసేన పార్టీ ప్రచార కమిటి కోఆర్డినేటర్ జడ బాలనాగేంద్రయాదవ్ ఆధ్వర్యంలో నగరంలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక కాపు కల్యాణ మండపంలో మేయర్ గంగాడ సుజాత కేక్ కట్‌చేసి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శివారెడ్డి, కార్పొరేటర్ బెతంశెట్టి శైలజ, ఎస్.సుబ్బారావు గుప్తా, చెరుకూరి ఆదిలక్ష్మి, ఎస్‌కే కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు. అలాగే, కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల సంజీవ్‌కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బండారు మదన్, పుసుపులేటి శ్రీనివాసరావు, శ్రీనివాసమూర్తి, యు.శ్రీనివాసరావు, పోకల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఆసంస్థ చైర్మన్ జి.వీరభద్రాచారి కేక్ కట్‌చేసి మొక్కలు నాటారు. చిరంజీవి యువత అధ్యక్షుడు అడుసుమల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో సుజాతనగర్‌లో మొక్కలునాటారు. అనంతరం సంతపేటలోని రెడ్‌క్రాస్ సంస్థలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బోటుకు రమేష్, చీకటి వంశీదీప్, సురేష్‌బాబు, కావూరి వాసు, పోకల హనుమంతరావు, అజయ్‌సింహ తదితరులు పాల్గొన్నారు.

**చీమకుర్తిలో..** చీమకుర్తి, సెప్టెంబరు 2: జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుట్టినరోజు వేడుకలను సోమవారం చీమకుర్తి పట్టణంలో ఆపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం అభిమానులు ఏర్పాటుచేసిన భారీ కేక్‌ను కట్ చేశారు. గ్రీన్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కందుకూరు బాబు, పట్టణ అధ్యక్షుడు తాతినేని రాము, మండల అధ్యక్షుడు పల్లపు శివ, మండల ఉపాధ్యక్షుడు ముత్యాల సురేష్, టీడీపీ మండల అధ్యక్షుడు గొట్టిపాటి రాఘవరావు, కాట్రగడ్డ రమణయ్య, రావిపాటి రాంబాబు, యడ్లపల్లి రామబ్రహ్మం, కందిమళ్ల గంగాధరరావు, షేక్ మోమిన్, యాసిన్, దరిమడుగు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

**సంతనూతలపాడులో..** సంతనూతలపాడు, సెప్టెంబరు 2: మండల పరిధిలోని మైనంపాడు, చలప్పాలెం గ్రామాల్లో సోమవారం జరిగిన పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పాల్గొని కేక్ కట్‌చేశారు. తొలుత జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కందుకూరి బాబు, ముద్రగడ ఫణీంద్ర, మద్దినేని హరిబాబు, అడకా స్వాములు, వి.సురేష్, ఆర్.అంకారావు, తదితరులు పాల్గొన్నారు.

**నాగులుప్పలపాడులో..** నాగులుప్పలపాడు సెప్టెంబరు 2: జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. నాగులుప్పలపాడు, ఉప్పుగుండూరు గ్రామాలలో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కందుకూరి బాబు కేక్ కట్ చేశారు. అయా గ్రామాలలో మొక్కలు నాటారు. అన్నదానం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ధనుష్, సాయి, పెంట్యాల కోటేశ్వరరావు, పెంట్యాల శ్రీనివాసరావు, నిడికొండ వెంకటేశ్వర్లు, అనిల్, టీడీపీ నాయకులు మారెళ్ళ వెంకటశేషయ్య, కనగాల శ్రీనివాసరావు, తెలగతోటి జాన్సన్, బి.సెల్వం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్ల పరిశీలన

కొండపి, సెప్టెంబరు 2: నియోజకవర్గంలో 2014-19 మధ్యకాలంలో ఎన్టీఆర్ హౌసింగ్ పథకం కింద ఇళ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు గత వైసీపీ ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదు. దీంతో పనులు వివిధ దశల్లో నిలిచిపోయాయి. ప్రస్తుతం వాటి పరిస్థితి? లబ్ధిదారుడు నిర్మాణాలు పూర్తి చేసుకున్నాడా? ఇప్పుడు పూర్తి చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాడా? అన్న వివరాలను కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు హౌసింగ్ అధికారులు సేకరిస్తున్నారు. వాటిని ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. అందులో భాగంగా హౌసింగ్ డీఈ సత్యన్నారాయణ సిబ్బందితో కలిసి సోమవారం కొండపిలో పర్యటించారు. గృహాల స్థితిగతులను పరిశీలించారు.

ఈసందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మా ట్లాడుతూ నియోజకవర్గంలోని కొండపి మండలంలో 161, సింగరాయకొండ మండలంలో 1,025, టంగుటూరు మండలంలో 337, జరుగుమల్లి మండలంలో 411, మర్రిపూడి మండలంలో 287, పొన్నలూరు మండలంలో 287 ఇళ్లు మొత్తం కలిపి 2,456 గృహాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వివిధ దశల్లో ఉన్న వీటి పరిస్థితిని, వివరాలను ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నామన్నారు. త్వరలోనే వీటిపై ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు. డీఈ వెంట కొండపి మండల హౌసింగ్ ఏఈ భూపతి, వర్క్‌ఇన్‌స్పెక్టర్‌లు నాగరాజు, మునీర్‌బాషా పాల్గొన్నారు.

## పంటల రక్షణకు చర్యలు చేపట్టాలి

మర్రిపూడి, సెప్టెంబరు 2: మండలంలోని గ్రామాల్లో సజ్జ, కంది పంటలు సాగుచేసిన రైతులు వెంటనే పంటల రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఏవో వెంకటేష్ ఒక ప్రకటనలో కోరారు. మండలంలో సజ్జ పంట 350 ఎకరాల్లో, కంది పంట 8,500 ఎకరాల్లో రైతులు సాగు చేశారన్నారు. ఈ పంటల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా వెంటనే బయటకు పంపాలని సూచించారు. ప్రస్తుత వాతావరణం కారణంగా ఈ పంటలకు ఎండు తెగులు సోకే అవకాశం ఉన్న దృష్ట్యా రైతులు లీటరు నీటికి మూడు గ్రాముల చొప్పున కాపర్ ఆక్సీక్లోరైడ్ ద్రావణాన్ని కలిపి పిచికారీ చేయాలని సూచించారు. దీనితోపాటు పొటాషియం నైట్రేటు 10 గ్రాములను ఒక లీటరు నీటిలో కలపి పిచికారీ చేసుకోవాలన్నారు. వరి సాగు చేసిన రైతులు ఎకరాకు 30 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్ చొప్పున వేసుకోవాలని ఏవో రైతులకు సూచించారు.

## లారీని ఢీకొన్న ట్రావెల్స్ బస్సు.. డ్రైవర్ మృతి

చౌటుప్పల్ రూరల్, సెప్టెంబరు 2: తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు డ్రైవర్ దుర్మరణం చెందాడు. సీఐ మన్మథరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఒంగోలు నుంచి హైదరాబాద్‌కు వెళుతున్న ఆరెంజ్ ట్రావెల్స్ బస్సు ముందుగా వెళుతున్న లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు డ్రైవర్ చెంచు రామయ్య(42) తీవ్రగాయాలు కావడంతో మృతిచెందాడు. మరోముగ్గురు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. మృతదేహాన్ని స్థానిక ఆసుపత్రికి తరలించి, పోస్టుమార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

## సముద్రపు వానపాములు పట్టివేత

ఉలవపాడు, సెప్టెంబరు 2 : రొయ్యల ఉత్పత్తి కేంద్రాల్లో ఉపయోగించే వానపాములు, సముద్రపు ఎర్రల(బ్లడ్ వార్మ్స్)ను అక్రమంగా తరలిస్తుండగా సోమవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై అంకమ్మ కథనం మేరకు సూళ్లూరుపేట నుంచి ఒంగోలుకు 30 కిలోల వానపాములను కారులో తరలిస్తుండగా ఉలవపాడు జాతీయ రహదారిపై తనిఖీలు చేస్తుండగా పట్టుపడినట్లు ఆయన తెలిపారు. వీటిని రొయ్యల హేచరీస్‌లో ఫీడింగ్ కోసం వాడతారని, పట్టుబడిన వాటి విలువ సుమారు రూ.50,000 ఉంటుందని తెలిపారు. వీటిని సూళ్లూరుపేట ఫారెస్టు డివిజన్ రేంజర్ టీ నరసింహారావుకు అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రయివేట్ అతిథి గృహాలను తనిఖీ చేసిన పోలీసులు

కొత్తపట్నం(ఒంగోలు నగరం) సెప్టెంబరు 2: కొత్తపట్నంలో ప్రయివేట్ అతిథి గృహాలను సోమవారం రాత్రి కొత్తపట్నం పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్ తన సిబ్బందితో కొత్తపట్నం బీచ్‌లోని గెస్టు హౌస్‌లను తనిఖీ చేశారు. నల్లూరి గార్డెన్స్, బృందావనం, చోళాస్ అతిథి గృహాలను సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. అతిథి గృహాలకు వచ్చే వారి వివరాలను నిర్వాహకులు ఖచ్చితంగా నమోదు చేస్తున్నారా లేదా అనే దిశగా పరిశీలన జరిపారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని నిర్వాహకులకు తెలిపారు. వారి చిరునామా, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్లు ఖచ్చితంగా తీసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనుమానిత వ్యక్తుల కదలికలు ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జేడీఏ

ముండ్లమూరు, సెప్టెంబరు 2: మండలంలో వర్షంకు దెబ్బతిన్న సజ్జ, కంది పైర్లను జిల్లా వ్యవసాయ అధికారి వీ శ్రీనివాసరావు సోమవారం పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు అధైర్య పడాల్సిన పని లేదని, పంట నష్టం వివరాలను వీవేఏలు సర్వే చేస్తున్నారని, నివేదికలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నివేదికలు వచ్చిన వెంటనే నష్ట పరిహారం నమోదు చేయటం జరుగుతుందన్నారు.

కంది, మొక్క జొన్న తదితర పైర్లలో నీరు నిలబడ కుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కంది ఉర కేయకుండా ఉండేందుకు ఐదు కేజీల యూరియా చల్లాలని జేడీఏ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి ఫరూక్, విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలో గ్రూపుల గొడవలు

- అధినేత జన్మదిన వేడుకల్లో బహిర్గతం
- పోటాపోటీ కార్యక్రమాలతో ఇబ్బందిపడ్డ టీడీపీ నేతలు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీలో విభేదాలు బహిర్గతమయ్యాయి. అంతర్గతంగా ఉన్న వర్గపోరు బట్టబయలైంది. సాక్షాత్తూ ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకల్లోనే అవి వెలుగుచూడటం విశేషం. దీంతో వేడుకలకు హాజరైన టీడీపీ ప్రజాప్రతినిధులు, నేతలు ఇబ్బందిపడాల్సిన పరిస్థితి కూడా ఎదురైంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంలో టీడీపీ తర్వాత జనసేన పార్టీ కీలకపాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఆ పార్టీలో కూడా నాయకుల మధ్య ఆధిపత్య పోరు ఆరంభమైంది. ఇప్పటివరకు అంతర్గతంగా ఉన్న ఆ పోరు సోమవారం బట్టబయలైంది.

ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న రియాజ్ అనుకూల, వ్యతిరేక నేతలు ఒంగోలులో బహిరంగంగా పోటీపడ్డారు. ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న ఆమంచి స్వాములు సొంత నియోజకవర్గమైన చీరాలలో జనసేన నేతలు మూడు గ్రూపులుగా విడిపోయారు. మార్కాపురం, పొదిలి ప్రాంతాలలో ఇదే తంతు సాగింది. జనసేనలో ఆరంభం నుంచి ఉన్నవారు ఒకవైపు, మధ్యలో వచ్చిన వారు ఇంకోవైపు ఇటీవల చేరినవారు మరోవైపుగా నాయకులు విడిపోయి కార్యక్రమాలు చేయటం విశేషం. ఒంగోలులో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రియాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలకు ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తోపాటు అధికారపార్టీ ముఖ్యులంతా హాజరయ్యారు. మరోవైపు జనసేన ప్రచార కమిటీ జిల్లా కోఆర్డినేటర్ జడ బాలనాగేంద్ర ఆధ్వర్యంలో కాపు కల్యాణమండపంలో కార్యక్రమం జరిగింది. ఎంపీ, ఎమ్మెల్యేలను కూడా ఆయన ఆహ్వానించారు. అయితే గ్రూపుల మధ్య నెలకొన్న పోటీతో అన్ని కార్యక్రమాలకు వెళ్లాలా వద్దా అన్న అంశంపై టీడీపీ నేతలు ఇబ్బందులు పడ్డారు. చివరికి మాగుంట, దామచర్లలు రియాజ్ కార్యక్రమాలకు హాజరై బాలనాగేంద్ర కార్యక్రమాలకు గైర్హాజరయ్యారు. వారి తరపున మేయరు, కార్పొరేటర్లను పంపారు.

**మార్కాపురంలో..**

మార్కాపురంలో జనసేన నాయకులు రెండు గ్రూపులుగా విడిపోయి పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో ఒకవైపు కార్యక్రమాలు జరగ్గా ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాధిక్ ఆధ్వర్యంలో మరోవైపు కార్యక్రమాలు జరిగాయి. టీడీపీకి చెందిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి తెలివిగా రెండు కార్యక్రమాలకు హాజరయ్యారు. అయితే ఇదే నియోజకవర్గంలోని పొదిలిలో మూడు గ్రూపులుగా నాయకులు మూడు వేర్వేరు కార్యక్రమాలు చేయటం విశేషం. జనసేనలో ఆరంభం నుంచి ఉన్న సీనియర్ నాయకులు, లీగల్‌సెల్ అధ్యక్షుడు వరికూటి నాగరాజు ఆధ్వర్యంలో ఒకవైపు కార్యక్రమాలు జరిగాయి.

పొదిలి పట్టణ నాయకుడు జహీర్ ఆధ్వర్యంలో మరోవైపు కార్యక్రమాలు జరిగాయి. నిన్నమొన్నటి వరకు వైసీపీలో ఉండి భూవివాదాల్లో చిక్కుకున్న శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మరో కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాశీనాథ్ మాత్రం శ్రావణి వెంకటేశ్వర్లు కార్యక్రమానికి మాత్రమే హాజరయ్యారు.

**చీరాలలో..**

అలాగే చీరాలలోను నాయకులు మూడు గ్రూపులుగా నాయకులు వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు ఆధ్వర్యంలో కొన్ని కార్యక్రమాలు జరిగాయి. ఆ పార్టీ రీజనల్ ప్రోగ్రామ్ కమిటీ కన్వీనర్ అనిల్ ఆధ్వర్యంలో మరికొన్ని కార్యక్రమాలు జరిగాయి.

ఈ ఇద్దరు నాయకులతో సంబంధం లేకుండా ఆరంభం నుంచి జనసేనలో ఉన్న వారు ప్రత్యేకంగా వేడుకలు నిర్వహించారు. ఇదేరకంగా ఉమ్మడి జిల్లాలోని మరికొన్ని ప్రాంతాలలోను జనసేన నాయకులు గ్రూపులవారీ కార్యక్రమాలు నిర్వహించారు.

# మాదకద్రవ్యం తరలిస్తున్న యువకుడు అరెస్ట్

- 39 గ్రాముల మెథాంఫేటమిన్ స్వాధీనం
- వివరాలను వెల్లడించిన సీఐ హజరత్తయ్య

టంగుటూరు, సెప్టెంబరు 2: డ్రగ్స్‌ను తరలిస్తున్న యువకుడిని టంగుటూరు టోల్‌ప్లాజా సమీపంలో పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద 39 గ్రాముల మెథాంఫేటమిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వివరాలను స్థానిక పోలీసు స్టేషన్‌లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సింగరాయకొండ సీఐ హజరత్తయ్య వెల్లడించారు. ఏలూరుకు చెందిన షేక్ అజ్గర్‌మహమ్మద్ డిగ్రీ పూర్తిచేశాడు. అనంతరం వ్యసనాలకు బానిసయ్యాడు. మాదకద్రవ్యాలు వాడి మరికొంత మందితో కలిసి హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ కాలనీలో పోలీసు లకు పట్టుబడ్డాడు. ఆ కేసులో జైలుకెళ్లాడు. బయటకు వచ్చిన తర్వాత సులువుగా డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో వక్రమా ర్గాన్ని ఎంచుకున్నాడు. తన స్నేహితుడు అమీర్‌ఖాన్ ద్వారా అతని బావమరిది ఎస్‌కే షాహిద్ పరిచయం అయ్యాడు. ఇద్దరూ కలిసి ఏడాది నుంచి డ్రగ్స్ అమ్ముతున్నారు. అజ్గర్ బెంగళూరు వెళ్లి మత్తుపదార్థాలు కొనుగోలు చేసి తెచ్చి షాహిద్‌కు అప్పగిస్తున్నాడు. ఇందుకుగాను షాహిద్ రవాణా ఖర్చులతోపాటు రూ.10వేలు నగదు, రెండు గ్రాముల డ్రగ్ ఇచ్చేవాడు.


వివరాలను వెల్లడిస్తున్న సింగరాయకొండ సీఐ హజరత్తయ్య, పక్కన ఎస్సై నాగమల్లేశ్వరరావు

ఈ క్రమంలో అజ్గర్ ఆదివారం బెంగళూరు నుంచి 39 గ్రాముల మెథాంఫేటమిన్ తీసుకొని లారీలో బయల్దేరారు. ముందుగా నిర్ణయించుకున్న ప్రకారం టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద మరో వ్యక్తికి దాన్ని అందించాల్సి ఉంది. దీంతో ఆయన అక్కడ లారీ దిగాడు. కొద్దిసేపు అక్కడ అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో పోలీసులు అజ్గర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 39 గ్రాముల మెథాంఫేటమిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. విచారించగా మొత్తం విషయం బయటపడింది. అజ్గర్ ఇప్పటివరకూ 20 సార్లు బెంగళూరు వెళ్లి మెథాంఫేటమిన్ తీసుకొచ్చినట్లు తేలిందని సీఐ వెల్లడించారు. సమావేశంలో ఎస్సై నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు. వీరిద్దరితోపాటు టంగుటూరు పోలీసు సిబ్బంది వసంతరావు, డి.శ్రీనివాసులు, ఖాదర్‌వలి, కె.శ్రీనివాసులు, నాగార్జునను ఎస్పీ దామోదర్ అభినందించారు.

## యువతకు ఉద్యోగాల కల్పనకు శిక్షణ సంస్థ ఏర్పాటు

దర్శి, సెప్టెంబరు 2 : నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనకు స్వంత నిధులతో శిక్షణా సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. దర్శిలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన హెచ్‌ఆర్‌టీవో సంస్థ సహకారంతో నియోజకవర్గంలో నిరుద్యోగులను గుర్తించి వారి నైపుణ్యత ఆధారంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఆ సంస్థ ఇప్పటి వరకు 1.79 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని చెప్పారు. కేంద్ర మానవవనరుల ఏఎంఎస్‌టీసీతో కలిసి ఆ సంస్థ ఐదు రాష్ట్రాల్లో జాబ్ మేళాలు నిర్వహిస్తోందన్నారు.

అదేవిధంగా దర్శిలో పలు రాష్ట్రాలకు చెందిన కంపెనీలను రప్పించి జాబ్ మేళాలు ఏర్పాటు చేసి శిక్షణ పొందిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, హెచ్‌ఆర్‌టీవో సీఈవో హర్షవర్ధన్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు.

## వాగు భూమిని ఆక్రమణల నుంచి కాపాడండి

తాళ్లూరు, సెప్టెంబరు 2 : మండలంలోని వెలుగువారిపాలెం పంచాయతీ గంగపాలెంలో ఆక్రమణకు గురైన వాగు పోరంబోకు భూములను కాపాడాలని ఆ గ్రామస్థులు తహసీల్దార్ పి.శింగయ్యకు సోమవారం విన్నవించారు. సర్వే నంబరు 681, 682లలో వాగు పోరంబోకు భూములను కబ్జా చేశారని, ఆ స్థలంలో పూర్వం నుంచి దిబ్బలను వేసుకుని వాడుకుంటున్న వారిపట్ల దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. సయ్యద్ మౌలాలి, సయ్యద్ సుభాన్, నాగూర్ మీరావళిలు ఆక్రమణకు సూత్రధారులని ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ విచారణ చేయించి, ప్రభుత్వ భూమిలో వేసిన బోర్డులను తొలగించిన వారిపై చట్ట పర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బోర్డులు తొలగించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని వీఆర్‌వో ఎం.రమణారెడ్డికి సూచించారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామానికి చెందిన ఇమామ్, పలువురు మహిళలు ఉన్నారు.

## 'అన్యాక్రాంతమైన భూములపై ఉద్యమిస్తాం'

పీసీపల్లి, సెప్టెంబరు 2 : అన్యాక్రాంతమైన భూములు దళితులకు దక్కేవరకు ఉద్యమిస్తామని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు చెప్పారు. మండలంలోని కోదండరామపురం, మెట్లవారిపాలెం గ్రామాల్లోని దళితులకు చెందిన అన్యాక్రాంతమయ్యాని చెప్తున్న భూములను సోమవారం ఆయన సందర్శించారు

## పొలంలో నీరు నిలవకుండా చూడాలి

దొనకొండ, సెప్టెంబరు 2 : మండలంలో కురిసిన వర్షం వలన సాగుచేసిన పంటలకు నష్టంలేదని, రైతులు పొలాల్లో నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి లక్ష్మీనారాయణ చెప్పారు. మండలంలోని పోలేపల్లిలో పొలాలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ఆంజనేయులు, ఈశ్వర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## 'మిట్టపాలెం'కు రూ.1.58 లక్షల ఆదాయం

సీఎస్‌పురం(పామూరు) సెప్టెంబరు 2: సీఎస్‌పురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవాలయానికి ఆదివారం రూ. 1,58,496 ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. టికెట్ల అమ్మకం ద్వారా రూ.51,760, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ.25,480, అన్నదాన విరాళాల ద్వారా రూ.66,740, ఇతర విరాళాల ద్వారా రూ.14516 వచ్చాయి. మహాప్రకార నిర్మాణానికి నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం గువ్వాడి గ్రామానికి చెందిన చిననారాయణ, బాలమ్మ దంపతులు రూ.30116 విరాళం అందచేసినట్లు ఈవో తెలిపారు.



# ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

- మొక్కలు నాటిన మంత్రి డాక్టర్ స్వామి
- రక్తదాన శిబిరం ప్రారంభం

సింగరాయకొండ, సెప్టెంబర్ 2 : ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం సింగరాయకొండలో జనసేన పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పాల్గొన్నారు. తొలుత స్థానిక బాలయోగినగర్‌లోని గురుకుల పాఠశాలలో ఆయన మొక్కలు నాటారు. అనంతరం సరస్వతి కల్యాణమండపంలో జనసేన నాయకుడు శీలం రాము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం పరితపించే గొప్పవ్యక్తి పవన్ కల్యాణ్ అని కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, జనసేన నేతలు కనపర్తి మనోజ్‌కుమార్, ఐనాబత్తిన రాజేష్, అడుసుమల్లి సుధాకర్, టీడీపీ నేతలు సన్నెబోయిన శ్రీనివాసులు, చీమకుర్తి కృష్ణ, చిగురుపాటి గిరి, గుదే వెంకటేశ్వర్లు, చంటి పాల్గొన్నారు.

**టంగుటూరులో..** టంగుటూరు : ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ రాష్ట్ర అధినేత పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా పంచాయతీ పరిధిలోని ఉత్తర బీసీ కాలనీలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జనసేన మండల అధ్యక్షుడు కందుకూరి రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు మాట్లాడారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు జనసైనికులతో మరింతగా కలిసిపోయి ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.


సింగరాయకొండలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న మంత్రి డాక్టర్ స్వామి

తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పవన్ పుట్టిన రోజున వనం-మనం చేపట్టడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాల వలన సమాజానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. టీడీపీ, జనసేన నాయకులు, ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు. సాయంత్రం బస్టాండ్ సెంటర్‌లో జనసేన ఆధ్వర్యంలో కోలాటం నిర్వహించారు. రాత్రికి స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో కేక్‌ను కట్ చేశారు.

**కొండపిలో..** పొన్నలూరు (కొండపి) : ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం పొన్నలూరులోని మండల కార్యాలయాల సముదాయం ఆవరణలో టీడీపీ మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు మొక్కలు నాటారు. జనసేన మండల ప్రధాన కార్యదర్శి నూకల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీతోపాటు టీడీపీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# రేషన్.. పరేషాన్!

- తాళ్లూరు మండలంలో కొలిక్కిరాని డీలర్ల నియామకం
- డీలర్లు రాజీనామాలు సమర్పించినా కొత్త వారి నియామకంలో జాప్యం

తాళ్లూరు, సెప్టెంబరు 2 : మండలంలో రేషన్ వ్యవస్థ నిర్వహణకు చిక్కులు ఎదురవుతున్నాయి. రాజీనామా చేసిన డీలర్ల స్థానంలో కొత్తవారిని నియమించకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ అస్తవ్యస్త విధానంతో అటు ప్రజలు, ఇటు ఉద్యోగులు సతమతమవుతున్నారు.


రేషన్ పంపిణీ చేసే వాహనం

మండలంలో మొత్తం 32 రేషన్ షాపులు ఉండగా, అందులో 13 మంది డీలర్లు రాజీనామాలు చేశారు. వారు రాజీనామాలు సమర్పిం చి ఇంచుమించు మూడు నెలలు దాటుతున్నా కొత్త వారి నియామ కం ఓ కొలిక్కిరాలేదు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొందరు డీలర్లు తమ రాజీనామాలను అధికారులకు సమర్పించారు. ఆ వెంటనే అధికారులు ఆ గ్రామ వీఆర్‌వో, వీఆర్ఏల పేర్ల మీదకు రేషన్ షాపులను మార్చారు. మూడు నెలలుగా రేషన్‌షాపులు రెవెన్యూ ఉద్యోగుల పేర్ల మీదే కొనసాగుతున్నాయి. రాజీనామాలు చేసిన డీలర్ల స్థానంలో కొత్తవారిని నియమించాలని తహసీల్దార్ కార్యాలయంలో దాదాపు మూడు నెలల క్రితం దరఖాస్తులను అందజేశారు. వారి రాజీనామాలను ఆమోదించిన తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది నూతన డీలర్ల నియామకం కోసం చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. దీంతో 13 రేషన్ షాపులు ఆగ్రామాలకు చెందిన రెవెన్యూ ఉద్యోగుల పేరున కొనసాగుతుండటంతో రేషన్ పంపిణీ కష్టతరంగా ఉంది.

**అటు ఉద్యోగ బాధ్యతలు, ఇటు పంపిణీ పర్యవేక్షణ**

రెవెన్యూ ఉద్యోగులకు డీలర్ల షాపులను అదనంగా అప్పగించటంతో నిత్యం రైతులకు, ప్రజలకు సర్వీస్ చేయటం కష్టంగా ఉంది. గ్రామాల్లో తాత్కాలికంగా రేషన్ షాపులను నిర్వహిస్తున్న డీలర్లు రేషన్ పంపిణీ కోసం పంపిణీ మిషన్‌లో రెవెన్యూ ఉద్యోగుల వేలి ముద్ర తీసుకోవాల్సి ఉంది. దీంతో రెవెన్యూ ఉద్యోగులు కార్యాలయాలను విడిచి రేషన్‌షాపుల వద్దకు వెళ్లాల్సి ఉంది. రేషన్ పంపిణీ జరుగుతున్న సమయంలో సర్వర్ సేవలు అకస్మాత్తుగా నిలిచిపోతే మళ్లీ రెవెన్యూ ఉద్యోగి ఆ డీలర్ షాపు వద్దకు పరుగుతీయాల్సి వస్తుంది. ఇదిలా వుండగా షాపులోని రేషన్ పక్క దారిపడితే ఉన్నతాధికారులు తమల్ని బాధ్యులను చేస్తారని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం రెవెన్యూ ఉద్యోగులు బదిలీల కోసం ప్రయత్నాలు చేస్తూ అందుబాటులో ఉండటం లేదు. దీంతోషాపు నిర్వహించేందుకు కష్టంగా ఉంది. రెవెన్యూ అధికారులు కూడా డీలర్ల నియామకంలో మూడు నెలలుగా పట్టించుకోపోవటంలోని అంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రేషన్ డీలర్ల నియామకాన్ని వేగవంతం చేసి కార్డుదారులకు కష్టాలు లేకుండా చూడాలని కోరుతున్నారు.

## ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

తాళ్లూరు, సెప్టెంబరు 2 : ఫ్రెండ్లీ పోలీసులుగా ప్రజలకు జవాబుదారీగా ఉండాలని దర్శి సీఐ రామారావు చెప్పారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆయన సోమవారం సాయంత్రం సందర్శించారు. సిబ్బందితో మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం స్టేషన్‌కు వచ్చేవారి పట్ల స్నేహభావంతో ఉండాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించాలని చెప్పారు. ఫిర్యాదుల పట్ల తక్షణ చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిపై వేగవంతంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖకు గుర్తింపు వచ్చేలా సిబ్బందివిధులు నిర్వహించాలన్నారు. రికార్డులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎస్సై ఎస్.మల్లిఖార్జునరావు, ఏఎస్సై మోహన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

పామూరు, సెప్టెంబరు 2 : ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పేద నాయీబ్రాహ్మణ విద్యార్థులు జిల్లా ప్రతిభా అవార్డుల ఉపకార వేతనానికి దరఖాస్తు చేసుకోవాలని నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సురేష్ చెప్పారు.

స్థానిక మమ్మీడాడీ సెంటర్‌లో సోమవారం కరపత్రాలను ఆవిష్కరించారు. వివరాలకు 9573866863 నెంబర్‌లో సంప్రదించాలని సురేష్ చెప్పారు.

# పురాతన చరిత్ర ఆనవాళ్లు నరికివేత

**కృష్ణదేవరాయులు కాలంలోని మర్రి చెట్టుగా గుర్తింపు**

**సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

కనిగిరి, సెప్టెంబరు 2 : మూడొందల ఏళ్ల చరిత్రను సొంతం చేసుకున్న భారీ మర్రి చెట్టు కొమ్మలను కొందరు నరికివేశారు. ఈ ఉదంతం సోమవారం కనిగిరి పట్టణ పరిధిలో తీవ్ర చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే... పట్టణంలోని దొరువు వద్ద మూడు శతాబ్దాల చరిత్ర కల్గిన భారీ మర్రిచెట్టు ఉంది. శతాబ్దాల కాలంగా ఆ ప్రాంతంలో వేళ్లానుకుని ఎగబాకుతూ, కొమ్మలతో విస్తరించి ఎంతో మందికి నీడనిస్తుంది. కృష్ణదేవరాయల నాటి ఆనవాళ్లకు గుర్తుగా ఈ భారీ మర్రిచెట్టు ఉందని స్థానికులు చెప్పుతుంటారు. ఎన్నో విపత్తులకు సైతం ఈ భారీ చెట్టు ఊడలతో నిలదొక్కుకుని సవాల్ విసిరింది. రాజుల కాలం నాటి వైభవాన్ని చెప్పుకొస్తే అప్పట్లో సైన్యాలు గుర్రాలు, ఏనుగులకు కూడా ఈ భారీ వృక్షం సేదతీర్చిందని చెప్తుంటారు. అలనాటి వైభవాలను చెరపేసే చర్యలకు అక్రమార్కులు పాల్పడుతున్నారు. కొండ ప్రాంత స్థలాలకు కూడా రిజిస్ట్రేషన్లు జరిగినట్లు చెబుతున్నారు భారీచెట్టు ఉన్న స్థలం ప్రభుత్వానిది, కొండ ప్రాంతానిది కాదంటూ కొంతమంది బుకాయిస్తున్నారు. ఆ భారీచెట్టు ఆనుకుని ఉన్న స్థలం రెండేళ్ల క్రితం కొనుగోలు చేశానంటూ ఓ వ్యక్తి ఆ స్థలంలోకి విస్తరించిన భారీ మర్రి చెట్టుకు ఉన్న పెద్ద మాను కొమ్మలను నరికివేశాడు. దీంతో సమాచాం అందుకున్న సీఐ ఖాజావలి, ఎస్‌త్యాగరాజు ఆచెట్టును పరిశీలించారు. కొమ్మలను నరుకుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అందుకు పురామాయించిన వ్యక్తిని కూడా పోలీసులు విచారిస్తున్నారు.


నరికిన వృక్షాన్ని పరిశీలిస్తున్న సీఐ ఖాజావలి, ఎస్ఐ త్యాగరాజు

# ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదినం

● ఉత్సాహంగా పాల్గొన్న కూటమి నాయకులు ● కేకు కట్‌చేసి సంబరాలు, పలుచోట్ల సేవా కార్యక్రమాలు


మార్కాపురంలో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మార్కాపురం వన్‌టౌన్, సెప్టెంబరు 2: ఏపీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు మార్కాపురం పట్టణంలో సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. పవన్‌కల్యాణ్ ఇమ్మడి కాశీనాథ్‌ల జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక పాత బస్టాండ్‌లో జనసేన రాష్ట్ర మైనార్టీ నాయకులు మిర్జా ఆబిద్ అలిబేగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీపార్క్ వద్ద పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సావిత్రి సమక్షంలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.

కొమరోలు : కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన నిలుస్తుందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. స్థానిక బస్టాండు సమీపంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని ఎన్‌డీఏ కూటమి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. యువత ప్రజలకు చేస్తున్న రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, వైద్యశిబిరాలు ఇంకా పలు సేవా కార్యక్రమాలు చేస్తు పవన్‌కల్యాణ్‌పై ఉన్న అభిమానాన్ని చాటుతున్నాయన్నారు. గిద్దలూరు జనసేన ఇన్‌చార్జ్ బెల్లంకొండ సాయిబాబు మాట్లాడుతూ ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం లో పవన్‌కల్యాణ్ యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ మండల నాయకులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం : జనసేన మండల అధ్యక్షుడు ఆవుల మల్లికార్జున ఆధ్వర్యంలో సోమవారం పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచి పెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మహేష్, చిన్న అంజి, పి.సుబ్బారావు, గురునాథం, శ్రీను, టీడీపీ, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల : స్థానిక నటరాజ్ కూడలిలో పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా కేకును కత్తిరించి అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అటవీ శాఖాధికారుల సమన్వయంతో ప్రభుత్వ సామాజిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రేంజి అధికారి విశ్వేశ్వరరావు, జనసేన అధ్యక్షుడు కేతి మురళి, టీడీపీ నాయకులు దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య, చంటి, షేక్ మంజూర్‌భాష, కే సుబ్బారెడ్డి, బట్టు సుధాకర్‌రెడ్డి, ఏర్వ మల్లికార్జునరెడ్డి అంబటి వీరారెడ్డి, జనసేన నాయకులు వేమా దాసయ్య, కేతి రామాంజనేయులు, గుర్రాల ప్రసాద్, పండు, బీజేపీ సీనియర్ నాయకులు టీ.సీతయ్య పాల్గొన్నారు.


త్రిపురాంతకంలో కేకుకట్ చేస్తున్న అభిమానులు

తర్లుపాడు : జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మార్కాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ జన్మదిన వేడుకలు తర్లుపాడులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు వెలుగు కాశీరావు ఆధ్వర్యంలో తర్లుపాడు పురవీధుల్లో జనసేన నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తర్లుపాడు బస్టాండ్ కూడలిలో ఇమ్మడి కాశీనాథ్ కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం వేణు గోపాలస్వామి ఆలయం వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షు లు శ్రీనివాసులు, నాయకులు సూరె సువర్ణ, గుంటు రత్నకుమార్, టీడీపీ నాయకులు సుబ్బయ్య, కె.శ్రీనివాసులు, ఈ.వెంకటయ్య, వి.రాజారామిరెడ్డి, వి.వెంకటరెడ్డి, ఎం.వెంకట్, ఖైరూన్, గోసు వెంకటే శ్వర్లు, కూటమి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


కొమరోలులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

పొదిలి : డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో జూనియర్ కళాశాల రోడ్డు పెద్దబస్టాండ్ తదితర ప్రాంతాల్లో భారీ కేకులు కట్‌చేసి అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమానికి మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు విగ్నేష్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం కూటమి అభిమానుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

**ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదినం**

గిద్దలూరు టౌన్ : డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు తహసీల్దార్ కార్యాలయం ఎదురు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, జనసేన ఇన్‌చార్జ్ బెల్లంకొండ సాయిబాబా పాల్గొని కట్ చేసి కూటమి శ్రేణులకు పంచిపెట్టారు. ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి, ప్రజాసంక్షేమా నికి కృషి చేస్తున్న పవన్‌కళ్యాణ్‌కు గిద్దలూరు నియోజకవర్గ ప్రజలందరి తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, శానేషావలి, బీజేపీ నాయకులు జేవీ.నారాయణ, పిడతల రమేష్‌రెడ్డి, జనసేన నాయకులు లంకా.నరసింహారావు, ఉదయగిరి మల్లికార్జునరావు, కౌన్సిలర్లు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కృష్ణా థియేటర్ సమీపంలో పవన్‌కళ్యాణ్ అభిమానులు ఘనంగా పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. టీడీపీ నాయకులు, పవన్‌కళ్యాణ్ అభిమాని చక్రియాదవ్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. అలాగే యువకులు ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. డీజే ఏర్పాటు చేసి నృత్యాలు చేస్తూ పట్టణంలో పవన్‌కళ్యాణ్ అభిమానులు ర్యాలీ నిర్వహించారు.

**నిత్యావసర సరుకుల పంపిణీ**

కంభం : శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవాసంఘం ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం సంఘ కార్యాలయం దగ్గర 25మంది దివ్యాంగులకు నిత్యవసర వస్తువులు, దుప్పట్లు, అల్పాహారాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పంపిణీ చేశారు. అలాగే కంభం కళాశాల వసతి గృహానికి 2 ఫ్యాన్లు, ఇన్వర్టర్, బల్బులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు తోట కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు సూరె ప్రసాద్, కార్యదర్శి రఘువీర్, కోశాధికారి రాజశేఖర్, మాజీ అధ్యక్షులు పులి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజును పురష్కరించుకుని కంభం స్టేట్‌బ్యాంక్ సమీపంలో జనసేన ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బెల్లంకొండ సాయిబాబు పాల్గొన్నారు.

బేస్తవారపేట : మండలంలోని చెట్టిచెర్ల గ్రామంలో పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, జనసేన ఇన్‌చార్జ్ బెల్లంకొండ సాయిబాబు ముఖ్యఅతిధిగా పాల్గొని కెక్ కట్ చేశారు. కార్యక్రమంలో లంకా నరశింహరావు, మాజీ సర్పంచ్ తిగిరెడ్డి భూపాల్ రెడ్డి, జనసేన నాయకులు బండ్లమూడి బాలేశ్వరరావు, మాచర్ల విశ్వనాధరెడ్డి, తిగిరెడ్డి అశోక్‌రెడ్డి, సర్వేశ్వరరెడ్డి మధుసుధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కుటుంబాలకు డీఈవో పరామర్శ


బాధితులను పరామర్శిస్తున్న డీఈవో

మార్కాపురం రూరల్, సెప్టెంబరు 2: ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి మృతి చెందిన విద్యార్థుల మృత దేహాలను డీఈవో సుభద్ర సోమవారం సందర్శించారు. వారి తల్లిదండ్రులను పరామర్శించి సానుభూతి వ్యక్తంచేశారు. పెద్దారవీడు మండలం కె.కొత్తపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి మను, కొత్తపల్లి శివ, ఆరవీటి ఏడుకొండలు విద్యార్థుల మృతదేహాలను చూసి డీఈవో కన్నీరు పెట్టారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెప్పారు. డీఈవో వెంట పెద్దారవీడు ఎంఈవో ఉన్నారు. స్థానిక సర్వజన వైద్యశాల విద్యార్థుల మృతదేహాలకు శవపరీక్ష అనంతరం వారి తల్లిదండ్రులకు పోలీసులు అప్పగించారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

● జాతీయ రహదారిపై తిప్పాయపాలెం వద్ద ఘటన

మార్కాపురం రూరల్, సెప్టెంబరు 2: గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడు మృతిచెందిన ఘటన మండల పరిధిలోని తిప్పాయపాలెం గ్రామం వద్ద అనంతపురం-అమరావతి జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కంభం మండలం జంగంగుంట్ల గ్రామానికి చెందిన చిన్నకోటయ్య (68) జాతీయ రహదారి వెంబడి నడుచుకుంటూ వెళుతున్నాడు. తిప్పాయపాలెం-జంగంకుంట్ల గ్రామాల మధ్య గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు చిన్న వెంకటయ్యకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం స్థానిక సర్వజన వైద్యశాలకు తరలించారు. ఘటనపై మృతుని కుమారుడు కోటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

## దూడను తిన్న చిరుత

● గొట్టిపడియ అటవీప్రాంతంలో ఘటన

మార్కాపురం రూరల్, సెప్టెంబరు 2: మండలంలోని గొట్టిపడియ గ్రామ పంచాయతీ పరిధిలోని అక్కచెరువు తండా అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లిన గేదె దూడను చిరుతపులి చంపి తింది. ఆ మేరకు ఆనవాళ్లు గుర్తించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. గొట్టిపడియ పంచాయతీ అక్కచెరువు తండా గ్రామానికి చెందిన ఈశ్వరి బాయ్‌కి చెందిన దూడ మేతకోసం గ్రామ సమీపంలోని పొలాల్లోకి వెళ్లింది. అప్పటి నుంచి ఆదివారం సాయంత్రం వరకు దూడ ఇంటికి రాలేదు. దీంతో అటవీశాఖ అధికారులకు సమాచారాన్ని ఆమె ఆదివారం రాత్రి తెలిపారు. సమాచారం ఆధారంగా దూడను చిరుతపులి చంపి తిన్న ప్రాంతాన్ని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రామసుబ్బారావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జి.నాగరాజు, బాధితురాలు ఈశ్వరీబాయ్ సందర్శించారు. గ్రామస్తులు పశువుల మేతకు ఒక్కొక్కరిగా వెళ్లకుండా గుంపులుగా మాత్రమే వెళ్లాలని అధికారులు సూచించారు.

## బాలికపై ఆర్మీఉద్యోగి అత్యాచారం

● పోక్సో కేసు నమోదు

మార్కాపురం రూరల్, సెప్టెంబరు 2: బాలికపై ఆర్మీ ఉద్యోగి అత్యాచారానికి పాల్పడిన ఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తర్లుపాడు మండలం సీతానాగులవరం గ్రామానికి చెందిన సైనిక ఉద్యోగి ఉన్నం రాంభూల్ ఆగస్టు 30న అదే ప్రాంతానికి చెందిన బాలికను మాయమాటలు చెప్పి మార్కాపురం మండలంలోని వేములకోట గ్రామ పరిధిలోని చెరువు సమీపంలోని ముళ్లపొదల్లోకి తీసుకెళ్లాడు. అక్కడ అత్యాచారం చేసినట్లు పోలీసులు తెలిపారు. జరిగిన ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, ఎస్సై అంకమ్మరావు, పోలీస్ సిబ్బంది దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వర్షాలకు దెబ్బతిన్న తారురోడ్డు

కంభం, సెప్టెంబరు 2 : తీవ్ర వాయుగుండం ప్రభావంతో అర్థవీడు మండలం పెద్దకందుకూరు-సంకరాపురం గ్రామాలకు వెళ్లే తారురోడ్డు పూర్తిగా కోతకు గురైంది. దీంతో ఈ గ్రామాలకు వాహనాలు వెళ్లే మార్గం లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నల్లమల అడవుల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా జంపలేరువాగు శని, ఆదివారాలు ఉధృతంగా ప్రవహించింది. కాగా పెద్దకందుకూరు సమీపంలో జంపలేరువాగుపై గతంలో కల్వర్టు నిర్మించారు, దానిపై తారురోడ్డు కూడా నిర్మించారు. వాగు ఉధృతికి తారురోడ్డు మొత్తం ఇరువైపులా భారీగా కోతకు గురైంది. రోడ్డు మరమత్తులు చేపట్టే వరకు వాహనాలు వెళ్లకుండా నిలిపేశారు.

**అరటితోటలకు నష్టం**

మూడురోజులుగా కురిసిన వర్షాలకు తోడు సోమవారం తెల్లవారుజామున బలమైన ఈదురు గాలులకు కంభం చెరువుకట్ట ఆయకట్టు పరిధిలో 10 ఎకరాలకు పైగా అరటిచెట్లు గెలలతో సహా నేలకొరిగాయి. దీంతో సుమారు 20లక్షల మేర నష్టం జరిగినట్లు బాధిత రైతులు వజ్రా రవి, నంద్యాల నాగరాజు తెలిపారు. కంభం, చిన్నకంభం, పోరుమామిళ్లపల్లి తదితర గ్రామాల రైతులు సుమారు 200 ఎకరాలకు పైగా అరటితోటలు సాగు చేస్తున్నారు. చెట్లు బాగా పెరిగి గెలలు కోతకు వస్తున్న సమయంలో తుఫాన్ ప్రభావంతో సోమవారం తెల్లవారుజామున వీచిన బలమైన ఈదురు గాలులకు అక్కడక్క తోటలు దెబ్బతిన్నాయి.

## చిన్నకండ్లేరు చెరువుకట్టను పటిష్టం చేస్తాం: ఎస్‌ఈ


చెరువు కట్టను పరిశీలిస్తున్న ఎస్‌ఈ

పుల్లలచెరువు, సెప్టెంబరు 2 : మూడు రోజులుగా కురుసిన వర్షాలకు పుల్లలచెరువు చిన్న కండ్లేరు చెరువుకు భారీగా నీరు వస్తోంది. దీంతో ముందస్తు చర్యల్లో భాగంగా ఇరిగేషన్ ఎస్‌ఈ అబూతహలీం చిన్న కండ్లేరు చెరువును సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నకండ్లేరు చెరువును ఇరిగేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. గతంలో చెరువుకట్ట లీకేజైనప్పుడు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారని అన్నారు.ప్రస్తుతం చెరువుకు భారీగా నీరు చేరుతుండడంతో కట్టకు లీకేజీలు కాకుండా ఇసుక బస్తాలతో సిద్ధంగా ఉంచుతామని అన్నారు. లీకేజీని అడ్డుకట్ట వేసేందుకు శాశ్వతంగా అవసరమైన ప్రాతిపాదనలు చేసి ఉన్నాతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నా రు. రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఎలుకలు కన్నాలు పెట్టడంతో కట్ట బలహీనంగా ఉందని అన్నారు. రెండేళ్ల క్రితం తూము వద్ద భారీ రంధ్రం పడి నీరు వృధాగా పోయిం దని అన్నారు. అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అయితే అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి కొంత మేర నీటీ లీకేజీని అరికట్టారన్నారు. చెరువుకు భారీగా నీరు వస్తున్నందున కట్టపై లీకేజీలు ఏర్పాడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ఆయన వెంట, ఇరిగేషన్ డీఈ మురళీమోహన్, ఏఈలు సుధాకర్, లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు కొలుకలూరి కుమార్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## ఉధృతంగా సగిలేరు


చప్టాపై పారుతున్న నీటిని పరిశీలిస్తున్న అధికారులు

గిద్దలూరు, సెప్టెంబరు 2 : నల్లమల అటవీ ప్రాంతంలో భారీ వర్షాలు కురవడంతో రెండు రోజులుగా సగిలేరువాగులో నీటిప్రవాహం పెరిగింది. పట్టణ శివార్లలోని కొండపేట జగనన్న లే-అవుట్ కాలనీలో నివాసం ఉండే ప్రజలు సగిలేరువాగుపై నిర్మించిన లోలెవెల్ చప్టాపై వెళ్ళాల్సి ఉంది. ఈ చప్టాపై స్వల్పంగా నీరు ప్రవహిస్తుండడంతో మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు, సిబ్బంది ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ చప్టా వద్ద నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. చప్టాపై పెద్దస్థాయిలో నీరు పారితే ప్రజలు అటూ ఇటూ తిరగవద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే సగిలేరులో సరదాగా ఈతకు వెళ్లే పిల్లల పట్ల కూడా తల్లిదండ్రులు అప్రమత్తం చేయాలని, ఈతలకు ఎవరు వెళ్ళవద్దని సూచించారు. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఈ చప్టా వద్దే కాకుండా సగిలేరు పరివాహక ప్రాంతాలలో పర్యవేక్షిస్తూ ఉంటారన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు నీటిజోలికి వెళ్లవద్దని పేర్కొన్నారు.

## వేగినాటి కోటయ్య ఆశయాలను కొనసాగిద్దాం

● అభివృద్ధి ప్రధాత వేగినాటి కోటయ్య
● సంస్మరణ సభలో కొనియాడినా వక్తలు


కోటయ్య విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎరిక్షన్‌బాబు

ఎర్రగొండపాలెం(పుల్లలచెరువు), సెప్టెంబరు 2: ఎర్రగొండపాలెం తాలూక మాజీ అధ్యక్షుడు దివంగత వేగినాటి కోటయ్య ఆశాయాలకు అనుగుణంగా పనిచేద్దామని వై.పాలెం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. సోమవారం ఎర్రగొండపాలెం పట్టణంలోని స్వర్గీయ ఎర్రగొండపాలెం తాలుకా అధ్యక్షులు వేగినాటి కోటయ్య వర్ధింతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రగొండపాలెం అభివృద్ధి ప్రధాత వేగినాటి కోటయ్య అని కొనియాడారు. ఎర్రగొండపాలెం అభివృద్ధిపై నేటికీ ఆయన ముద్ర ఉందన్నారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం న్విహించారు.

**నందమూరి హరికృష్ణకి నివాళులు**

అనంతరం దివంగత సినీనటుడు, టీడీపీ నాయకులు నందమూరి హరికృష్ణ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకల్లోనూ పాల్గొన్నారు. కార్యక్రమాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు చేకూరి సుబ్బయ్య, వేగినాటి కోటయ్య తనయుడు వేగినాటి శ్రీను, టీడీపీ నాయకులు కాకర్ల కోటయ్యమంత్రునాయక్, రెంటపల్లి సుబ్బారెడ్డి, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, వలి, చెవుల అంజయ్య, ఇస్మాయిల్, వెంకటకోటయ్య, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, వేగినాటి కోటయ్య అభిమానులు పాల్గొన్నారు.

## జనసేనలో గ్రూపుల గొడవలు

● అధినేత జన్మదిన వేడుకల్లో బహిర్గతం
● పోటాపోటీ కార్యక్రమాలతో ఇబ్బందిపడ్డ టీడీపీ నేతలు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీలో విభేదాలు బహిర్గతమయ్యాయి. అంతర్గతంగా ఉన్న వర్గపోరు బహిర్గతమైంది. సాక్షాత్తూ ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల్లోనే ఇవి వెలుగుచూడటం విశేషం. దీంతో వేడుకలకు హాజరైన టీడీపీ ప్రజాప్రతినిధులు, నేతలు ఇబ్బందిపడాల్సిన పరిస్థితి ఎదురైంది. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న రియాజ్ అనుకూల, వ్యతిరేక నేతలు ఒంగోలులో బహిరంగంగా పోటీపడ్డారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న ఆమంచి స్వాములు సొంత నియోజకవర్గమైన చీరాలలో జనసేన నేతలు మూడు గ్రూపులుగా విడిపోయింది. మార్కాపురం, పొదిలి ప్రాంతాలలో ఇదే తంతు సాగింది. జనసేనలో ఆరంభం నుంచి ఉన్నవారు ఒకవైపు, మధ్యలో వచ్చిన వారు ఇంకోవైపు ఇటీవల చేరిన వారు మరోవైపుగా నాయకులు విడిపోయి కార్యక్రమాలు చేయటం విశేషం. ఒంగోలులో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రియాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలకు ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తోపాటు అధికార పార్టీ ముఖ్యులంతా హాజరయ్యారు. మరోవైపు జనసేన ప్రచార కమిటీ జిల్లా కోఆర్డినేటర్ జడ బాలనాగేందర్ ఆధ్వర్యంలో కాపు కళ్యాణ మండపంలో కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ, ఎమ్మెల్యేలను కూడా అయన ఆహ్వానించారు. అయితే గ్రూపుల మధ్య నెలకొన్న పోటీతో అన్ని కార్యక్రమాలకు వెళ్లాలా? వద్దా? అన్న అంశంపై టీడీపీ నేతలు ఇబ్బందులు పడ్డారు. చివరికి మాగుంట, దామచర్లలు రియాజ్ కార్యక్రమాలకు హాజరై బాలనాగేంద్ర కార్యక్రమాలకు వారి తరపున మేయరు, కార్పొరేటర్లను పంపారు.

**మార్కాపురంలో..**

మార్కాపురంలో జనసేన నాయకులు రెండు గ్రూపులుగా విడిపోయి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో ఒకవైపు కార్యక్రమాలు జరగ్గా ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాధిక్ ఆధ్వర్యంలో మరోవైపు కార్యక్రమాలు నిర్వహించారు. టీడీపీకి చెందిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి తెలివిగా రెండు కార్యక్రమాలకు హాజరయ్యారు. అయితే ఇదే నియోజకవర్గంలోని పొదిలిలో మూడు గ్రూపులుగా నాయకులు మూడు వేర్వేరు కార్యక్రమాలు చేయడం విశేషం. జనసేనలో ఆరంభం నుంచి ఉన్న సీనియర్ నాయకులు, లీగల్‌సెల్ అధ్యక్షుడు వరికూటి నాగరాజు ఆధ్వర్యంలో ఒకవైపు కార్యక్రమాలు జరిగాయి. పొదిలి పట్టణ నాయకుడు జహీర్ ఆధ్వర్యంలో మరోవైపు కార్యక్రమాలు జరిగాయి. నిన్నమొన్నటి వరకు వైసీపీలో ఉండి భూవివాదాల్లో చిక్కుకున్న శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మరో కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాశీనాథ్ మాత్రం శ్రావణి వెంకటేశ్వర్లు కార్యక్రమానికి మాత్రమే హాజరయ్యారు.

**చీరాలలో :** చీరాలలోనూ, నాయకులు మూడు గ్రూపులుగా నాయకులు వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు ఆధ్వర్యంలో కొన్ని కార్యక్రమాలు జరిగాయి. ఆ పార్టీ రీజనల్ ప్రోగ్రామ్ కమిటీ కన్వీనర్ అనిల్ ఆధ్వర్యంలో మరికొన్ని కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఇద్దరు నాయకులతో సంబంధం లేకుండా ఆరంభం నుంచి జనసేనలో ఉన్న వారు ప్రత్యేకంగా వేడుకలు నిర్వహించారు.

## అవీ..ఇవీ..

### తహసీల్దార్‌ను కలసిన టీడీపీ నాయకులు


తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీడీపీ నాయకులు

కొమరోలు, సెప్టెంబరు 2 : తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన భాగ్యలక్ష్మిని టీడీపీ మండల అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బిజ్జాల తిరుమలరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రైతులకు, విద్యార్థులకు అందించాల్సిన రెవెన్యూ సేవలు సత్వరమే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ భూముల ఆన్‌లైన్ నమోదు, సర్వేపనులు వేగవంతం చేసి సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. దీనిపై తహసీల్దార్ భాగ్యలక్ష్మి స్పందిస్తూ, ప్రజలకు ప్రభుత్వం నుంచే వచ్చే ప్రతి లబ్ధిని అందించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బిజ్జం వెంకట్రామిరెడ్డి, కాంట్రాక్టర్ వి కృష్ణమోహన్‌రెడ్డి, అనపా వీరశేఖర్, బి.బాలిరెడ్డి, పి. భూపాల్, ఎం. యల్లారెడ్డి, పుల్లయ్య, యల్లానాయుడు, లాయర్ విజయకుమార్‌రెడ్డి, శివకోటి, వెంకటరెడ్డి, నారాయణ, జ్యోతిరెడ్డి, భాస్కర్‌రాజు, వెంకంరాజు పాల్గొన్నారు.

### ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు


శ్రీకృష్ణుని గ్రామోత్సవం

కొమరోలు, సెప్టెంబరు 2 : త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూజ్ఞాన వేదిక, కొమరోలువారి ఆధ్వర్యంలో సోమవారం కృష్ణాష్టమి ముగింపు వేడుకలను స్థానిక చెక్‌పోస్టు సమీపంలోని ప్రశాంతిస్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ప్రశాంతి స్కూల్‌లో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుని ప్రతిమకు ఎనిమిది రోజుల పాటు పూజలు చేశారు. అనంతరం సోమవారం గ్రామంలోని చెక్‌పోస్టు నుంచి బస్టాండు వరకు గ్రామోత్సవం నిర్వహించారు. ఈ గ్రామోత్సవాన్ని భక్తులు కృష్ణుని వేషదారణ, గోపికల వేషదారణలతో డప్పువాయిద్యాల మధ్య ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కే వెంకటేశ్వర్లు, పి.సుబ్బరాయుడు, రత్నమ్మ, గిద్దలూరు రమేష్, కంభం నర్రాశ్రీనివాస్, టి.అజాద్, దొనకొండ ఏడుకొండలు, కమిటీ సభ్యులు శ్రీవిద్యా, తరుణ్‌లు పాల్గొన్నారు.

### పత్తిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

● ఏవో జవహర్‌లాల్‌నాయక్


పత్తి పంటను పరిశీలిస్తున్న ఏవో

పెద్ద దోర్నాల, సెప్టెంబరు 2: పత్తిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవ సాయాధికారి జవహర్‌లాల్ నాయక్ అన్నారు. మండలంలోని చిలకచెర్ల, కొత్తూరు గ్రామాల్లో సాగు చేసిన పత్తిపంటను ఏవో జవహర్‌లాల్ నాయక్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు పంట దెబ్బ తినకుండా ఉండేందుకు నిల్వ ఉన్న నీటిని తొలగించాలన్నారు. అనంతరం ఎకరాకు 20 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఎరువులు వేయాలన్నారు. సాగు చేసిన పంటలను ఈ-క్రాప్ నమోదు చేయాలని సూచించారు.

### రైతులు పంట నమోదు తప్పనిసరి

బేస్తవారపేట, సెప్టెంబరు 2 : రైతులు సాగుచేసిన పంటను తప్పనిసరిగా, ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని వ్యవసాయాధికారి జె.మేర్సీ తెలిపారు. సోమవారం మండలంలోని ఎంపీ చెరువు, బసినేపల్లె గ్రామాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగుచేసిన రైతులు వారికి సంబంధించిన సేవకేంద్రాల పరిధిలోని సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేయించుకోవావాలన్నారు. తద్వారా ప్రభుత్వం నుండి రానున్న రాయితీ, మద్దతు ధర, పంట నష్టపరిహారం పంటనమోదు చేసిన రైతులకు మాత్రమే వస్తోందన్నారు.

### వైద్యశాలకు వెళ్లే వీధిలో చిమ్మచీకటి

గిద్దలూరు, సెప్టెంబరు 2 : పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లే వీధిలో తరచూ వీధిదీపాలు వెలుగడం లేదు. దీంతో అటు ఆసుపత్రికి, పక్కనే పీఆర్ కాలనీకి వెళ్లే వారు రాత్రులు చిమ్మచీకటిలో ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు ఈ రోడ్డులో రాత్రివేళల్లో వీధిదీపాలు అంతరాయం లేకుండా వెలిగేలా చూడాలని బీజేపీ అసెంబ్లీ కోకన్వీనర్ జి.రాముడు విజ్ఞప్తి చేశారు.

### పంటల సస్యరక్షణపై రైతులకు అవగాహన


రైతులకు సూచనలిస్తున్న అధికారులు

మార్కాపురం రూరల్, సెప్టెంబరు 2: ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు సాగు చేస్తున్న పంటల సస్యరక్షణపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ఆదివారం క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారీ వర్షాలలకు నీటిలో మునిగిన పత్తి, మిరప, కూరగాయల వంటి పైర్లలో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నేలకు వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు చుట్టూ మట్టి ఎగదోయాలని చెప్పారు. మిరిప మొక్కలు ఉరకలెత్తి తలలు వాల్చినట్లయితే 10 గ్రాముల యూరియా లీటర్ నీటికి కలిపి వారంలో రెండుసార్లు పిచికారి చేయాలని సూచించారు. మిరపలో బ్యాక్టీరియా ఆకుపచ్చ కానోపేరా వంటి తెగులు ఆశించే అవకాశం ఉన్నదని వాటిని 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరడ్ పది లీటర్ల నీటికి ఒక గ్రాము స్ట్రిప్టోమైసిన్ పిచికారి చేయాలని సూచించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో తిప్పాయపాలెం, చింతగుంట, భూపతిపల్లి, గ్రామాల రైతు సేవ కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### ఆర్యవైశ్యులకు అండగా ఉంటా : అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, సెప్టెంబరు 2 : ఆర్యవైశ్యులకు, వ్యాపారులకు టీడీపీ ఎప్పుడూ అండగానే ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన కమిటీ నూతన కార్యవర్గ ఎన్నికలలో అధ్యక్షునిగా విజయం సాధించిన వాడకట్టు రంగసత్యనారాయణ, సహచర ఆర్యవైశ్య నాయకులతో కలిసి ఎమ్మెల్యే అశోక్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ తొలినుంచి ఆర్యవైశ్యులు, వ్యాపారులను గాని తాను కుటుంబసభ్యులుగా భావిస్తానన్నారు. వారికి ఏ కష్టం వచ్చినా తాను ముందుండి ఆదుకుంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జిలకర సత్యం, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు దమ్మాల జనార్దన్, కుసుమ హరనాథ మందిరం అధ్యక్షులు నటుకుల శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పరుచూరి నాగేశ్వరరావు, వాడకట్టు రామాంజనేయులు, ఆరవీటి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

### పమిడి వెంకటేశ్వర్లుకు ఘన నివాళి

కొనకనమిట్ల, సెప్టెంబరు 2 : టీడీపీ సీనియర్ నాయకుడు పమిడి వెంకటేశ్వర్లు(78) పొదిలి పట్టణంలోని ఆయన స్వగృహంలో గుండెపోటుతో సోమవారం ఉదయం మృతిచెందారు. మృతుడు పమిడి వెంకటేశ్వర్లు స్వగ్రామం కొనకనమిట్ల మండలం చినమనగుండం గ్రామం. కాగా మృతదేహాన్ని స్వగ్రామం చినమనగుండం తరలించారు. పమిడి మరణవార్త తెలుసుకున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి పమిడికి నివాళులు అర్పించారు. ఆయన వెంట పలువురు నేతలు పాల్గొన్నారు.

# రేషన్.. పరేషాన్...!

- తాళ్లూరు మండలంలో కొలిక్కిరాని డీలర్ల నియామకం
- రెవెన్యూ ఉద్యోగుల పేరున షాపుల నిర్వహణ
- డీలర్లు రాజీనామాలు సమర్పించినా కొత్త వారి నియామకంలో జాప్యం
- మూడు నెలలుగా అవస్థలుపడుతున్న ఉద్యోగులు
- బదిలీల కాలం కావడంతో మరింత ఇబ్బందులు

తాళ్లూరు, సెప్టెంబరు 2 : మండలంలో రేషన్ వ్యవస్థ నిర్వహణకు చిక్కులు ఎదురవుతున్నాయి. రాజీనామా చేసిన డీలర్ల స్థానంలో కొత్తవారిని నియమించకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ అస్తవ్యస్త విధానంతో అటు ప్రజలు, ఇటు ఉద్యోగులు సతమతమవుతున్నారు.

మండలంలో మొత్తం 32 రేషన్ షాపులు ఉండగా, అందులో 13 మంది డీలర్లు రాజీనామాలు చేశారు. వారు రాజీనామాలు సమర్పించి ఇంచుమించు మూడు నెలలు దాటుతున్నా కొత్త వారి నియామకం ఓ కొలిక్కిరాలేదు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొందరు డీలర్లు తమ రాజీనామాలను అధికారులకు సమర్పించారు. ఆ వెంటనే అధికారులు ఆ గ్రామ వీఆర్వో, వీఆర్ఏల పేర్ల మీదకు రేషన్ షాపులను మార్చారు. మూడునెలలుగా రేషన్‌షాపులు రెవెన్యూ ఉద్యోగుల పేర్ల మీదే కొనసాగుతున్నాయి. రాజీనామాలు చేసిన డీలర్ల స్థానంలో కొత్తవారిని నియమించాలని తహసీల్దార్ కార్యాలయంలో దాదాపు మూడు నెలల క్రితం దరఖాస్తులను అందజేశారు. వారి రాజీనామాలను ఆమోదించిన తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది నూతన డీలర్ల నియామకం కోసం చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. దీంతో 13 రేషన్ షాపులు ఆగ్రామాలకు చెందిన రెవెన్యూ ఉద్యోగుల పేరున కొనసాగుతుండటంతో రేషన్ పంపిణీ కష్టతరంగా ఉంది.

**అటు ఉద్యోగ బాధ్యతలు, ఇటు పంపిణీ పర్యవేక్షణ**

రెవెన్యూ ఉద్యోగులకు డీలర్ల షాపులను అదనంగా అప్పగించటంతో నిత్యం రైతులకు, ప్రజలకు సర్వీస్ చేయటం కష్టంగా ఉంది. గ్రామాల్లో తాత్కాలికంగా రేషన్ షాపులను నిర్వహిస్తున్న డీలర్లు రేషన్ పంపిణీ కోసం పంపిణీ మిషన్‌లో రెవెన్యూ ఉద్యోగుల వేలి ముద్ర తీసుకోవాల్సి ఉంది. దీంతో రెవెన్యూ ఉద్యోగులు కార్యాలయాలను విడిచి రేషన్‌షాపుల వద్దకు వెళ్లాల్సి ఉంది. రేషన్ పంపిణీ జరుగుతున్న సమయంలో సర్వర్ సేవలు అకస్మాత్తుగా నిలిచిపోతే మళ్లీ రెవెన్యూ ఉద్యోగి ఆ డీలర్ షాపు వద్దకు పరుగుతీయాల్సి వస్తుంది. ఇదిలా వుండగా షాపులోని రేషన్ పక్కదారిపడితే ఉన్నతాధికారులు తమల్ని బాధ్యులను చేస్తారని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం రెవెన్యూ ఉద్యోగులు బదిలీల కోసం ప్రయత్నాలు చేస్తూ అందుబాటులో ఉండటం లేదు. దీంతోషాపు నిర్వహించేందుకు కష్టంగా ఉంది. రెవెన్యూ అధికారులు కూడా డీలర్ల నియామకంలో మూడు నెలలుగా పట్టించుకోపోవటంలోని అంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రేషన్ డీలర్ల నియామకాన్ని వేగవంతం చేసి కార్డుదారులకు కష్టాలు లేకుండా చూడాలని కోరుతున్నారు.



రేషన్ పంపిణీ చేసే వాహనం

## వాగు భూమిని ఆక్రమణల నుంచి కాపాడండి

**గంగపాలెం గ్రామస్థుల విన్నపం**



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

తాళ్లూరు, సెప్టెంబరు 2 : మండలంలోని వెలుగువారిపాలెం పంచాయతీ గంగపాలెంలో ఆక్రమణకు గురైన వాగు పోరంబోకు భూములను కాపాడాలని ఆ గ్రామస్థులు తహసీల్దార్ పి.శింగయ్యకు సోమవారం విన్నవించారు. సర్వే నంబరు 681, 682లలో వాగు పోరంబోకు భూములను కబ్జా చేశారని, ఆ స్థలంలో పూర్వం నుంచి దిబ్బలను వేసుకుని వాడుకుంటున్న వారిపట్ల దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. సయ్యద్ మౌలాలి, సయ్యద్ సుభాన్, నాగూర్ మీరావళిలు ఆక్రమణకు సూత్రధారులని ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ విచారణ చేయించి, ప్రభుత్వ భూమిలో వేసిన బోర్డులను తొలగించిన వారిపై చట్ట పర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బోర్డులు తొలగించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని వీఆర్వో ఎం.రమణారెడ్డికి సూచించారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామానికి చెందిన ఇమామ్, పలువురు మహిళలు ఉన్నారు.

## 'అన్యాక్రాంతమైన భూములపై ఉద్యమిస్తాం'

పీసీపల్లి, సెప్టెంబరు 2 : అన్యాక్రాంతమైన భూములు దళితులకు దక్కేవరకు ఉద్యమిస్తామని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు చెప్పారు. మండలంలోని కోదండరామపురం, మెట్లవారిపాలెం గ్రామాల్లోని దళితులకు చెందిన అన్యాక్రాంతమయ్యాయని చెప్తున్న భూములను సోమవారం ఆయన సందర్శించారు

## పొలంలో నీరు నిలవకుండా చూడాలి

దొనకొండ, సెప్టెంబరు 2 : మండలంలో కురిసిన వర్షం వలన సాగు చేసిన పంటలకు నష్టంలేదని, రైతులు పొలాల్లో నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి లక్ష్మీనారాయణ చెప్పారు. మండలంలోని పోలేపల్లిలో పొలాలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ఆంజనేయులు, ఈశ్వర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.2తాళ్లూరు5 పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న దర్శి సీఐ రామారావు

## ప్రజలకు జవాబుదారీగా ఉండాలి : సీఐ



మాట్లాడుతున్న సీఐ రామారావు

తాళ్లూరు, సెప్టెంబరు 2 : ఫ్రెండ్లీ పోలీసులుగా ప్రజలకు జవాబుదారీగా ఉండాలని దర్శి సీఐ రామారావు చెప్పారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆయన సోమవారం సాయంత్రం సందర్శించారు. సిబ్బందితో మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం స్టేషన్‌కు వచ్చేవారి పట్ల స్నేహభావంతో ఉండాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించాలని చెప్పారు. ఫిర్యాదుల పట్ల తక్షణ చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిపై వేగవంతంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖకు గుర్తింపు వచ్చేలా సిబ్బందివిధులు నిర్వహించాలన్నారు. రికార్డులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎస్సై ఎస్.మల్లిఖార్జునరావు, ఏఎస్సై మోహన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు 5 వేల ప్యాకెట్ల భోజనం



భోజనం ప్యాకెట్లు సిద్ధం చేస్తున్న తహసీల్దార్ శ్రావణ్ కుమార్

దర్శి, సెప్టెంబరు 2 : తుఫాన్ బాధితులకు దర్శి తహసీల్దార్ ఎం శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో 5వేల భోజనం ప్యాకెట్లు విజయవాడకు సోమవారం తరలించారు. తుఫాన్ వల్ల కృష్ణా జిల్లా జలమయమైనవిషయం తెలిసిందే. ఈకార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ దేవప్రసాద్, వీఆర్‌వోలు మురళి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల వల్ల పంటలకు ఎంతో మేలు

తాళ్లూరు, సెప్టెంబరు 2 : ప్రస్తుతం కురిసిన వర్షాల వల్ల పంటలకు ఎంతో మేలు చేకూరుతుందని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు చెప్పారు. కొత్తపాలెం, తాళ్లూరు, విఠలాపురం, శివరాంపురం గ్రామాల్లో వేసిన వరి పంటను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అధిక వర్షపాతం నమోదైందన్నారు. వాతావరణం మారినందున అన్ని రకాలపంటల పెరుగుదలకు, పంటసాగుకు అనుకూల వాతావరణం ఉందని చెప్పారు. మండల వ్యవసాయాధికారి బి.ప్రసాద్‌రావు, దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ రమేష్, డాక్టర్ శివ, వీపీఏలు నాగరాజునాయక్, అశోక్, వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన జేడీఏ



పంటలను పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

ముండ్లమూరు, సెప్టెంబరు 2 : మండలంలో వర్షంకు దెబ్బతిన్న సజ్జ, కంది పైర్లను జిల్లా వ్యవసాయ అధికారి వీ శ్రీనివాసరావు సోమవారం పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు అధైర్య పడాల్సిన పని లేదని, పంట నష్టం వివరాలను వీఏఏలు సర్వే చేస్తున్నారని, నివేదికలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నివేదికలు వచ్చిన వెంటనే నష్ట పరిహారం నమోదు చేయటం జరుగుతుందన్నారు. కంది, మొక్క జొన్న తదితర పైర్లలో నీరు నిలబడ కుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కంది ఉర కేయకుండా ఉండేందుకు ఐదు కేజీల యూరియా చల్లాలని జేడీఏ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి ఫరూక్, విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన సముద్రపు వానపాములు

**ఫారెస్టు అధికారులకు అప్పగింత**



ప్యాకింగ్ చేసిన వానపాములు

ఉలవపాడు, సెప్టెంబరు 2 : రొయ్యల ఉత్పత్తి కేంద్రాల్లో ఉపయోగించే వానపాములు, సముద్రపు ఎర్రల(బ్లడ్ వార్మ్స్)ను అక్రమంగా తరలిస్తుండగా సోమవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు.ఎస్సై అంకమ్మ కథనం మేరకు... సూళ్లూరుపేట నుంచి ఒంగోలుకు 30 కిలోల వానపాములను కారులో తరలిస్తుండగా ఉలవపాడు జాతీయ రహదారిపై తనిఖీలు చేస్తుండగా పట్టుపడినట్లు తెలిపారు. వీటిని రొయ్యల 'హేచరీ'ల్లో ఫీడింగ్ కోసం వాడతారని, పట్టుబడిన వాటి విలువ సుమారు రూ. 50,000 ఉంటుందని తెలిపారు. వీటిని సూళ్లూరుపేట ఫారెస్టు డివిజన్ రేంజర్ టీ నరసింహారావుకు అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు.

# పురాతన చరిత్ర ఆనవాళ్లు నరికివేత

**కృష్ణదేవరాయులు కాలంలోని మర్రి చెట్టుగా గుర్తింపు**

**సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

కనిగిరి, సెప్టెంబరు 2 : మూడొందల ఏళ్ల చరిత్రను సొంతం చేసుకున్న భారీ మర్రి చెట్టు కొమ్మలను కొందరు నరికివేశారు. ఈ ఉదంతం సోమవారం కనిగిరి పట్టణ పరిధిలో తీవ్ర చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే... పట్టణంలోని దొరువు వద్ద మూడు శతాబ్దాల చరిత్ర కలిగిన భారీ మర్రిచెట్టు ఉంది. శతాబ్దాల కాలంగా ఆ ప్రాంతంలో వేళ్లానుకుని ఎగబాకుతూ, కొమ్మలతో విస్తరించి ఎంతో మందికి నీడనిస్తుంది. కృష్ణదేవరాయల నాటి ఆనవాళ్లకు గుర్తుగా ఈ భారీ మర్రిచెట్టు ఉందని స్థానికులు చెప్తుంటారు. ఎన్నో విపత్తులకు సైతం ఈ భారీ చెట్టు ఊడలతో నిలదొక్కుకుని సవాల్ విసిరింది. రాజుల కాలం నాటి వైభవాన్ని చెప్పుకోస్తే అప్పట్లో సైన్యాలు గుర్రాలు, ఏనుగులకు కూడా ఈ భారీ వృక్షం సేదతీర్చిందని చెప్తుంటారు. అలనాటి వైభవాలను చెరపేసే చర్యలకు అక్రమార్కులు పాల్పడుతున్నారు. కొండ ప్రాంత స్థలాలకు కూడా రిజిస్ట్రేషన్లు జరిగినట్లు చెబుతున్నారు భారీచెట్టు ఉన్న స్థలం ప్రభుత్వానిది, కొండ ప్రాంతానిది కాదంటూ కొంతమంది బుకాయిస్తున్నారు. ఆ భారీచెట్టు ఆనుకుని ఉన్న స్థలం రెండేళ్ల క్రితం కొనుగోలు చేశానంటూ ఓ వ్యక్తి ఆ స్థలంలోకి విస్తరించిన భారీ మర్రి చెట్టుకు ఉన్న పెద్ద మాను కొమ్మలను నరికివేశాడు. దీంతో సమాచాం అందుకున్న సీఐ ఖాజావలి, ఎస్‌త్యాగరాజు ఆచెట్టును పరిశీలించారు. కొమ్మలను నరుకుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అందుకు పురామాయించిన వ్యక్తిని కూడా పోలీసులు విచారిస్తున్నారు.



నరికిన వృక్షాన్ని పరిశీలిస్తున్న సీఐ ఖాజావలి, ఎస్ఐ త్యాగరాజు

## 'ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'



అధికారులతో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి అర్జున్ నాయక్

వెలిగండ్ల, సెప్టెంబరు 2 : గ్రామాల్లో మూడు రోజులులగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్ చెప్పారు. సోమవారం వెలిగండ్లలో మండల స్థాయి అధికారులతో శాఖల వారీగా సమీక్షించారు. అనంతరం వసతి గృహాలు, కస్తూర్బా గాంధీ పాఠశాలలను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యతను, రోజువారి మోను అమలు గురించి ఆరా తీశారు. వర్షాలు కురుస్తున్న సమయంలో విద్యార్థులు ఎటువంటి వ్యాధులకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రరావు, ఈవోఆర్డీ సుకుమార్, ఏపీవో నాయక్ అధికారులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు

పామూరు, సెప్టెంబరు 2 : ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పేద నాయీబ్రాహ్మణ విద్యార్థులు జిల్లా ప్రతిభా అవార్డుల ఉపకార వేతనానికి దరఖాస్తు చేసుకోవాలని నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సురేష్ చెప్పారు. స్థానిక మమ్మీడాడీ సెంటర్‌లో సోమవారం కరపత్రాలను ఆవిష్కరించారు. వివరాలకు 9573866863 నెంబర్‌లో సంప్రదించాలని సురేష్ చెప్పారు.

## 'మిట్టపాలెం'కు రూ.1.58 లక్షల ఆదాయం

సీఎస్‌పురం(పామూరు) సెప్టెంబరు 2 : సీఎస్‌పురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవాలయానికి ఆదివారం రూ.1,58,496 ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీగిరి రాజు నరసింహబాబు తెలిపారు. టికెట్ల అమ్మకం ద్వారా రూ.51,760, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ.25,480, అన్నదాన విరాళాల ద్వారా రూ.66,740, ఇతర విరాళాల ద్వారా రూ.14516 వచ్చాయి. మహాప్రకార నిర్మాణానికి నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం గువ్వాడి గ్రామానికి చెందిన గుంటుపల్లి చిననారాయణ, బాలమ్మ దంపతులు రూ.30116 విరాళం అందచేసినట్లు ఈవో తెలిపారు.

## అప్రమత్తంగా ఉండాలి

కనిగిరి, సెప్టెంబరు 2 : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ప్రియార్షనంద చెప్పారు. పట్టణంలోని టకారిపాలెంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గఫార్, గుడ్‌హెల్ప్ రమేష్ పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగాల కల్పనకు శిక్షణ సంస్థ ఏర్పాటు



మాట్లాడుతున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, సెప్టెంబరు 2 : నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనకు స్వంత నిధులతో శిక్షణా సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. దర్శిలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన హెచ్‌ఆర్‌టీవో సంస్థ సహకారంతో నియోజకవర్గంలో నిరుద్యోగులను గుర్తించి వారి నైపుణ్యత ఆధారంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఆ సంస్థ ఇప్పటి వరకు 1.79 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని చెప్పారు. కేంద్ర మానవవనరుల ఏఎంఎస్‌టీసీతో కలిసి ఆ సంస్థ ఐదు రాష్ట్రాల్లో జాబ్ మేళాలు నిర్వహిస్తోందన్నారు. అదేవిధంగా దర్శిలో పలు రాష్ట్రాలకు చెందిన కంపెనీలను రప్పించి జాబ్ మేళాలు ఏర్పాటు చేసి శిక్షణ పొందిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, హెచ్‌ఆర్‌టీవో సీఈవో హర్షవర్ధన్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు.

# నేటి తరాలకు డిప్యూటీ సీఎం పవన్ ఆదర్శం



కనిగిరిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర



దర్శి వేడుకల్లో లక్ష్మి, పాపారావు, పిచ్చియ్య తదితరులు

**ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి**

కనిగిరి, సెప్టెంబరు 2 : నేటి, భవిష్యత్తు తరాలకు జనసేనాని, డిప్యూటీ సీఎం ఎంతో ఆదర్శంగా నిలుస్తారని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి చెప్పారు. జనసేనాని పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక జనసేన కార్యాలయంలో సోమవారం రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. జనసేన ఇన్‌చార్జి వరికూటి నాగరాజు పాల్గొన్నారు.

**సీఎస్‌పురంలో...**

సీఎస్‌పురం(పామూరు) సెప్టెంబరు 2 : జనసేన నేత వరికూటి నాగరాజు ఆధ్వర్యంలో సీఎస్‌పురం లోని రాయల్ రెసిడెన్సీ వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నేతలు జానపాటి రాజ, సెంట్రల్ ఆంధ్రా కమిటీ సభ్యులు రమేష్, జిల్లా కార్యదర్శి రహీముల్లా పాల్గొన్నారు.

**పామూరులో...**

పామూరు, సెప్టెంబరు 2 : స్థానిక పద్మావతి అతిథి గృహంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. నెల్లూరు న్యూలైఫ్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది శిబిరంలో పాల్గొనగా, సుమారు 50 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బొల్లా నరసింహారావు, మాజీ సర్పంచ్ డీవీ మనోహర్, ఇర్రి కోటిరెడ్డి, ఫత్తుమస్తాన్, మెంటా నరసింహారావు, కేవీ రమణయ్య, దరిశి ఏడుకొండలు వెంగళశెట్టి బాబురావు, షేక్ సందాని బాష పాల్గొన్నారు. స్థానిక కేజీబీవీలో పూల మొక్కలను నాటారు.

**దర్శిలో...**

దర్శి, సెప్టెంబరు 2 : స్థానిక గడియారస్తంభం సెంటర్‌లో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు తదితరులు డిప్యూటీసీఎం పవన్ పుట్టినరోజు కేకు కట్ చేశారు. దర్శి-కురిచేడు రోడ్డులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వైస్ చైర్మన్ స్టీవెన్, వివిధ పార్టీల నేతలు దారం సుబ్బారావు, శోభారాణి, చేతరాజు కొండయ్య, తిరుమళ నర్సింహరావు, పసుపులేటి చిరంజీవి, తోటా రాయుడు, గోగు వెంకటేశ్వర్లు, వై వెంకటేశ్వర్లు, అచ్చనాల కోటి పాల్గొన్నారు. అదేవిధంగా దర్శి-కురిచేడు రోడ్డులో జనసేన నాయకుల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పాపారావు కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు సేఫ్టీకిట్లు పంపిణీ చేశారు. నాయకులు నారపుశెట్టి మధు, కుప్పాల పాపారావు, అచ్చనాల కోటి పాల్గొన్నారు.

**దొనకొండలో...**

దొనకొండ, సెప్టెంబరు 2 : డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి కుందుర్తి లక్ష్మణ్, నాయకులు కొత్తం రఘునాథరెడ్డి, పోతిపోగు చెన్నయ్య, అంకాల మల్లికార్జున(మల్లీ)పల్లి మణీందర్‌దేవ్‌ల ఆధ్వర్యంలో దొనకొండలోని టీడీపీ కార్యాలయం వద్ద టీడీపీ ఇన్‌చార్జి లక్ష్మీ, సాగర్ దంపతులు భారీ కేక్ కట్ చేశారు. అన్నదానం చేపట్టారు. అనంతరం కేజీబీవీ బాలికలకు నోట్‌బుక్స్ పెన్నులను పంపిణీ చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో దర్శి నగర పంచాయతీ చైర్మన్ పిచ్చయ్య నేతలు శివకోటేశ్వరరావు, మోడి వెంకటేశ్వర్లు, మన్నెం గాలెయ్య, దుగ్గెంపూడి చెంచయ్య, యరగొర్ల బసవయ్య, కొమ్మతోటి సుబ్బారావు, పత్తి వెంకటేశ్వర్లు, విప్పర్ల లక్ష్మీరావు, పెమ్మసాని లక్ష్మీనారాయణ, షేక్ తోహిద్ పాల్గొన్నారు.

**పీసీపల్లిలో...**

పీసీపల్లి, సెప్టెంబరు 2 : మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బండారు రాజు ఆధ్వర్యంలో పెదఅలవలపాడులో పవన్ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వి.నాగరాజుతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వేమూరి రామయ్య యలమందల రహీముల్లా, మాదాసు రమేష్, కొల్లా శ్రీరాములు, పువ్వాడి బ్రదర్స్ పాల్గొన్నారు.

**ముండ్లమూరులో...**

ముండ్లమూరు, సెప్టెంబరు 2 : డిప్యూటీ సీఎం పవన్ జన్మదిన వేడుకలను మండలంలోని పెదఉల్లగల్లు ఎస్సీ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ, ఆమె భర్త లలితసాగర్, జనసేన నేతలు రమేష్, వంశీ పాల్గొన్నారు. నేతలు కూరపాటి శ్రీనివాసరావు, పిచ్చిరెడ్డి, వరగాని పౌలు, కొక్కెర నాగరాజు, తోట రామారావు, నాగండ్ల రమణ, కిషోర్, చొక్కా శేషయ్య, గోపిశెట్టి నాగార్జున, బిజ్జం సుబ్బారెడ్డి, కొండవీటి సుబ్బారావు, మేదరమెట్ల వెంకటరావు, చింతల రాజారెడ్డి, పందుగుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

దర్శి, సెప్టెంబరు 2 : దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను దర్శిలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఎమ్మెల్యే డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి దర్శిలోని వైఎస్ఆర్ విగ్రహాలకు నివాళులర్పించారు. రాజంపల్లిలో అన్నదానం చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

**దొనకొండలో...**

దొనకొండ, సెప్టెంబరు 2 : దొనకొండలో వైసీపీ నేత కాకర్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూనె వెంకటరెడ్డి, గొంగటి పోలిరెడ్డి, ఎగ్గోని కృష్ణారెడ్డి, రమణయ్య, బత్తుల వెంకట సుబ్బయ్య, ఇండ్లా శ్రీనివాసులు పాల్గొన్నారు.

**పామూరులో...**

పామూరు, సెప్టెంబరు 2 : పామూరులో నిర్వహించిన వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు చప్పిడి సుబ్బయ్య, నేతలు కే రామిరెడ్డి, సాయికిరణ్, షేక్ ఖాజానాయబ్ రసూల్, చాంద్‌బాష, అంబటి కొండారెడ్డి, గట్ల భాస్కరరెడ్డి, షేక్ గయాజ్, సత్యంరెడ్డి, చెనికల శ్రీను, జక్కు శ్రీనివాసరెడ్డి, సూరిపోగు మాల్యాద్రి, శ్రీరాం శ్రీను పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ, ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి

**తాళ్లూరులో...**

తాళ్లూరు, సెప్టెంబరు 2 : తాళ్లూరులో జరిగిన కార్యక్రమంలో వైసీపీ నేతలు తూము వెంకటసుబ్బారెడ్డి, జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, సర్పంచ్ చార్లెస్ సర్జన్ పాల్గొన్నారు.





కొల్లూరు : లంకల్లో మంచినీటి కోసం పడవ వద్దకు వరద నీటిలో వెళుతున్న యువకులు



కొల్లూరు: గాజుల్లంకలో నీట మునిగిన గృహాలు



భట్టిప్రోలు : వరద నీరు ముంచెత్తడంతో డాబాపైకి ఎక్కిన కుటుంబం

## లంక గ్రామాలన్నీ..

# జల దిగ్బంధం

### బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు గుప్పిటపట్టి..

- చుట్టూ చిమ్మచీకటి... పాములతో సహజీవనం
- వరద నీటిలోనే లంక గ్రామవాసులు
- జ్వరాలతో పడకేసి... మందులులేక దిక్కు తోచక
- సాయం అందించాలన్నా కష్టమైపోయింది..

**ఎటు చూసినా వరద నీరు. అంతా చిమ్మ చీకటి. అడుగు బయటకు పెట్టాలంటే భయం. పాములు, విష కీటకాలతోనే సహజీవనం. వీటన్నిటికీ తోడు వరదలకు ముందే గ్రామాలకు గ్రామాలు జ్వరాలతో మంచం పడితే, ఇప్పుడు వారికి వరద నీటిలో మందులు అందక, కొన్ని గ్రామాల్లో తాగటానికి గుక్కెడు నీరు దొరక్క, వారు పడుతున్న అవస్థలు వర్ణనాతీతమే. కృష్ణా నదీ వరద ముంపు లంక గ్రామాల్లో పరిస్థితి ఇదీ. రెండు రోజుల నుంచి వరద ముంచెత్తి, ఊళ్ళను చుట్టుముడితే అంతగా వరద ప్రభావం ఉండదని భరోసాతోఉన్న స్థానికులు చాలామంది పశువులను వదిలేసి, ఇళ్లనుంచి బయటకు రావటానికి ఇష్టపడలేదు. 2009 తర్వాత ఇంత భారీ స్థాయిలో కృష్ణా నదికి వరద వచ్చిందిలేదు. 2009లో తమ ఇళ్లు భద్రమని, మునగలేదు కనుక తమ ఇళ్లలోనే ఉండొచ్చని ధీమాగా ఉన్న వారంతా ఇప్పుడు భయపడిపోతున్నారు. ప్రకాశం బ్యారేజి నుంచి సోమవారం మద్యాహ్నం నుంచి కూడా 11.43 లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు వస్తూనే ఉంది. ఎగువ బ్యారేజీల నుంచి వరద నీరు తగ్గినా, మునేరు, పాలేరు, కీసర, బుడమేరు వాగులు ఇంకా పొంగి ప్రవహిస్తూనే ఉండటంతో అధికారులు కూడా ఒక అంచనా వేయలేకపోయారు. వరద ప్రవాహ వేగం కూడా అంచనాలేకపోవటం, అరవింద వారది దగ్గర చిన్నపాయ అడ్డుకట్ట తెగిపోవటంతో ఒకేసారి వరద నీరంతా ఊళ్లపై పడటంతో మరింత నష్టం ఏర్పడినట్టయింది. దీంతో వరద నీటి ప్రభావం సోమవారం భారీగా పెరగటంతో నీరు చేరని ఇల్లే లేదంటే అతిశయోక్తి కాదు.**

తెనాలి, బాపట్ల, రేపల్లె, కొల్లూరు, కొల్లిపర సెప్టెంబరు 2, (ఆంధ్రజ్యోతి): ప్రకాశం బ్యారేజి దిగువన తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల, కొల్లిపర, కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండలాల పరిధిలోని లంక గ్రామాలన్నీ జలదిగ్బంధంలోనే చిక్కుకుపోయాయి. అయితే ఈ ప్రాంతాలకు పగలు కొద్దిసేపు, రాత్రి కొంత సమయం విద్యుత్తు సరఫరా ఇస్తుండటం, కొన్ని గ్రామాలకయితే రెండు రోజుల నుంచి విద్యుత్తు లేకపోవటంతో అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు. రాత్రయితే చుట్టూ చీకటి కమ్మేసి ఉండటం, అంతా నీరు నిండిపోవటంతో పొలాలపై, పొదల్లో ఉన్న విష సర్పాలు, కీటకాలు ఇళ్లలోకి చేరిపోతున్నాయని వారు ప్రాణ భయంతో చెబుతున్నారు. నీటిలో వాటిని ఏమీ చేయలేకపోతున్నామని, వాటితో కలసి సహజీవనం చేయటం మినహా చేసేదేమీలేకుండా ఉందనేది బాధితుల ఆవేదన. కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం కనిగిరిలంక వాసులను నది మధ్య నుంచి కొల్లూరు మండల కేంద్రానికి తరలించేందుకు పడవపై ప్రయత్నం చేస్తే అది చెట్టుకు ఢీకొని పెద్ద ప్రమాదమే తప్పింది. దీంతో అధికారులు కూడా వారిని ఇంతటి ప్రవాహ వేగం ఉన్న తరుణంలో బయటకు తీసుకురావటం ఇబ్బందిగా మారటంతో ఆహార పొట్లాలను లంక గ్రామాలకే పంపుతున్నారు. అంతే



భట్టిప్రోలు : పెసర్లంకలో వరద నీటిలో కుటుంబం

అవన్నీ కొన్ని గ్రామాలకు, కొన్ని ఇళ్లకే అందుతున్నాయని, మిగిలినవారు ఆకలితోనే అలమటించాల్సి వస్తోందని వాపోతున్నారు. కొల్లిపర మండలం బొమ్మువానిపాలెం మొత్తం వరద ముంపులో చిక్కుకుపోయింది. అక్కడి నుంచి 50 మందికిపైగా స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అయితే లోపల ఉన్న లంకల నుంచి బయటకు తీసుకురావటానికి అధికారులు భయపడాల్సిన పరిస్థితి. ఇటు కొల్లూరు మండలం లోనూ కరకట్టకు దగ్గర్లోఉన్న పెసర్లంక, ఆవులవారిపాలెం, గాజుల్లంక, పోతార్లంక, జువ్వలపాలెం, కిష్కింధపాలెం, తిప్పలకట్ట, భట్టిప్రోలు మండలంలోని చింతమోటు, పెదలంక, పెసర్లంక, మరికొన్ని గ్రామాల వారినికూడా దరికి చేర్చలేని పరిస్థితి. వారికి అవసరమైన ఆహారం, తాగునీటి సరఫరాకే అధికారులు ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే ఆహార పొట్లాలు గ్రామాల్లో సచివాలయాల దగ్గర పెట్టేసి వెళ్లటం, కొన్ని పొట్లాలు ప్యాకింగ్ కూడా లేకుండా పంపటంతో తినటానికి పనికిరాకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆహార పొట్లాలు ఆలస్యం కావటం, పొట్లాలు సరిగాలేకపోవటంపై ఎమ్మెల్యే ఆనందబాబు అధికారులపై మండిపడ్డారు. మీకు కుదరదంటే కార్యకర్తలతో పంపుతానని, పనిచేయలేనివారు వెళ్లిపోవచ్చని సిబ్బందిని హెచ్చరించారు. అయితే వీటితోపాటు మందులు, వైద్య సిబ్బందిని కూడా గ్రామాలకు పంపగలిగితే బతుకుతామని, లేకుంటే వరద భయంతోపాటు, రోగాలతో చనిపోతామని వారు కన్నీరుమున్నీరవుతున్నారు.



భట్టిప్రోలు: వెల్లటూరు కరకట్ట వద్ద పడవల్లో లంక గ్రామాలకు నిత్యావసరాలను పంపిస్తున్న అధికారులు



రేపల్లె : మోర్తోటలోని ముక్తేశ్వరస్వామి ఆలయం చుట్టూ చేరిన వరదనీరు



కొల్లూరు : పల్లెపాలెం నుంచి గృహాలలోని వస్తువులను బోట్లు ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించుకుంటున్న ప్రజలు



కొల్లూరు : వరద ప్రభావిత ప్రాంతాలను మ్యాప్ ద్వారా మంత్రి గొట్టిపాటి, ఎంపీ తెన్నేటి, ఎమ్మెల్యే ఆనందబాబుకు వివరిస్తున్న కలెక్టర్



భట్టిప్రోలు: రావిఅనంతవరంలో నీటిలో మునిగిన శివాలయం



కొల్లూరు : పల్లెపాలెంలో నీట మునిగిన ఇళ్లు



కొల్లూరు : పెదపులివర్రు వద్ద కోతకు గురయ్యే ప్రదేశంలోని ఇసుక బస్తాలను పరిశీలిస్తున్న ఎస్పీ డూడీ



కొల్లూరు : అరవింద వారధిపై నుంచి ప్రవహిస్తున్న వరద నీరు

## గండ్ల భయంతో..

# ఉరుకులు పరుగులు


- ఏ క్షణంలోనయినా కరకట్ట తెగొచ్చు..
- రేపల్లె, పల్లెపాలెం వాసులు అప్రమత్తంగా ఉండండి : కలెక్టర్
- అధికారులను పరుగులు పెట్టించిన వరద నీరు
- కొన్నిచోట్ల కట్టపైనుంచి బయటకు పొంగిపొర్లుతూ...
- లీకులను అరికట్టేందుకు రోజంతా శ్రమిస్తూనే...
- మరోపక్క సముద్రపు అమావాస్య పోటు దెబ్బ

కృష్ణా నదికి వరద ప్రవాహం ఇప్పటి వరకు నదీతీరంలోని గ్రామాలనే భయపెడితే, కృష్ణా కుడి కరకట్ట వెలుపలఉన్న గ్రామాలవాసులనూ కంటిపై నిద్ర లేకుం డా వెన్నులో వణుకు పుట్టిస్తోంది. గత ఓలేరు గండి ఉగ్రరూపాన్ని చూసిన కృష్ణా తీరవాసులు ఇప్పుడు మరో గండి రూపంలో విపత్తు విరుచుకుపడుతుందన్న భయంతో వణికిపోతున్నారు. ప్రకాశం బ్యారేజి దిగువున కొల్లిపర మండలం వల్లభాపురం మొదలుకుని సముద్రం అంచునున్న రేపల్లె మండలం లంకెవానిదిబ్బ వరకు కరకట్ట వెంటున్న గ్రామాల వారికి కరకట్ట బలహీనత కంటిపై కునుకు లేకుండా చేస్తోంది. గతంలో ఓలేరు దగ్గర పడిన గండికి దగ్గర్లోనే మరో రెండు చోట్ల కరకట్ట పైనుంచి నీరు ప్రవహిస్తుండటం ప్రస్తుతం అందరినీ భయపెడుతున్న విషయం. కరకట్ట ఆధునికీకరణ పనులు ఇక్కడ జరగకపోవటంతో మనిషి వెళ్లటానికి కూడా వీలు లేని విధంగా కరకట్ట ముళ్ల చెట్లతో, కుంగిపోయి ఉంది.

దీంతో కృష్ణానదికి సోమవారం 11.43 లక్షల క్యూసెక్కుల వరద రావటంతో పెదపులివర్రు దగ్గర, పల్లెపాలెం దగ్గర కరకట్ట అంచులకు పైగా నీరు ప్రవహిస్తోంది. దీంతో అప్రమత్తమైన స్థానికులు ఎక్స్‌కవేటర్, ట్రాక్టర్లతో మట్టిని తీసుకొచ్చి అడ్డుగా పోయటం, ఇసుక మూటలు వేసేందుకు రోజంతా శ్రమిస్తూనే ఉన్నారు. అయినా వరద నీటి లీకేజిని మాత్రం ఆపలేకపోయారు. నీరు చిన్నపాటి జాలుగా కరకట్టకు బయటవైపున్న బ్యాంక్ కెనాల్‌లోకి జారిపోతూనేఉంది. అది ఎప్పుడైనా తెగిపోవచ్చని, గత ఓలేరు గండి తరహాలో నష్టం రేపల్లెకు ఎక్కువగా ఉండొచ్చంటూ జిల్లా కలెక్టర్ వెంకటమురళి హెచ్చరించటం, రేపల్లె పట్టణంపై, మరికొన్ని గ్రామాలపై ప్రభావం ఉంటుందన్న ఆలోచనతో వారిని ఖాళీ చేయించే పని మొదలుపెట్టారు. రేపల్లె పట్టణంలో వరద ముంపు ప్రభావం ఎక్కువగా ఉండే వార్డులను ఖాళీచేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశించారు. దీనికిముందే పల్లెపాలెం గ్రామస్తులను అక్కడి నుంచి ఖాళీ చేయించి, సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పెదపులివర్రు దగ్గర ప్రమాదవశాత్తు గండిపడితే గొరికపూడి, కోళ్లపాలెం, పల్లెపాలెం గ్రామాలకు కూడా ఇబ్బంది ఉంటుందన్న ఆలోచనతో వాళ్లను కూడా అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలిచ్చారు. దీనికిపైన పల్లెపాలెం గ్రామం దగ్గరా కరకట్టపై నుంచి నీరు పొంగి బయటకు ప్రవహిస్తోందని సమాచారం రావటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అక్కడా గండి పడకుండా ఆపే ప్రయత్నాలను కొనసాగిస్తూనే ఉన్నారు. ఇదిట్లా ఉంటే... అటు సముద్రం ఆనుకుని ఉన్న రేపల్లె మండలం లంకెవానిదిబ్బ గ్రామంపైనా గండ్ల ప్రభావం పడింది. రాజుకాల్వ-లంకెవానిదిబ్బ మధ్య కరకట్ట కేవలం నడక దారిగా మారిపోయిం ది. పక్కనే రొయ్యల చెరువులు ఉండటం, పోటు ప్రభావం కూడా ఉండటంతో కరకట్టకు పలుచోట్ల గండ్లు పడుతున్నాయంటూ ఆ గ్రామస్తులు అధికారులకు సమాచారం అందించారు. అయితే ఇక్కడ గండిపడితే గ్రామం సముద్రంతో ఏకమైపోయినట్టే. దీనిపైనా అధికారులు దృష్టిపెట్టారు.

### అమావాస్య ఘడియలతో పోటు ముప్పు

ప్రకాశం బ్యారేజి నుంచి దిగువకు వదులుతున్న వరద నీరు సోమవారం మద్యాహ్నం నుంచి 11.43 లక్షల క్యూసెక్కుల నుంచి 11.27 క్యూసెక్కులకు తగ్గింది. అటు పులిచింతల నుంచి కూడా నిన్నటి వరకు 6 లక్షల నుంచి 6.5 లక్షల వరకు వదిలిన వరద నీటి స్థాయిని సోమవారం 5.43 లక్షలకే తగ్గించారు. అటు మునేరు నుంచి కూడా 2.4 లక్షల క్యూసెక్కుల వరకు వచ్చిన వరద 44వేల క్యూసెక్కులకు తగ్గిపోయింది. కీసర నుంచి మాత్రమే 2 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి నీటి విడుదలలో వ్యత్యాసం కనిపించినా, దిగువన మాత్రం వరద ఉధృతి తగ్గటంలేదు. నీటి మట్టం పెరగకున్నా, ఒకేవిధంగా కొనసాగుతూ వస్తోంది. అయితే సోమవారం మద్యాహ్న నుంచి వరద తగ్గకపోగా, ఇంకా పెరుగుతుండటం ఒక సమస్యగా మారింది. దీనికి కారణం... సోమవారం అమావాస్య గడియలు ప్రవేశించటంతో సముద్రం పోటెత్తుతోందని అధికారులు చెబుతున్నారు. సోమవారం అర్ధరాత్రి వరకు పోటు గడియలు ఉంటాయని, పోటు ఉధృతంగా ఉంటే మరింత ముప్పు పెరుగుతుందనేది అధికారుల ఆందోళన. సాధారణంగానే పోటు సమయంలో సముద్రపు నీరు పెనుమూడి దాటుకుని ఓలేరు వరకు చొచ్చుకొస్తుంది. ఇదే పరిస్థితి కొనసాగితే ఏ రాత్రి సమయంలోనయినా గండిపడే పరిస్థితి ఉంటుందని స్థానికులూ ఆందోళన చెందుతున్నారు.



తాడేపల్లి: రైలు వంతెనలను తాకుతూ ప్రవహిస్తున్న వరద నీరు

### 13 లక్షల క్యూసెక్కులు వచ్చినా తట్టుకునేలా..

సోమవారం అనేకచోట్ల నుంచి వరుసగా కరకట్టకు గండ్లు పడుతున్నాయంటూ అధికారులకు ఫోన్ కాల్స్ రావటంతో అటూ ఇటూ పరుగులుపెట్టారు. గత ప్రభుత్వం కృష్ణా నదికి ఐదేళ్లలో పలుమార్లు వరద వచ్చినా, కరకట్ట భద్రత, దానిని పటిష్టపరచాలనే ఆలోచనకూడా చేయకపోవటంతో ఇప్పుడు దాని ప్రభావం తీర గ్రామాలపై పడుతోంది. సోమవారం ఉదయమే కొల్లిపర మండలం వల్లభాపురం, అత్తలూరివారిపాలెం దగ్గర కరకట్ట కోతపడిపోయిందని, ఇంకా అడుగుమేర నీరు పెరిగితే గండి పడిపోతుందంటూ స్థానికులనుంచి సమాచారం రావటంతో అధికారులు ఉరుకులు పరుగులమీద అక్కడికి చేరుకున్నారు. అదే సమాచారం తెలిసి రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. అప్పటికప్పుడు ఇసుక, ఎర్రమట్టి తెప్పించి, బస్తాలకెత్తించి కోతపడిన చోట రక్షణగా వేయించారు. పలుచోట్ల ఇదే పరిస్థితి ఉండటంతో వాటికి అడ్డుగా మూటలు వేయగలిగారు. దీంతో అక్కడ ప్రమాదం తాత్కాలికంగా తప్పింది. ఆ తర్వాత కొల్లూరు మండలం దోనేపూడి-కోటిపల్లి మధ్య కరకట్టకు గండిపడుతోందంటూ సమాచారం రావటంతో అప్పటికే కొల్లూరులో పర్యటిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యేలు ఆనందబాబు, నరేంద్రవర్మలు జిల్లా కలెక్టర్‌తో కలసి ఉండటంతో గండ్ల పరిస్థితులపై సమీక్షించారు. వెంటనే సిబ్బందిని అక్కడకు పంపించి గండ్లు పడకుండా అడ్డుకట్టలు వేసేలా ఆదేశాలిచ్చారు. అయితే యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని, కరకట్ట ఎక్కడ బలహీనంగా ఉంటే అక్కడ అడ్డు కట్టలు వేయించాలని, రేపటి రోజున 13 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చినా తట్టుకునేలా పనులు ఉండాలని, వాటిని యుద్ధప్రాతిపదికన చేయగలిగేవారికి అప్పగించి పూర్తిచెయ్యాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు.



కొల్లూరు కరకట్ట వద్ద సముద్రాన్ని తలపిస్తున్న కృష్ణ ప్రవాహం



కొల్లిపర మండలం బొమ్మువానిపాలెం వద్ద అధికారులతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్



భట్టిప్రోలు : రావిఅనంతవరం వద్ద కరకట్టపైకి చేరుకున్న వరద నీరుకు ఇసుక బస్తాలతో అడ్డుకట్ట వేస్తున్న గ్రామస్తులు

## అద్దంకి నుంచి విజయవాడకు ఆహార ప్యాకెట్లు

### మంత్రి గొట్టిపాటి రవికుమార్



వాహనాలను పంపిస్తున్న టీడీపీ శ్రేణులు

అద్దంకి, సెప్టెంబరు 2 : విజయవాడ నగరంలోని వరదబాధితులకు అవసరమైన భోజనాన్ని విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో అద్దంకిలో తయారు చేయించి సోమవారం పంపించారు. అద్దంకి పట్టణంలోని నాగులపాడు రోడ్డులో కామేపల్లి కల్యాణ మండపంలో ప్రత్యేకంగా భోజనాలు తయారు చేయించి ప్యాకెట్లు చేసి 6 ప్రత్యేక వాహనాలలో పంపించారు. సోమవారం రాత్రికి 25వేల మందికి పంపగా, మంగళవారం ఉదయం 20 వేల మందికి, సాయంత్రానికి 20వేల మందికి భోజనాలను పంపించేలా తయారు వండిస్తున్నారు. మంత్రి రవికుమార్ ఆదేశాలతో టీడీపీ శ్రేణులు భోజనాల తయారీ, విజయవాడకు పంపే ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సోమవారం సాయంత్రం భోజనాలను విజయవాడకు పంపుతున్న వాహనాల వద్ద అద్దంకి టీడీపీ నేతలు చిన్ని శ్రీనివాసరావు, కరి పరమేష్, కుందారపు రామారావు, అశోక్, శ్రీనివాసరావు, మన్నెం ఏడుకొండలు, రమేష్, మురళీమోహన్‌దాస్, కౌన్సిలర్లు అత్తులూరి రమేష్, నాగరాజు, రజని, విజయలక్ష్మి, తిరుపతమ్మ ఉన్నారు.

## బోల్తా పడిన లగేజీ ఆటో

### 17 మందికి గాయాలు



బోల్తా పడిన మినీ వ్యాన్

చినగంజాం, సెప్టెంబరు 2 : అదుపు తప్పి లగేజీ ఆటో బోల్తో పడడంతో 17 మందికి గాయాలయ్యాయి. ఈ ఘటన కడవకుదురు గ్రామ సమీపంలోని ఎం శ్రీ రెస్టారెంట్ సమీపం 216వ నెంబరు జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పెదగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని కోడూరివారిపాలేనికి చెందిన 22 మంది మండల కేంద్రమైన నాగాయలంక గ్రామంలో చెరువులలో రొయ్యలు పట్టేందుకు లగేజీ ఆటోలో బయలుదేరారు. వేగంగా వెళ్తుండగా స్టీరింగ్ కంట్రోల్ కాకపోవడంతో రెస్టారెంట్ సమీపంలోని జాతీయ రహదారిపై అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో అందులో ప్రయాణిస్తున్న 22 మందిలో 17 మందికి తీవ్రగాయాలు కాగా, మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108లో చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. వీరిలో కోడూరి శ్రీనివాసరావు, కోడూరి ఆంజనేయులు, కోడూరి కోటయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలు ఆసుపత్రికి తరలించారు. తీవ్రగాయాలైన కావేరి పోలయ్య, జాలరామ్, అక్కుంగారి జయరామ్, కే.శ్రీను, చెన్నంగారి రాములు, నాగరాజు, శ్రీను, పి.రాంబాబు, కాటం శ్రీను, కే.నాగరాజు, పి.జాలయ్య కోడూరి శ్రీను, వాయిల వెంకటేశ్వర్లు, ఎం.రాఘవులు చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ శీలం రమేష్ పరిశీలించారు. కోడూరి శ్రీను ఫిర్యాదు మేరకు స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి.పేరిలింగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. డ్రైవర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య పరామర్శించారు.

## విషజ్వరాలు వ్యాప్తి చెందకుండా చర్యలు




వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఐవో వెంకటేశ్వరరావు

బల్లికురవ, సెప్టెంబరు 2 : గ్రామాలలో విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఇంటింటి సర్వేతో రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్య ఆరోగ్య డీఐవో వెంకటేశ్వరరావు ఆదేశించారు. ఆంధ్రజ్యోతిలో సోమవారం ప్రచురితమైన అదుపులోకి రాని విషజ్వరాలు వార్తపై జిల్లా అధికారులు స్పందించారు. ముక్తేశ్వరంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని డీఐవో వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఇంటింటికీ తిరిగి సర్వే చేయడంతో పాటు జ్వరపీడితుల నుంచి రక్త నమూనాలను సేకరించాలన్నారు. వ్యక్తి గత పరిశుభ్రత పాటించేలా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రోడ్ల వెంబడి చెత్తను తొలగించాలన్నారు. దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయించాలన్నారు. జ్వరపీడితుల వివరాలు సేకరించి ఎప్పటికప్పుడు పరీక్షించాలన్నారు. వైద్యాధికారి మమత, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పట్టుబడిన సముద్రపు వానపాములు

### ఫారెస్టు అధికారులకు అప్పగింత



ప్యాకింగ్ చేసిన వానపాములు

ఉలవపాడు, సెప్టెంబరు 2 : రొయ్యల ఉత్పత్తి కేంద్రాల్లో ఉపయోగించే వానపాములు, సముద్రపు ఎర్రల(బ్లడ్ వామ్స్)ను అక్రమంగా తరలిస్తుండగా సోమవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై అంకమ్మ కథనం మేరకు సూళ్లూరుపేట నుంచి ఒంగోలుకు 30 కిలోల వానపాములను కారులో తరలిస్తుండగా ఉలవపాడు జాతీయ రహదారిపై తనిఖీలు చేస్తుండగా పట్టుబడినట్లు ఆయన తెలిపారు. వీటిని రొయ్యల హేచరీస్‌లో ఫీడింగ్ కోసం వాడతారని, పట్టుబడిన వాటి విలువ సుమారు రూ. 50,000 ఉంటుందని తెలిపారు. వీటిని సూళ్లూరుపేట ఫారెస్టు డివిజన్ రేంజర్ టీ నరసింహారావుకు అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు.

# తెరిపిచ్చిన వాన

- ఊరట చెందిన జనం
- సాగు, తాగునీటి వనరుల్లో జలకళ
- కళకళలాడుతున్న పైర్లు
- సాగుకు ఉపక్రమిస్తున్న రైతాంగం
- అక్కడక్కడా స్వల్ప నష్టాలు
- ఛిద్రమైన రోడ్డుతో జనం అవస్థలు
- తుఫాన్ ఎఫెక్ట్ మనకు లేదు: కలెక్టర్
- కృష్ణాలో వరద సహాయక చర్యలలో యంత్రాంగం
- భారీగా ఆహారం, సరుకులు, బోట్లు తరలింపు

**కోస్తాంధ్రను వణికించిన వానలు ఎట్టకేలకు తెరిపిచ్చాయి. వాయుగుండం ప్రభావంతో జిల్లాలో నాలుగురోజుల పాటు కురిసిన జల్లులతో అక్కడక్కడా కొద్దిపాటి నష్టాలు జరిగాయి. అదే సమయంలో సాగునీటి వనరులు జలకళను సంతరించుకున్నాయి. సాగులో ఉన్న పైర్లకు మేలు చేకూరింది. అలాగే మిగతా పంటల సాగుకు ఊతం లభించడంతో రైతులు పొలం పనులకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రజానీకం ఊరట చెంది రోజువారీ పనుల్లో నిమగ్నమయ్యారు. కాగా పారిశుధ్యం అధ్వానంగా మారింది. అలాగే రహదారులు దెబ్బతిన్నాయి. ఇక వరదలతో అతలాకుతలమైన ఎన్టీఆర్ జిల్లాను ఆదుకునేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. సహాయక చర్యలలో నిమగ్నమైంది. బాధితుల కోసం భారీ ఎత్తున ఆహారపదార్థాలను సిద్ధం చేసి ప్రత్యేక వాహనాల్లో తరలిస్తోంది.**

ఒంగోలు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇంచుమించు నాలుగు రోజులపాటు కురిసిన వర్షాలు సోమవారం తెరిపిచ్చాయి. ముసురుపట్టి పడిన వర్షంతో తీవ్ర అవస్థలు పడ్డ ప్రజానీకం ఎట్టకేలకు రోజువారి పనులలో నిమగ్నయ్యారు. మూడు, నాలుగు రోజుల్లో జిల్లాలో సగటున 93.2 మి.మీ వర్షపాతం నమోదైంది. దాదాపు సగం మండలాల్లో 100 మి.మీ కన్నా అధికంగా కురిసింది. దీంతో జిల్లాలోని పలుప్రాంతాల్లో ప్రత్యేకించి పశ్చిమప్రాంతంలో సాగు, తాగునీటి వనరులుగా ఉండే గుండ్లకమ్మ, సగిలేరు, ఉప్పుటేరు, తీగలేరు వంటి వాటితోపాటు పలు వాగులు, వంకలు, చెరువుల్లోకి భారీగా వర్షపు నీరు చేరి జలకళను సంతరించుకున్నాయి. కంభం చెరువుతోపాటు పశ్చిమ ప్రాంతంలోని అనేక చెరువులకు నీరు చేరింది. దీంతో ఆ ప్రాంతంలో భూగర్భజలం కూడా పెరగనుంది. తూర్పుప్రాంతంలో ఆ స్థాయిలో నీరు చేరకపోయినా సాగుకు ఉపకరించేలా వర్షాలు పడ్డాయి. దీంతో జిల్లావ్యాప్తంగా రైతులు పంటల సాగుకు ఉపక్రమిస్తున్నారు.

### పెరగనున్న సాగు

ఇప్పటికే పొలంలో ఉన్న పైర్లు తాజా వర్షాలతో కళకళలాడుతున్నాయి. తదుపరి విస్తారంగా పంటల సాగును రైతులు చేపట్టే అవకాశం ఏర్పడింది. భారీ వర్షాలతో ఎగువ నుంచి వస్తున్న నీటితో గుండ్లకమ్మ ప్రాజెక్టు కూడా జలకళను సంతరించుకుంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 1.10 టీఎంసీల నీరు ఉండగా ఎగువ నుంచి వస్తున్న ఏడు వేల క్యూసెక్కుల నీటిని నాలుగు గేట్లు ఎత్తి కిందకు వదిలేన్నారు. కాగా తాజా వర్షాలతో అక్కడక్కడ పంటలకు స్వల్ప నష్టం జరిగినట్లు తెలుస్తోంది. కంభం ప్రాంతంలో అరటితోటలు దెబ్బతినగా ఇతర ప్రాంతాల్లో సుమారు మూడున్నర వేల ఎకరాలలో నువ్వు, సజ్జ, కొర్ర వంటి పైర్లు దెబ్బతిన్నాయి.

### దెబ్బతిన్న రహదారులు



మార్కాపురంలో వాన నీటిలో పత్తి చేను

జిల్లాలో ఈదురుగాలుల వల్ల అక్కడక్కడ విద్యుత్ స్తంభాలు పడిపోయి కొంత నష్టం జరగ్గా రోడ్ల పరిస్థితి మాత్రం దారుణంగా ఉంది. గత ఐదేళ్లలో వైసీపీ పాలనలో రోడ్ల నిర్వహణను పట్టించుకున్న పాపాన పోకపోవడంతో ఆర్అండ్‌బీ, పీఆర్ ఇతర పలు రోడ్లు గోతులమయంగా మారాయి. అలాంటి వాటిలో ప్రస్తుతం వర్షపు నీరు చేరి అధ్వానంగా తయారవ్వగా గ్రామీణ రోడ్లు మరింత దారుణంగా ఉండి ప్రజానీకం అవస్థలు పడుతున్నారు. రోడ్లు, డ్రైన్లు ఏకమై మురుగు నీరంతా రోడ్లపైకి రావడంతో పారిశుద్య పరిస్థితి కూడా చాలా ప్రాంతాల్లో అస్తవ్యస్తంగా ఉంది.



మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

## జిల్లాలో వాయుగుండం ప్రభావం తక్కువే

- మార్కాపురం డివిజన్‌లో ఎక్కువ వర్షపాతం నమోదు
- జిల్లా నుంచి ఎన్టీఆర్ జిల్లాకు 25వేల ఆహార ప్యాకెట్లు
- సహాయక చర్యలలో జేసీతోపాటు పలుశాఖల అధికారులు
- కలెక్టర్ అన్సారియా వెల్లడి

ఒంగోలు(కలెక్టరేట్), సెప్టెంబరు 2 : 'తుఫాన్ ప్రభావం జిల్లాలో తక్కువే. మార్కాపురం డివిజన్‌లో మాత్రం ఎక్కువ వర్షపాతం నమోదైంది. దాంతో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నందున, ప్రజలు అటువైపు వెళ్లకుండా అవసరమైన బందోబస్తును చేపట్టాము' అని కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. కలెక్టరేట్‌లోని మినీ హాలులో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం జిల్లాపై తక్కువగా ఉన్నా మార్కాపురం డివిజన్‌లో మాత్రం అధికంగా వర్షం పడిందన్నారు. ఎటువంటి నష్టాలు జరగకుండా రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ అధికారులను సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. వర్షాలకు జిల్లాలోని రాచర్ల, సీఎస్‌పురం మండలాలతోపాటు పలు ప్రాంతాల్లో కొంతమేర పంట నష్టం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న కృష్ణా జిల్లాకు సహాయక చర్యల నిమిత్తం కొత్తపట్నం, సింగరాయకొండ ప్రాంతాల నుంచి 35 బోట్లను పంపించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఒంగోలు నుంచి ఎన్టీఆర్ జిల్లాకు 25 వేల భోజన ప్యాకెట్లు, మంచినీళ్ల బాటిల్స్, బిస్కెట్లు, మజ్జిగ పంపామని వివరించారు. రాత్రికి మరో 50వేల భోజన ప్యాకెట్లను పంపేందుకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా నుంచి సహాయక చర్యల్లో భాగంగా జేసీతోపాటు పలువురు అధికారులు, రెవెన్యూ సిబ్బందిని పంపమని అన్నారు. తుఫాన్ బాధితులకు సహాయం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని కలెక్టర్ కోరారు.

## మేము సైతం..

- వరద బాధితుల కోసం కదిలిన యంత్రాంగం
- ఒంగోలు నుంచి ఎన్టీఆర్ జిల్లాకు ఆహారం
- ప్రత్యేక వాహనాల్లో తరలింపు
- 75వేల ఆహార ప్యాకెట్లు, ఇతర నిత్యావసరాలు
- లారీలలో తరలిన 35 బోట్లు
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అన్సారియా
- ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా అధికారుల చర్యలు

ఒంగోలు(కలెక్టరేట్), సెప్టెంబరు 2: తుఫాన్ ప్రభావంతో అతలాకుతలమైన ఎన్టీఆర్ జిల్లాకు అవసరమైన ఆహారం, మంచినీళ్ల బాటిళ్లు, మజ్జిగ, ఇతర నిత్యావసరాలను పంపేందుకు అవసరమైన చర్యలలో జిల్లా యంత్రాంగం నిమగ్నమైంది. సోమవారం మధ్యాహ్నం ఒక విడత వాహనాలలో పంపగా, రాత్రికి కూడా తరలించింది ఎన్టీఆర్ జిల్లాలో గత మూడు రోజుల నుంచి వరద ముంచెత్తుతుంటడంతో సమీపంలో ఉన్న ప్రకాశం జిల్లా నుంచి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు చేపట్టారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా నేతృత్వంలో రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న బచ్చల బాలయ్య కళ్యాణ మండపంలో అందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. సోమవారం ఉదయం పది గంటలకే ఎన్టీఆర్ జిల్లాకు 25వేల ఆహార ప్యాకెట్లతోపాటు వాటర్ బాటిళ్లు, మజ్జిగ, బిస్కెట్ ప్యాకెట్లను ప్రత్యేక వాహనాల్లో తరలించారు. రాత్రికి మరో 50వేల ఆహార ప్యాకెట్లను పంపేందుకు అధికార యంత్రాంగం అక్కడ చర్యలు చేపట్టారు. భోజనాలు వండిన తర్వాత అక్కడ ప్రత్యేకంగా ప్యాకింగ్ చేసి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వాహనాల్లో ఎన్టీఆర్ జిల్లాకు తరలించారు. మరోవైపు ఆహారంతోపాటు వరదల నుంచి ప్రజల నుంచి రక్షించేందుకు 35 బోట్లను కూడా తరలించారు. కొత్తపట్నం, సింగరాయకొండ సముద్రతీర ప్రాంతాల నుంచి ఈ బోట్లను ప్రత్యేక వాహనాల్లో తరలించారు. మరోవైపు ముంపు ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలను చేపట్టేందుకు జిల్లా నుంచి అధికారులను పంపారు. జేసీ ఆర్.గోపాలకృష్ణతోపాటు పలుశాఖల అధికారులు, రెవెన్యూ యంత్రాంగాన్ని ఎన్టీఆర్ జిల్లాకు పంపారు. వారంతా ముంపు ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. మరోవైపు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ముంపు బాధితుల కోసం బ్రెడ్లు లాంటి నిల్వ ఉండే ఆహార పదార్థాలను కూడా ప్రత్యేక వాహనాల్లో తరలించారు. కాగా బచ్చల బాలయ్య కళ్యాణ మండపంలో ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా పలు సూచనలు చేశారు.

## పంటల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

### డీఐవో శ్రీనివాసులు

ఒంగోలు(కలెక్టరేట్), సెప్టెంబరు 2 : అధిక వర్షాలతో సాగులో ఉన్న వివిధ రకాల పైర్లలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కృషి విజ్ఞాన్ కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్.శ్రీనివాసులులు ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. వరి, మొక్కజొన్న, కంది, మిరప, పత్తి, మినుము, నువ్వు, వేరుశనగ తదితర రకాల పంటలు దెబ్బతినకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలని కోరారు. పెరుగుదల దశలో వరి పంటలో ఉన్న ముంపు నీటిని త్వరగా బయటకు పంపించడంతోపాటు ఎకరానికి 30 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్‌ను పై పాటుగా వేయాలన్నారు. వరిలో పాము పొడ ఉధృతి ఎక్కువ వచ్చే అవకాశం ఉందని, ఈ తెగులు దుబ్బు చేసే దశ నుంచి ఆకులపై మచ్చలు ఏర్పడి క్రమేణ పెద్దవిగా మారుతాయన్నారు. దాని నివారణకు ప్రొపికోనజోల్ 1మి.లీ లేదా వాలిడామైసిన్ 2 మి.లీ లేక హెక్సాకోనజోల్ 2.మి.లీ లీటరు నీటికి కలిపి దుబ్బుకు తాకేలా 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలన్నారు. మొక్కజొన్న పంటలో కూడా నీటిని పొలం నుంచి బయటకు పంపాలన్నారు. ఎకరానికి 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఎరువును వేయాలన్నారు. కాండము తొలిచే పురుగు, ఆకు ఎండు తెగులు ఉధృతి ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. దాని నివారణకు ఎకరానికి 400 మి.లీ ప్రొఫినోఫాస్, ప్రొపికోనజోల్ 200 మి.లీ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. కంది పంటతో పాటు పలు రకాల పంటలకు రైతులు తగిన సూచనలు, సలహాలను పాటించాలని వారు కోరారు.

## వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లాలో వర్షాల ప్రభావంతో ప్రజానీకం వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇన్‌చార్జీ అధికారి డాక్టర్ పద్మజ కోరారు. ఆ మేరకు సోమవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల డయేరియాతో పాటు డెంగీ, మలేరియా జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల ప్రజానీకం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

- కాచి చల్లార్చిన లేదా క్లోరిన్ కలిపిన నీటిని మాత్రమే తాగాలి
- భోజనానికి ముందు, మల విసర్జన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలి
- ఈగలు వాలిన, చెడిపోయిన, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు, పానీయాలు తీసుకోరాదు.
- పాడైన, చెడిపోయిన కూరగాయలు, పండ్లు, చేపలు, మాంసం తినరాదు
- మల విసర్జనకు తప్పనిసరిగా వ్యక్తిగత లేదా సామాజిక మరుగుదొడ్లు మాత్రమే వినియోగించాలి
- బహిరంగ ప్రదేశాల్లో చెడిపోయిన ఆహార పదార్థాలు కానీ, చెత్తాచెదారాన్ని వేయరాదు.
- అప్పుడే వండిన పదార్థాలను, తాజా ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి.
- ఇంటి లోపల, బయట పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- ఎవరైనా అనారోగ్యానికి గురైతే సమీపంలోని వైద్యారోగ్య సిబ్బందిని, ప్రాథమిక లేదా పట్టణ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి వెంటనే వైద్య సహాయం పొందాలని పద్మజ కోరారు.



# జనసేనలో గ్రూపుల గొడవలు

- అధినేత జన్మదిన వేడుకల్లో బహిర్గతం
- పోటాపోటీ కార్యక్రమాలతో
- ఇబ్బందిపడ్డ టీడీపీ నేతలు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీలో విభేదాలు బహిర్గతమయ్యాయి. అంతర్గతంగా ఉన్న వర్గపోరు బట్టబయలైంది. సాక్షాత్తూ ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల్లోనే అవి వెలుగుచూడటం విశేషం. దీంతో వేడుకలకు హాజరైన టీడీపీ ప్రజాప్రతినిధులు, నేతలు ఇబ్బందిపడాల్సిన పరిస్థితి కూడా ఎదురైంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంలో టీడీపీ తర్వాత జనసేన పార్టీ కీలకపాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఆ పార్టీలో కూడా నాయకుల మధ్య ఆధిపత్య పోరు ఆరంభమైంది. ఇప్పటివరకు అంతర్గతంగా ఉన్న ఆ పోరు సోమవారం బట్టబయలైంది. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న రియాజ్ అనుకూల, వ్యతిరేక నేతలు ఒంగోలులో బహిరంగంగా పోటీపడ్డారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న ఆమంచి స్వాములు సొంత నియోజకవర్గమైన చీరాలలో జనసేన నేతలు మూడు గ్రూపులుగా విడిపోయారు. మార్కాపురం, పొదిలి ప్రాంతాలలో ఇదే తంతు సాగింది. జనసేనలో ఆరంభం నుంచి ఉన్నవారు ఒకవైపు, మధ్యలో వచ్చిన వారు ఇంకోవైపు ఇటీవల చేరిన వారు మరోవైపుగా నాయకులు విడిపోయి కార్యక్రమాలు చేయటం విశేషం. ఒంగోలులో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రియాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలకు ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తోపాటు అధికారపార్టీ ముఖ్యులంతా హాజరయ్యారు. మరోవైపు జనసేన ప్రచార కమిటీ జిల్లా కోఆర్డినేటర్ జడ బాలనాగేందర్ ఆధ్వర్యంలో కాపు కళ్యాణమండపంలో కార్యక్రమం జరిగింది. ఎంపీ, ఎమ్మెల్యేలను కూడా ఆయన ఆహ్వానించారు. అయితే గ్రూపుల మధ్య నెలకొన్న పోటీతో అన్ని కార్యక్రమాలకు వెళ్లాలా వద్దా అన్న అంశంపై టీడీపీ నేతలు ఇబ్బందులు పడ్డారు. చివరికి మాగుంట, దామచర్లలు రియాజ్ కార్యక్రమాలకు హాజరై బాలనాగేంద్ర కార్యక్రమాలకు గైర్హాజరయ్యారు. వారి తరపున మేయరు, కార్పొరేటర్లను పంపారు.

### మార్కాపురంలో..

మార్కాపురంలో జనసేన నాయకులు రెండు గ్రూపులుగా విడిపోయి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో ఒకవైపు కార్యక్రమాలు జరగ్గా ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాధిక్ ఆధ్వర్యంలో మరోవైపు కార్యక్రమాలు జరిగాయి. టీడీపీకి చెందిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి తెలివిగా రెండు కార్యక్రమాలకు హాజరయ్యారు. అయితే ఇదే నియోజకవర్గంలోని పొదిలిలో మూడు గ్రూపులుగా నాయకులు మూడు వేర్వేరు కార్యక్రమాలు చేయటం విశేషం. జనసేనలో ఆరంభం నుంచి ఉన్న సీనియర్ నాయకులు, లీగల్‌సెల్ అధ్యక్షుడు వరికూటి నాగరాజు ఆధ్వర్యంలో ఒకవైపు కార్యక్రమాలు జరిగాయి. పొదిలి పట్టణ నాయకుడు జహీర్ ఆధ్వర్యంలో మరోవైపు కార్యక్రమాలు జరిగాయి. నిన్నమొన్నటి వరకు వైసీపీలో ఉండి భూవివాదాల్లో చిక్కుకున్న శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మరో కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాశీనాథ్ మాత్రం శ్రావణి వెంకటేశ్వర్లు కార్యక్రమానికి మాత్రమే హాజరయ్యారు.

### చీరాలలో..

అలాగే చీరాలలోను నాయకులు మూడు గ్రూపులుగా నాయకులు వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు ఆధ్వర్యంలో కొన్ని కార్యక్రమాలు జరిగాయి. ఆ పార్టీ రీజనల్ ప్రోగ్రామ్ కమిటీ కన్వీనర్ అనిల్ ఆధ్వర్యంలో మరికొన్ని కార్యక్రమాలు జరిగాయి. ఈ ఇద్దరు నాయకులతో సంబంధం లేకుండా ఆరంభం నుంచి జనసేనలో ఉన్న వారు ప్రత్యేకంగా వేడుకలు నిర్వహించారు. ఇదేరకంగా ఉమ్మడి జిల్లాలోని మరికొన్ని ప్రాంతాలలోను జనసేన నాయకులు గ్రూపులవారీ కార్యక్రమాలు నిర్వహించారు.

# రేషన్.. పరేషాన్...!

- తాళ్లూరు మండలంలో కొలిక్కిరాని డీలర్ల నియామకం
- రెవెన్యూ ఉద్యోగుల పేరున షాపుల నిర్వహణ
- డీలర్లు రాజీనామాలు సమర్పించినా కొత్త వారి నియామకంలో జాప్యం
- మూడు నెలలుగా అవస్థలుపడుతున్న ఉద్యోగులు
- బదిలీల కాలం కావడంతో మరింత ఇబ్బందులు

తాళ్లూరు, సెప్టెంబరు 2 : మండలంలో రేషన్ వ్యవస్థ నిర్వహణకు చిక్కులు ఎదురవుతున్నాయి. రాజీనామా చేసిన డీలర్ల స్థానంలో కొత్తవారిని నియమించకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ అస్తవ్యస్త విధానంతో అటు ప్రజలు, ఇటు ఉద్యోగులు సతమతమవుతున్నారు.

మండలంలో మొత్తం 32 రేషన్ షాపులు ఉండగా, అందులో 13 మంది డీలర్లు రాజీనామాలు చేశారు. వారు రాజీనామాలు సమర్పించి ఇంచుమించు మూడు నెలలు దాటుతున్నా కొత్త వారి నియామకం ఓ కొలిక్కిరాలేదు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొందరు డీలర్లు తమ రాజీనామాలను అధికారులకు సమర్పించారు. ఆ వెంటనే అధికారులు ఆ గ్రామ వీఆర్వో, వీఆర్ఏల పేర్ల మీదకు రేషన్ షాపలను మార్చారు. మూడునెలలుగా రేషన్‌షాపులు రెవెన్యూ ఉద్యోగుల పేర్ల మీదే కొనసాగుతున్నాయి. రాజీనామాలు చేసిన డీలర్ల స్థానంలో కొత్తవారిని నియమించాలని తహసీల్దార్ కార్యాలయంలో దాదాపు మూడు నెలల క్రితం దరఖాస్తులను అందజేశారు. వారి రాజీనామాలను ఆమోదించిన తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది నూతన డీలర్ల నియామకం కోసం చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. దీంతో 13 రేషన్ షాపులు ఆగ్రామాలకు చెందిన రెవెన్యూ ఉద్యోగుల పేరున కొనసాగుతుండటంతో రేషన్ పంపిణీ కష్టతరంగా ఉంది.



### అటు ఉద్యోగ బాధ్యతలు, ఇటు పంపిణీ పర్యవేక్షణ

రెవెన్యూ ఉద్యోగులకు డీలర్ల షాపులను అదనంగా అప్పగించటంతో నిత్యం రైతులకు, ప్రజలకు సర్వీస్ చేయటం కష్టంగా ఉంది. గ్రామాల్లో తాత్కాలికంగా రేషన్ షాపులను నిర్వహిస్తున్న డీలర్లు రేషన్ పంపిణీ కోసం పంపిణీ మిషన్‌లో రెవెన్యూ ఉద్యోగుల వేలి ముద్ర తీసుకోవాల్సి ఉంది. దీంతో రెవెన్యూ ఉద్యోగులు కార్యాలయాలను విడిచి రేషన్‌షాపుల వద్దకు వెళ్లాల్సి ఉంది. రేషన్ పంపిణీ జరుగుతున్న సమయంలో సర్వర్ సేవలు అకస్మాత్తుగా నిలిచిపోతే మళ్లీ రెవెన్యూ ఉద్యోగి ఆ డీలర్ షాపు వద్దకు పరుగుతీయాల్సి వస్తుంది. ఇదిలా వుండగా షాపులోని రేషన్ పక్క దారి పడితే ఉన్నతాధికారులు తమల్ని బాధ్యులను చేస్తారని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం రెవెన్యూ ఉద్యోగులు బదిలీల కోసం ప్రయత్నాలు చేస్తూ అందుబాటులో ఉండటం లేదు. దీంతోషాప నిర్వహించేందుకు కష్టంగా ఉంది. రెవెన్యూ అధికారులు కూడా డీలర్ల నియామకంలో మూడు నెలలుగా పట్టించుకోపోవటంలోని అంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రేషన్ డీలర్ల నియామకాన్ని వేగవంతం చేసి కార్డుదారులకు కష్టాలు లేకుండా చూడాలని కోరుతున్నారు.

# లాభాలు కురిపిస్తున్న మల్లె సాగు

**కలిసివచ్చిన శుభకార్యాలు, పండుగల సీజన్**

అద్దంకి, సెప్టెంబరు 2 : మల్లె సాగు రైతులకు ఈ ఏడాది శుభకార్యాలు, పండుగల సీజన్ కలిసి వచ్చింది. దీంతో అనుకోకుండా ధరలు పెరగడంతో లాభాలు కురిపించింది. ఇటీవల వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ముందు రోజు కిలో రూ.700 వరకు పలికింది. అదే సమయంలో ఈ ఏడాది మూఢం కారణంగా లగ్నాలు లేవు అనుకున్న తరుణంలో శ్రావణమాసంలో ముహూర్తాలు ఉండటం కూడా కలిసి వచ్చింది. దీంతో కనీస ధర కిలో రూ.100 నుంచి రూ.150 వరకు ఉంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అద్దంకి మండలం ధేనువకొండ, పేరాయపాలెం, కోరిశపాడు మండలం తమ్మవరం, మద్దిపాడు మండలం గుళ్ళాపల్లి, వెల్లంపల్లి, కొలచనకోట, తాళ్ళూరు మండలం రజానగరం తదితర గ్రామాలలో సుమారు 300 ఎకరాలలో మల్లె సాగు చేస్తున్నారు. స్థానికంగా అమ్మకాలతో పాటు విజయవాడ, గుంటూరు తదితర ప్రాంతాలకు కూడా ఎగుమతి చేస్తుంటారు. ఏటా ఒడిదొడుకులతో సాగే మల్లె సాగు ఈ ఏడాది కాలం కలసిరావడం, వర్షాలు తక్కువగా ఉండి ఎండలు ఎక్కువగా ఉండడంతో దిగుబడి ఆశాజనకంగా ఉంది. కొన్ని పొలాలలో మాత్రం కొద్దిమేర దిగుబడి తగ్గింది. ధర ఆశాజనకంగా ఉండడం, దిగుబడి కూడా పెరగడంతో మల్లె రైతులు పరిస్థితి ఆశాజనకంగా మారింది. సాధారణంగా ఏటా మల్లె సాగుకు ఎకరాకు 5 లక్షల రూపాయల వరకు వస్తుండగా, ఈ ఏడాది మాత్రం అదనంగా మరో లక్ష రూపాయల వరకు వచ్చే అవకాశం ఉంది. ఎకరా కౌలు 60 నుంచి 70 వేల రూపాయల వరకు ఉండగా, కూలీలు, ఎరువులు, కూలీల ఖర్చు మరో 2 లక్షల రూపాయల వరకు ఉంటుంది. అన్ని ఖర్చులు పోను ఎకరాకు 2 నుంచి 3 లక్షల రూపాయల వరకు మిగేలే అవకాశం ఉంది. అయితే మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలు మల్లె రైతులను ఒకింత ఆందోళన కలిగిస్తుంది. ఈ ఏడాది మల్లె సాగు ఆశాజనకంగా ఉండటంతో వచ్చే ఏడాది సాగు విస్తీర్ణం మరింత పెరిగే అవకాశం ఉంది.


ధేనువకొండ వద్ద సాగులో ఉన్న మల్లె తోటలు

### ఆశాజనకంగా ఉంది



మల్లె సాగు ఈ ఏడాది ఆశాజనకంగా ఉంది. శ్రావణమాసం పెళ్ళిళ్లతో పాటు, పండుగలు కూడా కలిసి రావడంతో ధరలు బాగా ఉన్నాయి. ఇటీవల వరకు ఎండలు ఉండడంతో దిగుబడులు కూడా పర్వాలేదు. గతం కన్నా ఈ ఏడాది మల్లె సాగు లాభదాయకంగానే ఉంది. ధరలలో ఒడిదొడుకులు లేకపోవడంతో ఆదాయం కూడా బాగానే ఉంది.

- గోరంట్ల వెంకటరావు,
రైతు, ధేనువకొండ, అద్దంకి మండలం


ప్రత్యేక అలంకరణలో ప్రసన్నాంజనేయ స్వామి

## ఆంజనేయస్వామికి అరటి పండ్ల పూజ

అద్దంకి, సెప్టెంబరు 2 : శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం లో అమావాస్య సందర్భంగా సోమవారం అరటి పండ్లతో పూజను వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతం, గోపూజ, బిందెతీర్థం, అభిషేకం నిర్వహించారు. అనంతరం 11 ఆవృత్తములుగా వేదపండితులు, అర్చకులు అరటిపండ్లతో పూజ నిర్వహించారు. ఉభయదాతలుగా ఒంగోలుకు చెందిన నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత శ్రీనివాసరావు దంపతులు పాల్గొన్నారు. ఏర్పాట్లను ఈవో, సహాయ కమిషనర్ సుభద్ర పర్యవేక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సభ్యులు

## 4న ఉపాధ్యాయులకు పురస్కారాలు

అద్దంకిటౌన్, సెప్టెంబరు 2 : గురుపూజోత్సవం సందర్భంగా ఈ నెల 4వ తేదీన అద్దంకిలోని మారంవారి సేవా సదన్‌లో విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు పురస్కారాలను పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మల చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో అందిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షుడు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. సోమవారం పురస్కారాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. మండలంలోని పని చేస్తున్న 5గురు ఉపాదాయులకు పురస్కారాలను అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వారణాసి రఘురామశర్మ, సిహెచ్ మురళి సుధాకరరావు, చప్పిడి వీరయ్య, ఎల్. శ్రీనివాసరావు, మహమ్మద్ రఫీ, ఎం.శ్రీనివాసరావు, అద్దంకి లేవి ప్రసాద్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన


రక్తదాతలను అభినందిస్తున్న క్లబ్‌ల ప్రతినిధులు

చీరాల, సెప్టెంబరు2 : ఎన్‌వీఎస్ అండ్ ఎస్‌జేఆర్ కల్యాణ మండపంలో ఆదివారం వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష్ స్పందన లభించింది. ప్రజ్ఞా హాస్పటల్ వైద్యులు డాక్టర్ పీవీ శ్రీనివాస్, డాక్టర్ మంజూవాణి గుండె, ఇతర సాధారణ వ్యాధులకు సంబంధించి 250 మంది రోగులను పరిక్షించి, ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం వాసవీ క్లబ్ ఇంటర్నేషన్ ఫౌండర్ కేసీ గుప్తా జయంతి సందర్భంగా రైట్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో 19 మంది రక్తదానం చేశారు. మున్సిపల్ కార్యాలయంకు 40 లీటర్ల వాటర్ కూలర్‌ను అందజేశారు. వైకుంఠపురంలోని చైతన్య మనో వికాస కేంద్రానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు పేర్ల వెంకట సత్యన్నారాయణ, వి.బి.వి సత్యన్నారాయణ, క్లబ్ అధ్యక్షులు వల్లంపట్ల వెంకటేశ్వరరావు, వనిత అధ్యక్షురాలు దేవిశెట్టి సుకన్య, ఇతర ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## వరి సాగుకు నీరివ్వండి

పంగులూరు, సెప్టెంబరు 2 : వరి సాగుకు నీటి విడుదలపై సానుకూల ప్రకటన చేయాలని రైతు సంఘం ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాగర్ జలాలను వరిసాగుకు అందించాలని, కాలువలకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీటీ ఆదినారాయణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, సుబ్బారావు, సాహెబ్, మల్లారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## హెచ్‌ఐవీపై అవగాహన కల్పించండి


కరపత్రాలను పంపిణీ చేస్తున్న సంస్థ ప్రతినిధులు

అద్దంకిటౌన్, సెప్టెంబరు 2: గ్రామ స్థాయిలో మహిళలకు హెచ్‌ఐవీ, ఎయిడ్స్ వ్యాప్తి, నియంత్రణపై అవగాహన కల్పించాలని ఏపీఎం కోటేశ్వరరావు అన్నారు. సోమవారం వెలుగు కార్యాలయంలో వీవోలు, యానిమేటర్లకు జరిగిన సమావేశంలో హెల్ప్ హెచ్‌ఐవీ స్వచ్ఛంద సంస్థ, జిల్లా హెచ్‌ఐవీ, ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మీకు తెలుసా ఐఈసీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధిగ్రస్తులకు అందుతున్న సేవలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుసుకునేందుకు టోల్‌ఫ్రీ నెంబరు 1097పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీసీలు సురేష్, ఏసయ్య, సభ్యులు కరుణశ్రావణి, మల్లేశ్వరి, శివపార్వతి, పార్వతి పాల్గొన్నారు.

## ఆటో బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

చీరాలటౌన్, సెప్టెంబరు 2 : ఆటో బోల్తాపడడంతో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన సోమవారం చీరాల ఏరియా హాస్పిటల్ ప్రాంగణంలో చోటుచేసుకుంది. బాధితుడు మరికొందరు బంధువుల హాస్పిటల్ చికిత్స పొందుతున్న బంధువులను పరామర్శించేందుకు వచ్చారు. తిరిగి డ్రైవర్ బయటకు వెళుతుండగా మలుపు రోడ్డు వద్ద ఆటో బోల్తా పడింది. దీంతో ఆటోలో ఉన్న డ్రైవర్‌కు రక్త గాయాలయ్యాయి.

## ఒంటరి మహిళపై పలువురు దాడి

చీరాలటౌన్, సెప్టెంబరు 2 : ఒంటరి మహిళపై ముగ్గురు తీవ్రంగా దాడి చేసి గాయపరిచారు. ఈఘటన చీరాల మండలం బోయినవారి పాలెంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బోయిన పద్మ, కోటి మోహన్, సుబ్బారావు, బోయిన గోపికి మధ్య పాత కక్షలున్నాయి. ఈక్రమంలోనే గతంలోనే ఈమెపై దాడికి పాల్పడ్డారు. దీనిపై కేసులు నడుస్తున్నాయి. సోమవారం కూడా పచ్చడి బండతో ముఖం మీద దాడిచేసి గాయపరిచారు. అపస్మారక స్థితిలోన ఉన్న పద్మను కుమార్తె శివలీల ఏరియా హాస్పిటల్‌కు తరలించగా, మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించారు. ఈపూరుపాలెం పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల్లో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. సుబ్బారావు కోసం గాలిస్తున్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ

చీరాల, సెప్టెంబరు 2 : ఏరియా వైద్యశాలలో సోమవారం వైఎస్ఆర్ వర్థంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకముందు గడియార స్తంభం సెంటర్‌లోని వైఎస్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్టూరు : బొమ్మల సెంటర్‌లో వైఎస్ విగ్రహానికి నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగొర్ల శివ శ్రీలక్ష్మీ జ్యోతి, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చినగంజాం : చినగంజాం మార్కెట్ సెంటర్‌లో, మోటుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అడవీదిపాలెం గ్రామంలోని వైఎస్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అద్దంకి : మాజీ సీఎం వైఎస్ వర్థంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని 20వ వార్డులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పాణెం చినహనిమిరెడ్డి, అద్దంకి పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, కౌన్సిలర్‌లు గుంజి కోటేశ్వరరావు, బాలు, జబ్బార్, వైసీపీ నేతలు బివి కృష్ణారెడ్డి, ఉడత్ సురేష్ పాల్గొన్నారు.


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ జంజనం


రాచపూడి చెరువును పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఈఈ చిన్నబాబు

## నీళ్లు ఇస్తాం.. చెరువు నింపుకోండి

**గ్రామస్థులకు ఇరిగేషన్ ఈఈ**

మేదరమెట్ల, సెప్టెంబరు 2 : గుండ్లకమ్మ రిజర్వాయర్ ఎడమ కాలువకు నీటిని వదులుతాం, చెరువులను నింపుకోవాలని ఇరిగేషన్ ఈఈ చిన్నబాబు గ్రామస్థులకు తెలిపారు. విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు సోమవారం రాచపూడి చెరువును ఆయన అధికారులు, గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. రాచపూడిలో బావులు అడుగుఅంటి తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది అని, చేరువులు పూర్తిగా ఎండిపోయాయని ఇటీవల గ్రామస్థులు మంత్రి రవికుమార్‌కు తెలిపారు. దీనిపై ఆయ స్పందిస్తూ ఇరిగేషన్ అధికారులకు రాచపూడి వెళ్లి పరిశీలించి చెరువును నింపడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ఇరిగేషన్ అధికారులు చెరువును పరిశీలించి చెరువును నింపుకోవడానికి నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. మోటార్లు ఉపయోగించి చెరువులను నింపుకోవాలన్నారు. 2011లో ఎడమకాలువ నీటితో చెరువు నింపుకోవడానికి పంపు హౌస్‌లు నిర్మించారు. విద్యుత్ లైన్లు కూడా ఏర్పాటు చేశారు. మోటార్లు బిగించకపోడంతో పంప హౌస్ నిరుపయోగంగా మారింది. చిన్నబాబు దృష్టికి పంపుహౌస్ విషయం తీసుకువెళ్లగా పంప హౌస్‌ను పరిశీలించి మోటార్లను ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. మంగళవారం ఎడమ కాలువ నుంచి మోటార్లతో నీటిని ఎత్తిపోసి చెరువు నింపు కోవడానికి గ్రామస్థులు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీఈ రవి, ఏఈ శ్రీనివాసులు, గ్రామ నాయకులు జాగర్లమూడి సుబ్బారావు పాల్గొన్నారు.

## సెకండరీ గ్రేడ్ టీచర్ల సర్దుబాటుపై కౌన్సెలింగ్


మాట్లాడుతున్న ఎంఈవో సుధాకరరావు

అద్దంకిటౌన్, సెప్టెంబరు 2 : సెకండరీ గ్రేట్ టీచర్ల పని సర్దుబాటు కౌన్సెలింగ్ సోమవారం ఎమ్మార్సీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మండలంలో అదనంగా ఉన్న 33 మంది టీచర్లకు అవసరమైన ఐదుగురు టీచర్స్‌ను సర్దుబాటు చేసినట్లు ఎంఈవోలు గంగాధరరావు, బి. సుధాకరరావు తెలిపారు. ఇప్పటికే స్కూల్ అసిస్టెంట్ పోస్టుల పని సర్దుబాటు పూర్తయిందని, వారిలో 17 మందికి కొత్తగా ఇతర ప్రాంతాలలో సర్దుబాటు చేసినట్లు చెప్పారు. వీరందరికీ త్వరలో ఆర్డర్లు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసమూర్తి, టీచర్స్ యూనియన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 'నీ గానమే నాప్రాణం' జయప్రదం చేయండి


మాట్లాడుతున్న ప్రతినిధులు

చీరాలటౌన్, సెప్టెంబరు 2 : చీరాల పట్టణంలో బుధవారం నిర్వహించనున్న అయ్యప్ప 42వ నీగానమే నాప్రాణం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అఖిల భారత చీరాల అయ్యప్ప దీక్షాప్రచార సమితి ప్రతినిధులు కోరారు. ఇందుకు సంబంధించి వేదికను సోమవారం రాష్ట్ర కార్యదర్శి వాసు గురుస్వామి, సాంస్కృతిక ప్రచార కార్యదర్శి లక్ష్మణారెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఏపీతో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాలకు చెందిన గురుస్వాములు, గాయకులు, అయ్యప్ప స్వాములు కార్యక్రమానికి హాజరవుతున్నట్లు వివరించారు. బుధవారం ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఆధ్యాత్మిక భక్తి గీతాలాపన జరుగుతుందని చెప్పారు. కార్యక్రమానికి వేలాదిగా భక్తులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## వాడరేవు నుంచి విజయవాడకు ఐదు బోట్లు

చీరాల, సెప్టెంబరు 2 : వరదలతో ఇబ్బంది పడుతున్న విజయవాడ ప్రజలకు సాయం అందించేందుకు ఎక్కడికక్కడ బోట్లు అవసరమవుతున్న నేపథ్యంలో టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్రనాథ్ చొరవతో ఐదు బోట్లు సోమవారం విజయవాడ పంపించారు. వాడరేవుకు చెందిన టీడీపీ నేత పిక్కి నారాయణ, మత్స్యకారులు అందుకు సహకరించారు. ఎక్స్‌కవేటర్ సాయంతో ఐదు బోట్లను లారీలకు ఎక్కించారు. ఎన్ని రోజుల అవసరమైతే అన్ని రోజులు బోట్లు అక్కడ ఉంటాయని వారు తెలిపారు.


బోటును లారీలోకి ఎక్కిస్తున్న మత్స్యకారులు

# పంటలు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

చీరాల, సెప్టెంబరు 2 : వర్షాలు కురిసిన నేపథ్యంలో చేలల్లో పంటల్లో ఎక్కువగా నష్టపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బాపట్ల వ్యవసాయ రీసెర్చి స్టేషన్, ఏరువాక కేంద్రం అధికారులు చెప్పారు. వర్షాలకు చీరాల, వేటపాలెం మండలాల పరిధిలో బుర్లవారిపాలెం, పిట్టువారిపాలెం, వాడరేవు, పాపాయిపాలెం గ్రామాల పరిధిలో మినుము, వేరుశనగ సాగు చేసిన పొలాలను పరిశీలించారు. అందులో పీకుడుకు వచ్చిన మినుము మొలకెత్తకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. అలానే మరో వారం రోజులలో పీకుడుకు వచ్చే వేరుశనగను పీకి మెరక ప్రాంతాల్లో ఉంచి మొలకెత్తకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ మురళి, ఆర్.బాల మురళీధర్‌నాయక్, రీసెర్చి స్టేషన్ శాస్త్రవేత్త డాక్టర్ బి. కృష్ణవేణి రైతుల సందేహాలను నివృత్తి చేవారు. ప్రాథమికంగా చీరాల మండలంలో 100 ఎకరాలు మినుము, 50 ఎకరాల్లో వేరుశనగ, వరి నారుమళ్లు 100 ఎకరాల్లో, ఎండుగడ్డి 100 ఎకరాల్లో నీటమునిగినట్లు ఏవో సుమతి తెలిపారు. ఆయా కార్యక్రమాలలో పలువురు టీడీపీ నాయకులు కౌతవరపు జనార్ధనరావు, జంగిలి రామారావు, బుర్ల వెంకటేష్, గుమ్మ వెంకటేష్, పిక్కి నారాయణ, డేటా నాగేశ్వరరావు, వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మార్టూరు : మండలంలో రాజుపాలెం, బొబ్బేపల్లి గ్రామాలలోని పత్తి, మొక్కజొన్న, మినుమును సోమవారం వ్యవసాయ అధికారులు పరిశీలించారు. మార్టూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కేవీ శ్రీనివాసరావు పొలాల్లోకి వెళ్లి పంటల రైతులో మాట్లాడారు. పొలాల్లో నిలబడిన వర్షపు నీటిని బయటకు వెళ్లేలా చూడాలన్నారు. పంటలు దెబ్బతినకుండా ఉండేందుకు తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వీరగంధం కిరణ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే ఉద్యాన అధికారి బీ హనుమంతనాయక్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అందులో భాగంగా నాగరాజుపల్లి గ్రామంలో మిరప, కూరగాయలపంటలను పరిశీలించారు.


వర్షానికి దెబ్బతిన్న పైర్లను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు, రైతులు

అద్దంకిటౌన్ : మొక్క జొన్న పొలాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. సోమవారం మండలంలోని శింగరకొండపాలెం, ఉత్తర అద్దంకి ప్రాంతాల్లో సాగులో ఉన్న మొక్కజొన్నను ఆయన పరిశీలించారు. ఎకరాకు 25 కిలోల నత్రజని, 10 కిలోల పొటాష్ కలిపి చల్లుకోవాలన్నారు. వరి పంటలోను నీటిని బయటకు పంపి 30 కిలోల యూరియా, 15 కిలోల ఎంవోపిని వేయాలన్నారు. ఆయనవెంట ఏఈవో కోటేశ్వరరావు, వ్యవసాయ సహాయకుడు సాయిబాబు, రైతులు ఉన్నారు.

బల్లికురవ : పత్తి పొలాలలోని వాన నీటిని బయటకు పంపించాలని మండల వ్యవసాయాధికారి కుమారి అన్నారు. ఉప్పుమాగులూరులో పత్తిపొలాలను ఏవో కుమారి సోమవారం పరిశీలించారు. ప్రస్తుత వర్షాలతో పత్తికి మేలు కలుగుతుందన్నారు. అధిక తేమ తగ్గించుకోవడానికి ఎకరాకు 25 నుంచి 30 కిలోల యూరియా, 15 కిలోల పోటాష్ వేసుకోవాలన్నారు. పత్తి పూత దశలో ఉండడంతో గులాబీ పురుగు రావడానికి అవకాశం ఉందన్నారు. లింగాకర్షక బుట్టలు ఎకరాలు 5 లేదా 6 ఏర్పాటు చేసుకోవాలన్నారు. 5 శాతం వేప గింజల కషాయం పిచికారీ చేసుకోవాలన్నారు.


కూరగాయలను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారి


పత్తిని పరిశీలిస్తున్న ఏవో కుమారి

# ఘనంగా పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**చీరాలలో రక్తదానం**

చీరాల, సెప్టెంబరు 2 : డిప్యూటీ సీఎం, సినీ హీరో పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం చీరాలలోని రోటరీ కమ్యూనిటీ హాలులో ఘనంగా నిర్వహించారు. జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏరియా వైద్యశాల బ్లడ్ బ్యాంక్ వారి పర్యవేక్షణలో రక్తదానం చేశారు. పవన్ ఆదర్శాలను అనుగుణంగా ముందుకు సాగుతామన్నారు. రక్తదానం మరొకరికి ప్రాణ దానంతో సమానమే సూక్తి అనుసరించి రక్త దాన శిబిరం నిర్వహించినట్లు చెప్పారు. వర్ష బాధితులకు తమవంతు సహకారం అందించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామన్నారు. ముందుగా కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గూడూరి శివరామప్రసాద్, మామిడాల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు కౌతవరపు జనార్ధనరావు, ఎంఆర్‌ఎఫ్ రమేష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు ఆధ్వర్యంలో గడియార స్తంభం సెంటర్లో కేక్ చేశారు. మండల పరిధిలోని తోటవారిపాలెంలో కేక్ కటింగ్, జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర ప్రోగామ్ కమిటీ కన్వీనర్ ఆలా అనిల్ ఆధ్వర్యంలో వైకుంఠపురం, వేపాలెం మండలం పందిళ్లపల్లిలో కేక్ కటింగ్ చేసి మొక్కలు నాటారు.

పర్చూరు : జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాల్లో కేక్‌లు కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రవాశాంధ్రుడు, జనసేన పార్టీ పర్చూరు నియోజకవర్గ నాయకుడు మన్నెం శ్రీకాంత్ ఆర్థిక సాయంతో అన్నదానం, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కారంపూడి సందీప్ తేజ, మణి, తులసి చంటి, సురేంద్రబాబు, ఆంజనేయులు పాల్గొన్నారు.


చీరాలలో రక్తదానం చేస్తున్న కూటమి నాయకులు

బాలికల పాఠశాలలో రక్తదాన శిబిరంలో 51 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

అద్దంకి : ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం అద్దంకి నియోజకవర్గ జనసేన నేతలు పలు కార్య క్రమాలు నిర్వహించారు. జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జనసేన సెంట్రల్ ఆంధ్రా జోన్ కమిటీ మెంబర్ గోరంట్ల సాయి, అద్దంకిటౌన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఉమ్మడి ప్రకాశం జిల్లా సంయుక్త కార్యదర్శి కృష్ణ, వెంకటేష్, వెంక ట్రావు, వీరాంజి, హరీష్, వీరాచారి, మణి, కృష్ణ, చిరంజీవి, దుర్గ, సాయి, శ్రీరామ్, చం ద్ర, చరణ్, మురళీ, రామారావు, రాము, సుభాని పాల్గొన్నారు.


పంగులూరు : మండలంలోని ప లు గ్రామాలలో పవన్ కల్యాన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో సో మవారం ముప్పవరంలోని వసతి గృహ బాలబాలికలు, సిబ్బందికి స్వీట్లు, దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాంబాబు, సుందరశెట్టి పణీంద్ర, టీడీపీ నాయకుడు ఇంటూరి పూర్ణయ్య, శ్రీనివాసరావు, స్వామి పాల్గొన్నారు. తక్కెళ్లపాడులో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేత పిచ్చిరెడ్డి, జనసేన పార్టీ నాయకులు బ్రహ్మయ్య, శ్రీను పాల్గొన్నారు.

యద్దనపూడి, (మార్టూరు) : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలను సోమవారం మండలంలో జనసేన పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. యద్దనపూడి మండ లం పూనూరులో టీడీపీ, జనసేన కార్యకర్తలు ప్రధాన సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. మిగిలిన గ్రామాలలోని పవన్ కల్యాణ్ అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. పడమర బజారున అభిమానులు కేక్ కట్ చేసి పాటకచేరీని ఏర్పాటు చేశారు. రాజుగారిపాలెంకు చెందిన అభిమానులు స్థానికంగా వెంకయ్య ఆశ్రమంలో వృద్దులకు పేదలకు అన్నదానం ఏర్పాటుచేశారు. తాటివారిపాలెం, వలపర్ల, బొబ్బేపల్లి, నాగరాజుపల్లి, రాజుగారిపాలెం గ్రా మాల్లో వేడుకలు నిర్వహించారు.

చినగంజాం : జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని పూలవారిపాలెం గ్రామంలో, సోపిరాల రైల్వేగేటు సెంటర్‌లో, కడవకుదురులో పార్టీ కార్యాలయం వద్ద కూటమి నాయకులు, పవన్ అభిమానులు కేకు కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు టి.జయరావు, సందు శ్రీనివాసరావు, చెరుకూరి రాఘవయ్య, ఏసుబాబు, కోటయ్య, నరహరి శ్రీనివాసరావు, శ్రీరా మ్, పార్థసారథి, లక్ష్మీనారాయణ, ఏసునారాయణ, వెంకటనారాయణ, జనసేన పార్టీ మండల నాయకుడు శ్రీనివాసరావు, గ్రామ పెద్ద సీతారామయ్య పాల్గొన్నారు.


కేక్ కట్‌చేస్తున్న జనసేన నేతలు


కేక్ కట్ చేస్తున్న జనసేన, టీడీపీ నాయకులు





తీయని గణపతి.. పూతరేకులతో రూపుదిద్దుకుంటున్న బొజ్జ గణపయ్య



పొదలకూరు రోడ్డులో అమ్మకానికి సిద్ధంగా ప్రతిమలు

# గణపయ్యలు సిద్ధం!

## చవితి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

శ్రమించి, విగ్రహాలను అందంగా తీర్చిదిద్దుతున్నారు. నెల్లూరు నగరం సహా జిల్లావ్యాప్తంగా అన్ని కూడళ్లలో వేల సంఖ్యలో గణేష్ మండపాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మండపాల్లో 4 నుంచి 15 అడుగుల ప్రతిమలను కొనుగోలు కొలువుదీర్చుతున్నారు. ఈ ఏడాది దాదాపు బొమ్మల ధరలు రూ.4వేల నుంచి రూ.లక్షకుపైగా ధరలు పలుకుతున్నాయి. భారీ కూడళ్లలో ఏర్పాటు చేసే ప్రతిమలకు రూ.లక్ష నుంచి 3లక్షల వరకు నిర్వాహకులు వెచ్చిస్తున్నారు. నెల్లూరులోని సీఎంఆర్ షాపింగ్‌మాల్ యాజమాన్యం పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది ఆత్రేయపురం పూతరేకులు (స్వీట్)తో భారీ ప్రతిమ తయారీకి శ్రీకారం చుట్టారు. అలాగే ప్రతి ఇంటా మట్టి గణపతులను పూజిస్తుండటంతో ఆ మేరకు చిరు కళాకారులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మరోవైపు నెల్లూరు నగరంలో సినిమా సెట్టింగ్ స్థాయిలో గణేష్ మండపాలు ముస్తాబు చేస్తున్నారు. మిరుమిట్లు గొలిపే విద్యుత్ లైటింగ్, డెకరేషన్ చేస్తున్నారు.

- నెల్లూరు (సాంస్కృతికం)


**చవితి** సంబరాలకు బొజ్జ గణపయ్యలు ముస్తాబవుతున్నారు. ఈ నెల 7వ తేదీ పండుగ రోజున వాడవాడలా విఘ్నేశ్వరులను పూజించేందుకు యువత పోటీపడి మరీ ఏర్పాట్లు చేస్తోంది. విగ్రహాలు కొనుగోళ్లు, మండపాల అలంకరణ పనులను ఇప్పటికే ప్రారంభించి, పూర్తి చేస్తున్నారు. చవితి ఉత్సవాల్లో ప్రతి ఇంటిని భాగస్వామ్యం చేస్తూ చందాలు సేకరిస్తున్నారు. చవితి వేడుకల అనుమతులకు రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో ద్వారా అందించే ఏర్పాట్లు చేయడం హర్షణీయం. ఆర్నెల్లుగా రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన కొంతమంది కళాకారులు రేయింబవళ్లు

### ● అనుమతి తప్పనిసరి

**నెల్లూరు (జడ్పీ) :** చవితి వేడుకల్లో గణేష్ మండపాల ఏర్పాటుకు విద్యుత్ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఈ విజయన్ ఒక ప్రకటనలో తెలిపారు. మండపాలకు కనెక్షన్ కావలసిన వారు తమ కార్యాలయాలకు వెళ్లి ఫీజులు చెల్లించి అనుమతి తీసుకోవాలన్నారు. అలాగే మండపాలలో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఏఈలు కూడా తనిఖీలు నిర్వహించి అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లకు సమీపాన మండపాలు వేయవద్దని సూచించారు.



నెల్లూరు నగరంలో తుది మెరుగులు దిద్దుకుంటున్న గణనాథులు



ఏం ఉంది! : సినిమా సెట్టింగ్‌ను తలపిస్తున్న మండపం



గణేశుడిని రంగులతో ముస్తాబు చేస్తున్న కార్మికుడు

# మరో బెజవాడ కానీయొద్దు!

ఎటుచూసినా నీరే.. ఇంట్లో నుంచి బయటకు అడుగు బయటపెట్టలేని దుస్థితి. తిందామంటే తిండి లేదు.. తాగుదామంటే నీరు లేదు. చివరకు విద్యుత్ కూడా లేక చీకట్లో మగ్గిపోవాల్సి వచ్చింది. 2015లో వారం పాటు నెల్లూరు నగర ప్రజలు అనుభవించిన కష్టాలివి. వారం రోజులు శ్రమించి నీటిని నగరం నుంచి బయటకు పంపినా సాధారణ జనజీవనం నెలకొనేందుకు కొన్ని నెలల సమయమే పట్టింది. అప్పటి సీఎం చంద్రబాబునాయుడు మూడు రోజులపాటు నెల్లూరులోనే ఉండి వరద బాధితులకు సహాయ సహకారాలు అందించడంలో దగ్గరుండి పర్యవేక్షించారు. ఇందుకుగల కారణాలను తెలుసుకున్న నాటి సీఎం వెంటనే కాలువలపై ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. రోజులు.. నెలలు గడిచినా నేటికీ ఆ ఆదేశాలు అమలు కాలేదు.

ఆ తర్వాత ఎన్నో వరదలు వచ్చాయి. కానీ ప్రజలకు మాత్రం కష్టాలు తప్పలేదు. ముఖ్యంగా గతేడాది డిసెంబరు 4న కురిసిన భారీ వర్షానికి నగరంలో ఎప్పుడూ ముంపునకు గురికాని మాగుంట లేఅవుట్ జలదిగ్బంధంలో చిక్కుకుంది. అడుగుతీసి అడుగు వేయలేనంతగా నీరు చేరడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. ఆక్రమణలతో కాలువలు కుంచించుకుపోయి నీటిపారుదల లేకపోవడమే ఇందుకు కారణమని అప్పటి అధికారులు తేల్చారు. కానీ నేటికీ నివారణ చర్యలు మాత్రం తీసుకోలేకపోతున్నారు.

ఏటా పోటెత్తే వరద దృశ్యాలు ఇప్పటికీ చాలా మందికి కళ్ల ముందు మెదలాడుతుంటాయి. ఆనాటి పరిస్థితి మరోసారి పునరావృతమైతే పరిస్థితేమిటి? అన్నది తలచుకుంటనే ఒళ్లు గగుర్పుడుస్తుంది. మరి మరోసారి పునరావృతం కాకుండా నాటి తప్పుల నుంచి పాఠాలు నేర్చుకున్నామా!? అదీనూ లేదు. తాజాగా విజయవాడ నగరం ముంపునకు గురైన నేపథ్యంలో మరోసారి నెల్లూరు నగరం పరిస్థితి చర్చకు దారితీసింది.

- నెల్లూరు (ఆంధ్రజ్యోతి)



నెల్లూరు గతేడాది డిసెంబరు 4న కురిసిన భారీ వర్షానికి నీటిపారుదల లేక మునిగిపోయిన మాగుంట లే అవుట్

- మేల్కొనకపోతే మళ్లీ మునకే! ●
- గత అనుభవాలతో పాఠాలు నేర్వని పాలకులు ●
- నెల్లూరులో ప్రమాదకర పరిస్థితులు ●
- ఆక్రమణలతో కుంచించుకుపోయిన కాలువ ●
- చిన్నపాటి వర్షానికే జలదిగ్బంధం ●

నెల్లూరు నగరంలో ప్రధాన పంట కాలువలతోపాటు డ్రైనేజీ కాలువలు దాదాపు రూపుకోల్పోయాయి. కొన్ని పూర్తిగా ఆక్రమణకు గురవగా మరికొన్ని కుంచించుకుపోయాయి. కృష్ణపట్నం కాలువ హరనాథపురం వద్ద సర్వేపల్లి కాలువ నుంచి ప్రారంభమై కాకుపల్లి వరకు వెళుతుంది. సర్వేపల్లి కాలువలోని నీటిని ఈ కాలువ నగరం బయటకు తీసుకెళుతుంది. నీలగిరి సంఘం నుంచి ఇస్కాన్ సిటీ వరకు ఉన్న పీటర్స్ కాలువను ఇరువైపులా ఆక్రమించి భవనాలు నిర్మించారు. చాలా చోట్ల పిచ్చి మొక్కలు, గుర్రపు డెక్కతో నిండిపోయింది. మరో ప్రధానమైన జాఫర్‌సాహేబ్ కాలువ నవబాలదుర్గాదేవి ఆలయం నుంచి నారాయణ రెడ్డి పేట వరకు సాగుతుంది. నగరం మధ్యలో వెళ్లే ఈ కాలువ పూర్తిగా రూపుకోల్పోయింది. ఇక లోలెవల్ కాలువ బెడ్ 7 మీటర్లు ఉండాల్సిందిగా 2 మీటర్లకు కుంచించుకుపోయిందని గతంలో అధికారులు తేల్చారు. దీంతో ఆశించిన స్థాయిలో ఈ కాలువ గుండా నీరు పారలేని పరిస్థితి. ఉయ్యాల కాలువ పరిస్థితి కూడా అంతే. కనుపూరు కాలువ బ్రాంచి కెనాల్ కొత్తూరు మీదుగా నగరంలో వెళుతుంది. దీనికి రెండు వైపులా వందల అడుగుల వరకు ఇరిగేషన్ స్థలం ఉంది. కానీ పూర్తిగా ఆక్రమించి భవనాలు నిర్మించారు. ఇంకా రామిరెడ్డి కాలువ, వెంగన్న కాలువ, స్లూయిజ్ కాలువలు కూడా ఆక్రమణకు గురికావడంతోపాటు పూడికతో నిండిపోయాయి. ఇవేకాదు. నగరంలో ఉన్న అనేక డ్రైనేజీ కాలువలూ ఆక్రమణకు గురయ్యాయి. ఈ కారణాల వల్లే నగరంలో చిన్నపాటి వర్షం కురిసినా నీరు ఎక్కడికక్కడ నిలబడిపోతోంది. ఆఖరుకు కాలువ జీప్ ట్రాక్‌లను కూడా ఆక్రమించేశారు.



వాకర్స్ రోడ్డులో తరిగిపోయిన కాలువ..



అరె.. ఇక్కడ కాలువ ఏమైంది!?

మద్రాసు బస్టాండు వద్ద..

### ● ఆగిపోయిన కాలువల నిర్మాణాలు

నగరంలో 13 ప్రధాన కాలువలు ఉన్నాయి. ఇవన్నీ నెల్లూరు చెరువు నుంచి గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ భూములకు సాగునీరు అందిస్తుంటాయి. అయితే కొన్నేళ్ల నుంచి నగరం క్రమేణా విస్తరిస్తుండటంతో వ్యవసాయ భూములు కూడా నివాస ప్రాంతాలుగా మారిపోతున్నాయి. దీంతో ఈ కాలువల్లో కొన్ని డ్రైనేజీ కాలువలుగా మారిపోయాయి. ఇంకొన్ని మాత్రం ఇప్పటికీ నెల్లూరు చెరువు నుంచి సాగునీరు సరఫరా చేస్తున్నాయి. ముఖ్యమైన రామిరెడ్డి కాలువ, కాకుపల్లి కాలువ, గుండ్లపాలెం కాలువ, లోలెవల్ స్లూయిజ్ కాలువ, వెంగన్న కాలువ, స్లూయిజ్ కాలువలను అభివృద్ధి చేసేందుకు 2018లో టెండర్లు పిలిచారు. సుమారు రూ.82 కోట్లతో కాలువలో బెడ్ నిర్మించడం, రెండు వైపులా లైనింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కొన్ని కాలువల పనులు కూడా మొదలు పెట్టి కొంతవరకు చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో ఈ పనులు నిలిచిపోయాయి. దీంతో ఇప్పుడు ఆ కాలువల దుస్థితి మళ్లీ పాత కథే!. యథావిధిగా పనులు జరిగి ఉంటే ఈపాటికి నగరంలో ప్రధానమైన ఆరు కాలువల అభివృద్ధి పూర్తయి ఉండేదని నగర వాసులు అంటున్నారు.

### ● ఆక్రమణల తొలగింపుతోనే సాధ్యం

నీరు పారేందుకు అవకాశం లేకుండా చేస్తే ఎటువంటి విపత్తులు సంభవిస్తాయన్నది గతంలోనే నగరం అనుభవించింది. ఇప్పుడు విజయవాడ పరిస్థితి మరోసారి గుణపాఠం నేర్పిస్తోంది. అక్కడ మాదిరి వర్షాలు నెల్లూరులో మరోసారి కురిస్తే తట్టుకోవడం కష్టం. గట్టిగా ఆరు గంటలు నగరంలో వర్షం కురిస్తే నీరు నిలబడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. గడిచిన ఏడాది కాలంలో చిన్న వర్షానికి నీరు రోడ్లపై పారుతున్న దృశ్యాలు అనేకసార్లు కనిపించాయి. ఇంతటి ప్రమాద పరిస్థితులు హెచ్చరిస్తున్నప్పుడు అందరూ మేల్కోవాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాలువపై ఆక్రమణల తొలగింపు నగరంలో ప్రధాన సమస్యగా మారుతోంది. అధికారులు తొలగింపుకు పూనుకుంటే రాజకీయ నాయకులు అడ్డుకోవడం పరిపాటిగా మారిందన్న విమర్శలున్నాయి. ఆక్రమణలు తొలగిస్తే అందరికీ మంచిదన్న విషయాన్ని మరుస్తున్నారు.

## బలహీన చెరువులు, కాలువలకు మరమ్మతులు : కలెక్టర్

**నెల్లూరు (హరనాథపురం) :** జిల్లాలో బలహీనంగా ఉన్న చెరువులు, కాలువలకు వెంటనే మరమ్మతు పనులు చేయించి, భారీ వర్షాలు, వరదలను దీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడారు. ఆయకట్టుకు సంబంధించి స్థానికతను నిర్ధారించేందుకు తహసీల్దారు, ఇరిగేషన్, వ్యవసాయశాఖ అధికారుల సమన్వయంతో పని చేయాలని సూచించారు. రికార్డులను పరిశీలించి పాత ఆయకట్టును తొలగించడం, కొత్తగా వచ్చిన దానిని జతచేయటం తదితర పనులను పూర్తి చేసి పూర్తిస్థాయి నివేదికను తయారు చేయాలన్నారు. జిల్లాలో ఏ ప్రాంతంలోనైనా చెరువులు, కాలువలకు ఇబ్బందులు కలిగితే వెంటనే కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూముకు తెలియచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్వో లవన్న, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### ● క్విజ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

ఆర్బీఐ-90 క్విజ్ పోటీల పోస్టర్‌ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్న విద్యార్థులంతా ఈ పోటీలలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం శ్రీకాంత్ ప్రదీప్‌కుమార్, డీఆర్వో లవన్న, పంచాయతీ అధికారి సుస్మితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్విజ్ పోటీల పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ తదితరులు

## వాన అంటేనే కావలిలో కలవరం

**కావలి :** పట్టణం మీదుగా వెళ్లే కాలువలు, వంకలు, వాగులు, గుంటలు ఆక్రమణకు గురి కావటంతో భారీ వర్షాలు వస్తే ప్రజలకు మునక తప్పని పరిస్థితి నెలకొంది. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని కావలి ఎమ్మెల్యే వెంకట క్రిష్ణారెడ్డి ప్రధాన కాలువల్లో పూడిక తీయించారు. ఇంత వరకు బాగానే ఉన్నా ఆక్రమణల తొలగింపుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఐదేళ్లుగా తూర్పు వైపు ఉన్న పొలాలను లేఅవుట్లుగా మార్చి ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ఆ లేఅవుట్లలోకి వర్షపు నీరు వెళ్లకుండా పట్టణం, పొలాల మధ్య భారీ గోడ నిర్మించారు. దీంతో నీరు పొలాల్లోకి వెళ్లేందుకు మార్గంలేక గోడ వెంబడి ఉన్న పంట కాలువ ద్వారా తుమ్మలపెంట రోడ్డులోకి వెళుతున్నాయి. తుమ్మలపెంట రోడ్డులోనూ పంట, వరద కాలువలు ఆక్రమణకు గురికావడంతో పాతూరు, దళిత వాడ ప్రాంతాలతోపాటు లోతట్టు ప్రాంతాల్లోకి చేరిపోతున్నాయి. ఇక అంతర్గత పెద్ద కాలువలన్నీ ఆక్రమణకు గురయ్యాయి.

● జాతీయ జెండా ఐకానిక్‌కు ఎదురుగా ఉన్న పెద్ద కాలువ పూర్తిగా ఆక్రమణకు గురికావటంతో వర్షం వస్తే నీరంతా ట్రంకు రోడ్డుపైఇ చేరిపోతోంది. అలాగే మందాటి చెరువు వరవ దిగువ ప్రాంతంలో వర్షపునీటి మార్గాలన్నీ ఆక్రమణకు గురికావటంతో ఆ నీరు కూడా ట్రంకు రోడ్డు మీదుకు చేరుతోంది.

● పట్టణానికి తూర్పు వైపు ఉన్న వెంగాయగారి పాలెం చుట్టూ లేఅవుట్లు వేసి కాలువలను ఆక్రమించడంతో చిన్నపాటి వర్షం కురిసినా వెంగాయగారి పాలెం మునకకు గురవుతోంది.

● రైల్వే ట్రాక్‌కు పడమర వైపు ఉన్న వైకుంఠపురం, ముసునూరు ఎస్సీ, ఎస్టీ కాలనీలకు వర్షపునీటి ముంపు ఉంది. ముసునూరు చంద్రబాబు నాయుడు కాలనీ, దివ్యాంగుల కాలనీ, గిరిజన కాలనీలు కొద్దిపాటి వర్షం వచ్చినా స్థానికులు అవస్థలు పడుతున్నారు.

● అటవీ ప్రాంతం నుంచి వచ్చే వర్షపు నీటిని వైకుంఠపురం వైపు మళ్లించటంతో అక్కడ కాలువలు లేక నీరంతా ఇళ్లలోకి చేరిపోతోంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి కాలువల్లో ఆక్రమణలు తొలగించి, వరద కష్టాల నుంచి తమను గట్టెక్కించాలని ప్రజలు కోరుతున్నారు.



తుమ్మలపెంట రోడ్డులో కుంచించుకుపోయిన కాలువ

### ● దయచేసి వినండి ●

## వరదలతో రైళ్ల రద్దు!

● సుమారు 50 వరకు... మరికొన్ని దారి మళ్లింపు.. ఇంకొన్ని ఆలస్యం

**నెల్లూరు (వెంకటేశ్వరపురం), సెప్టెంబరు 2 :** విజయవాడలో వరద ముంపుతో జిల్లా మీదుగా వెళ్లే అనేక రైళ్లు రద్దు కావడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు.విజయవాడలో పోటెత్తిన వరద కారణంగా రైల్వేట్రాకు దెబ్బతిన్నది. అలాగే తెలంగాణలోనూ భారీ వర్షాల కారణంగా మహబూబాబాద్ వద్ద రైల్వేట్రాక్ దెబ్బతిన్నది. దీంతో హైదరాబాద్‌కు వెళ్లే సింహపురి, నారాయణాద్రి, హైదరాబాద్, చార్మినార్, పద్మావతి ఎక్స్‌ప్రెస్‌లతోపాటు సుమారు 50 రైళ్లను రద్దు చేశారు. మరికొన్నింటిని దారి మళ్లించారు. ఇంకొన్ని రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. 4వ తేదీ వరకు ఇదే పరిస్థితి ఉంటుందని రైల్వే శాఖ అధికారులు ప్రకటించారు. రైళ్ల రద్దుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం నెల్లూరు రైల్వేస్టేషన్‌లో రైళ్ల కోసం నిరీక్షిస్తున్న గంటల తరబడి వేచి ఉన్నారు. ముందుగా ఆన్‌లైన్ రిజర్వేషన్ చేసుకొన్న ప్రయాణికులకు నగదు రిఫండ్ చేస్తున్నారు. అదేవిధంగా టికెట్లు తీసుకొన్న వారికీ ఆయా స్టేషన్లలో నగదు తీసుకోవాలని రైల్వేశాఖ అధికారులు సూచించారు.



నెల్లూరుస్టేషన్‌లో వేచి ఉన్న ప్రయాణికులు

### విజయవాడకు 20 బృందాలు

**నెల్లూరు (జడ్పీ) :** విజయవాడలో దెబ్బతిన్న విద్యుత్ లైన్లను పునరుద్ధరించేందుకు సీఎండీ సంతోష్‌రావు ఆదేశాలతో జిల్లా నుంచి 200 మంది సిబ్బందిని 20 బృందాలుగా సోమవారం పంపినట్లు ఎస్ఈ విజయన్ ఓ ప్రకటనలో తెలిపారు. వీరంతా విద్యుత్ పునరుద్ధరణ పనులు పూర్తిచేసి వస్తారని పేర్కొన్నారు.



సంబరం

ఇందుకూరుపేట : వెయ్యి కిలోల కేక్‌ను కట్ చేసి ఎమ్మెల్యేకు తినిపిస్తున్న ఎంపీ వేమిరెడ్డి

జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం జిల్లావ్యాప్తంగా అట్టహాసంగా జరిగాయి. ఆ పార్టీ నేతలు, అభిమానులు ప్రధాన కూడళ్లలో కేకులు కట్ చేసి పంచి పెట్టారు. అన్నదానం, రక్తదాన శిబిరాలు, గొడుగుల వితరణ, బైక్ ర్యాలీలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఇందుకూరుపేట మండలం గంగపట్నంలో జిల్లా పవన్‌కల్యాణ్ యువత అధ్యక్షుడు గుడి హరికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వెయ్యి కిలోల కేకును ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.

# పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**● పలుచోట్ల కేకులు కట్ చేసి పంపిణీ ● అన్నదానం నిర్వహణ ● రక్తదాన శిబిరాల ఏర్పాటు**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం జిల్లాలోని ప్రతి మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లోనూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసైనికులు కేకులు కట్ చేసి పంచిపెట్టారు. పలుచోట్ల అన్నదానం చేశారు. మరికొన్ని చోట్ల రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జనసేన నాయకులతోపాటు టీడీపీ, బీజేపీ నేతలు కూడా పాల్గొన్నారు. ఆ వివరాలు..



కావలిటౌన్ : రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దగుమాటి క్రిష్ణారెడ్డి



కలిగిరి : రక్తదాన శిబిరంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**జలదంకి, సెప్టెంబరు 2 :** ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం మండలంలో వినూత్నంగా జరుపుకున్నారు. ఒకరోజు ముందుగా అన్నవరంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సోమవారం జలదంకి, జమ్మలపాలెంలో కేక్‌కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. గట్టుపల్లిలో జనసేన సీనియర్ నా యకుడు నిమ్మలపల్లి రామ్‌చైతన్య పాల్గొని, పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ర్యాలీ నిర్వహించారు. చినక్రాకలో ఉదయగిరి సెగ్మెంట్ ఇన్‌చార్జి కాశీరావు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు తోట



జలదంకి : చినక్రాకలో మొక్కలు నాటుతున్న జనసైనికులు



అల్లూరు : రక్తదానం చేస్తున్న బీద గిరిధర్

మురళి, జనసేన అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**లింగసముద్రం :** పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండలంలోని పెదపవని, లింగసముద్రం గ్రామాల్లో సోమవవారం జనసేన, టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. పెదపవనిలో జన సైనికులు కె దినేష్‌బాబు, ఎస్ అఖిల్, అంగిశెట్టి ప్రకాష్, జె హరీష్, షేక్ ఖాజాలు భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గొర్రెపాటి సాంబయ్య, షేక్ రఫీ, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు. లింగసముద్రంలోని బలిజపాలెంలో జనసేన నేత అంగులూరి నరసింహారావు ఆధ్వర్యంలో సుమారు 700 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కేఆర్ జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో జనసేన నాయకులు కొట్టే వెంకటనారాయణ, కొణిదెల శ్రీనివాసులు, టీడీపీ నేత ఈ పుల్లయ్య తదితరులు మొక్కలు నాటారు. స్థానిక అంబేడ్కర్‌నగర్‌లో జనసేన నాయకుల ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. రాత్రి 7 గంటలకు జరిగిన కార్యక్రమానికి జనసేన మండల అధ్యక్షుడు అంగులూరి నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ నాయకులు గరిక మోహన్, కే చినమాలకొండయ్య, చట్ల శివ, బల్లి రవి, దాసరి రాజా, పీ శ్రావణ్, వై రమణయ్య తదితరులు కేక్ కట్ చేసి పలువురికి పంపిణీ చేశారు.

**అల్లూరు :** జనసేన అధినేత పవన్ కళ్యాన్ జన్మదిన వేడుకలను సోమవారం అల్లూరులో జనసేన, టీడీపీ, జనసేన నాయకులు ఘనంగా నిర్వహించారు. జనసేన మండలాధ్యక్షుడు కే కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ కూడా రక్తదానం చేశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. పాతబస్టాండు కూడలిలో పేదలకు అన్నదానం, కేక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బండి శ్రీనివాసులురెడ్డి, కృష్ణచైతన్య, అరగల రమణయ్య, రుద్రయ్య, ఆట తిరుమల, కత్తుల విజయకుమార్, పేట రాఘవయ్య తదితరుల పాల్గొన్నారు.

**కందుకూరు :** ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం కందుకూరులో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అన్న క్యాంటీన్‌లో ఉదయం 500 మందికి పైగా అల్పాహారం అందించటంతోపాటు అక్కడే కేకు కట్‌చేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఏరియా హాస్పటల్‌లో రోగులకు పండ్లు పంపిణీచేశారు. ఉప్పుచెరువు సమీపంలో ఉన్న జీ ప్లస్ త్రీ గృహ సముదాయాల వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు గోకరాజు మదన్, ఇతర నాయకులు, పవన్‌కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.కాగా జనసేన నాయకుడు మేడా రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో పట్టణంలోని స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల పాఠశాలలో చిన్నారులకు సోమవారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గోకరాజు మదన్, సిగా తిరుపాలు, ఆవుల రవి తదితరులు పాల్గొన్నారు.

**ఉలవపాడు :** మండలంలోని పలు గ్రామాల్లో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. జనసేన నాయకులు, పవన్ అభిమానులు, కూటమి నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి పవన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఉలవపాడు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నియోజకవర్గ జనసేన అధ్యక్షులు దేవళ్ల భాస్కర్ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం జరిగిన రక్తదానశిబిరంలో 20 మంది జనసైనికులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అయ్యప్ప, మహబూబ్ బాషా, సుమన్, బాలచంద్ర, ఆంజనేయులు, పవన్‌కుమార్, సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

**కలిగిరి :** స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లా ఆవరణలో సోమవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జనసేన నాయకులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానానికి యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జాతీయ కమిటీ వ్యవసాయ కన్వీనర్ మేడం పెంచలనరసింహారెడ్డి, టీడీపీ నాయకులు బిజ్జం కృష్ణారెడ్డి, బాసిం నరసింహులునాయుడు, చీమల తాతయ్య, బీవీ రామారావు, జీ మదన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కావలిటౌన్ :** ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం పట్టణంలో రెండు వర్గాల మధ్య పోటాపోటీగా జరిగాయి. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు బ్రిడ్జి కూడలిలో జనసేన పట్టణ అధ్యక్షుడు పబ్బా సాయి అధ్యక్షతన మరో వర్గం వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి రక్తదాతలను అభినందించారు. కార్యక్రమంలో జనసేన నేతలు వెంకటసుబ్బయ్య, ఆలా శ్రీనాథ్, శరణ్, టీడీపీ నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, పోతుగుంట అలేఖ్య, గుత్తికొండ కిషోర్, జ్యోతి బాబురావు, పొట్లూరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**● మూడు వర్గాలు మంచిది కాదు**

జనసేనలో మూడు వర్గాలు మంచి సాంప్రదాయం కాదని, టీడీపీలో కూడా అభిప్రాయ బేధాలున్నాయని కానీ వర్గాలు లేవని ఎమ్మెల్యే చురకలు అంటించారు. జనసేనలో మూడు వర్గాలుగా కొనసాగితే తాను ఏవర్గానికి పని చేయాలని ప్రశ్నిస్తూ, వర్గాలుగా కార్యక్రమాలు నిర్వహిస్తే ఇకపై తాను హాజరు కానని స్పష్టం చేశారు.

**కొండాపురం :** ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను మండలంలో సోమవారం పార్టీశ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జనసేన రాష్ట్ర కమిటీ సభ్యుడు బీ కాశీరావు పాల్గొన్నారు.కొండాపురంలోని టీడీపీ కార్యాలయంవద్ద జనసైనికులు భారీకేకును కట్‌చేశారు. భీమవరప్పాడులో జనసైనికులు రాయళ్ల ప్రసాద్, పోతల శ్రీకాంత్ తదితరులు 20 కేజీల కేకును కట్‌చేసి పంపిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు ఎమ్.ఓంకారం, పోలిసేని రమేష్, చాగంటి క్రిష్ణ, జనసేన కన్వీనర్ ఆకుల వెంకట్, నాయకులు తిప్పినేని రమేష్, కాకుటూరు రాఘవేంద్ర, తిప్పినేని నరేష్, బొట్లపాటి వాసు తదితరులు పాల్గొన్నారు.వెల్లటూరివారిపాలెం ఎస్సీ కాలనీలో పీ శ్రీహరి, ఎం.వెంకట్రావులు అన్నదానం ఏర్పాటు చేశారు.

**సీతారామపురం :** ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను సోమవారం బస్టాండ్ సెంటర్‌లో జనసేన మండల కన్వీనర్ పాలిశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రోడ్డుకిరువైపులా మొక్కలు నాటారు. కార్యక్రమంలో టీడీపీ 8వ బూత్ ఇన్‌చార్జి తోట మాల్యాద్రి, తోట నరసింహులు, సురేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

**అనంతసాగరం:** స్థానిక బస్టాండ్ సెంటర్‌లో కూటమి నాయకులు భరత్, ఉదయగిరి రవి, మనోజ్‌కుమార్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, ప్రసాద్, రమణయ్యలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. అలాగే రేవూరులో పవన్‌కల్యాణ్ అభిమానులు వేడుకలు నిర్వహించి మొక్కలు నాటారు.



ఉదయగిరి రూరల్: కేక్ కట్ చేస్తున్న జనసైనికులు

కందుకూరులో జనసైనికుల సంబరాలు





ఉలవపాడు : పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న కూటమి నాయకులు



లింగసముద్రం : పెదపవనిలో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ, జనసేన నేతలు



సీతారామపురం : కేక్ తినిపించుకుంటున్న జనసైనికులు



అనంతసాగరం : కేక్ కట్ చేస్తున్న నాయకులు

**ఉదయగిరి రూరల్ :** స్థానిక జనసైనికులు రంగనాయకుల స్వామి ఆలయం నుంచి మెయిన్‌బజార్ గుండా బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు యువత రక్తదానం చేశారు. అలాగే మండలంలోని గండిపాళెం బస్టాండ్ సెంటర్‌లో జనసేన నాయకులు షేక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జనసేన, టీడీపీ నాయకులు బయ్యన్న, రవీంద్రబాబు, సురేంద్రరెడ్డి, కిరణ్‌కుమార్, ఉమాసాయిరాం, గూడూరు వెంకటేశ్వరరావు, హరినాథ్, కృష్ణయాదవ్, మాబాషా, లక్ష్మయ్య, బాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**వరికుంటపాడు:** జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిమ్మారెడ్డిపల్లి బస్టాండ్ సెంటర్‌లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు.



వరికుంటపాడు: ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న నాయకులు

## బట్టేపాడులో శ్రీకృష్ణాష్టమి



శ్రీకృష్ణుడి ప్రతిమను ఊరేగిస్తున్న భక్తులు

**ఆత్మకూరు, సెప్టెంబరు 2:** త్రైతసిద్ధాంత ప్రబోధ సే వాసమితి, ఇందుజ్ఞాన వేదిక సభ్యులు బట్టేపాడులో వారం రోజులు నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు సో మవారంతో ముగిశాయి. అనంతరం శ్రీకృష్ణుని ప్రతిమను వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు నర్సారెడ్డి, పెంచల నరసయ్య, వెంకటేశ్వర్లు, పెంచ లరెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మర్రిపాడులో వైఎస్ వర్ధంతి



వర్ధంతిలో పాల్గొన్న
మేకపాటి రాజమోహన్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి

**మర్రిపాడు, సెప్టెంబర్ 2:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతిని సోమవారం బ్రాంహ్మణపల్లిలో పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంతో పాటు అన్నీ పంచాయతీల్లో నాయకులు కార్యక్రమాలను నిర్వహించారు.

## డీఎస్పీ వేణుగోపాల్‌కు సన్మానం

**ఆత్మకూరు, ఆగస్టు 12:** స్థానిక డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాల్‌ను సోమవారం టీడీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి ఆధ్వర్యంలో పలువురు టీడీపీ మహిళా నేతలు మర్యాదపూర్వకంగా కలిసి స న్మానించి అభినందలనులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి పాల్గొన్నారు.

**దుత్తలూరు(ఉదయగిరి రూరల్):** మండల ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆదిలక్ష్మిని సోమవారం బీజేపీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రి నాయుడు, చుండి హరిగోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## స్వీపర్లకు జీతాలు చెల్లించాలి

**అనంతసాగరం, సెప్టెంబరు 2:** మండలంలోని పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు రావాల్సిన జీతం బకాయిలు చెల్లించాలని సీఐటీయూ నాయకులు సోమవారం ఎంఈవో-2 ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అన్వర్‌బాష, స్వీపర్లు పాల్గొన్నారు.

## హద్దులు చూపాలని వినతి

**ఉదయగిరి రూరల్, సెప్టెంబరు 2:** స్థానిక ప్రభుత్వ వైద్యశాల సమీపంలోని శ్రీదేవి, భూదేవి సమేత వెం కటేశ్వరస్వామి ఆలయానికి హద్దులు చూపాలని ఆలయ తాత్కాలిక కమిటీ సభ్యులు సోమవారం తహసీల్దారు సుభద్రకు వినతిపత్రం అందజేశారు. సర్వే చేయించి హద్దులు చూపాలని కోరారు.

## 'నా పేరుతో చందా వసూలు చేయొద్దు'

**కావలి, సెప్టెంబరు 2:** నా పేరు చెప్పి వినాయక చవితి చందాలు వసూలు చేస్తే ఉపేక్షించేదిలేదని, అలాంటివి ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన వద్దకు ఎవరైనా వస్తే చందాలు ఇచ్చే వాడి నే కానీ, నా పేరు చెప్పి చందాలు తీసుకోమని ప్రోత్సహించే వాడిని కాదన్నారు. కావలి ప్రజలు ప్రశాంతంగా వినాయకచవితిని జరుపుకోవాలన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**లింగసముద్రం, సెప్టెంబరు 2:** వీఆర్ కోట గ్రామ సమీపంలోని మన్నేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. అందిన సమాచారం మేరకు సోమవారం తెల్లవారు జామున ఐదుగంటల సమయంలో ఎస్సై షేక్ మహమ్మద్ సుభాని, సిబ్బంది ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని ట్రాక్టర్‌ను, డ్రైవర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

## దురలవాట్లకు వీడితేనే అభివృద్ధి

**కందుకూరు, సెప్టెంబరు 2:** దురలవాట్లు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని సీఐ వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంతి కాలనీలో సోమవారం సాయంత్రం స్థానికులతో ఆయన సమావేశం నిర్వహించారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి కలిగిఉన్నా, వినియోగిస్తున్నా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రో డ్డు ప్రమాదాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరగాళ్ల మాయలో పడి నష్టపోకుండా పాటించా ల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

## పవన్ పుట్టినరోజు వేడుకలో అపశ్రుతి

**● యువకుడి మృతి. మరొకరి పరిస్థితి విషమం**



ఇందూరి సాయి మృతదేహం

**కందుకూరు :** పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కందుకూరులో విషాదం నింపాయి. సోమవారం రాత్రి పట్టణంలోని ఏకలవ్యనగర్ ప్రాంతంలో పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు తమ అభిమా న నటుడు పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మోటారుసైకిళ్లతో విన్యాసా లు చేస్తుండగా, అవి అదుపుతప్పి ఢీకొట్టడంతో ఇందూ రి సాయి (23) మృతిచెందగా, కందుకూరి సాయిమణి కంఠ పరిస్థితి విషమంగా ఉంది. సంఘటనాస్థలంలోనే తీవ్రమైన గాయాలతో అపస్మారకస్థితికి వెళ్లిన వారి కందుకూరు ఏరియా హాస్పటల్‌కు తరలించగా సాయి అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సాయిమణికంఠను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. కందుకూరులో విషాదచాయలు అలముకున్నాయి.

## తహసీల్దారుకు సత్కారం

**అల్లూరు, సెప్టెంబరు 2 :** తహసీల్దారు లక్ష్మీ నారాయణను నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా చైర్మన్ దాసరి పోలయ్య సోమవారం కలిసి సత్కరించారు. ఆయన కార్యాలయంలో కలుసుకొని శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. గిరిజన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.





## సమస్యలపై ఎమ్మెల్యేతో వంటేరు చర్చ

**జలదంకి, సెప్టెంబరు 2:** అమెరికా పర్యటన ముగించుకుని నియోజకవర్గానికి చేరుకున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వింజమూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాకర్లతో వంటేరు భేటీ అయి, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. చెరువులు, సోమశిల జలాశయం పరిధిలోని కాలువల దుస్థితి, రైతులకు ఉన్న సాగునీటి ఇబ్బందులు, రోడ్ల మరమ్మతుల విషయమై ఇద్దరూ కూడా చర్చించుకున్నారు.

## చికిత్స పొందుతూ మృతి

**వలేటివారిపాలెం, సెప్టెంబరు 2:** అయ్యవారిపల్లె ముచ్చు సుబ్బారావు (23) గుంటూరులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం వేకువజా మున మృతి చెందాడు. సుబ్బారావు గత నెల 27న వలేటివారిపాలెం నుంచి మోటారు బైకుపై అయ్యవారి పల్లెకి వెళుతుండగా, తూమలేరు వద్ద జాతీయ రహదారిపై అడవిపందిని తగిలి కిందపడ్డాడు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## డాక్టర్ సుబ్రహ్మణ్యంకు నివాళి

**కావలిటౌన్, సెప్టెంబరు 2:** ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దివంగత డాక్టర్ సుబ్రహ్మణ్యం వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం ఉదయగిరి రోడ్డులోని ఆయన విగ్రహానికి బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ నిర్వాహకులు నివాళులర్పించారు. బెస్ట్ ఫ్రెండ్స్ కన్వీనర్ సుబ్రహ్మణ్యం సన్నిహితులు, జేబీ విశ్రాంత ప్రిన్సిపాల్ పోతురాజు అధ్యక్షతన సుబ్రహ్మణ్యం, ఎస్ఆర్ శంకరన్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకట్రావు, మల్లికార్జున, కాంతారావు పాల్గొన్నారు.

## నోషనల్ ఖాతాలను సరి చేయాలని వినతి



తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

**ఉదయగిరి రూరల్, సెప్టెంబరు 2:** రైతుల పొలాలకు సంబంధించి నోషనల్ ఖాతాలను సరి చేసి వారికి బ్యాంకు రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు, పలువురు రైతులతో కలిసి సోమవారం తహసీల్దారు ఎం.సుభద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడారు. నోషనల్ ఖాతా నెంబర్లు సరిగా లేకపోవడంతో వన్ బీ, అడంగల్ రాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా ప్రభుత్వాలు ఇంత వరకు పంట పెట్టుబడి సాయం అందించకపోవడం దారుణమన్నారు. అర్హులైన కౌలు రైతులకు భూ యజమానులను ఒప్పించి కౌలు కార్డులు మంజూరు చేయాలని, వ్యవసాయ విద్యుత్ సరఫరా వేళలను మార్చాలని డిమాండ్ చేశారు. ఉపాధిపథకాన్ని వ్యవసాయరంగానికి అనుసంధానం చేసి రైతులను కాపాడాలన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా రైతుల తలరాతలు మారడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయమ్మ, ఫరుద్దీన్‌బాషా, కోడె రమణయ్య, పందిళ్ల వెంకటేశ్వర్లు, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

## కష్టాలు తీర్చడం చంద్రబాబుకే సాధ్యం

**కొండాపురం, సెప్టెంబరు 2:** రాష్ట్ర ప్రజల కష్టాలను తీర్చడం ఒక్క చంద్రబాబుకే సాధ్యమవుతుందని మాజీ జడ్పీటీసీ దామా మహేశ్వరావు అన్నారు. కొండాపురంలో సోమవారం టీడీపీ నాయకులతో కలసి విలేకరులతో మాట్లాడారు. ఆదివారం వస్తుందనే ఉద్దేశంతో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని ఒక్కరోజు ముందే పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. భారీవర్షాలకు కృష్ణా, గుంటూరు జిల్లాలో వరద పరిస్థితిపై రాత్రింబవళ్లు రోడ్లపై ఉంటూ అధికారులను, మంత్రులను, పార్టీశ్రేణులను సహాయకచర్యల్లో పాల్గొనేలా పరుగులు పెట్టిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మామిళ్లపల్లి వెంకటరమణయ్య, వల్లేటి కొండలరావు, ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**కావలి రూరల్, సెప్టెంబరు2:** స్థానిక బుడంగుంటలో సోమవారం మధ్యాహ్నం తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగినట్లు రూరల్ పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసుల కథనం మేరకు.. ఎస్సీ కాలనీకి చెందిన గుండాబత్తిన ప్రసాద్ తన భార్యకు అనారోగ్యంగా ఉండటంతో పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలకు వెళ్లి చూపించుకుని ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో ఇంటి, బీరువా తలుపులు పగలగొట్టి ఆరు గ్రాముల బంగారు వస్తువులు, వెండి పట్టీలు, వెండి వస్తువులు దొంగిలించుకు పోయారని బాధితుడు ఫిర్యాదు చేశారు. సీఐ రాజేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు

**కందుకూరు, సెప్టెంబరు 2:** మున్సిపాలిటీ పరిధిలోని శివారుప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, ప్రత్యేకచర్యలు చేపట్టి వ్యాధులు ప్రబలకుండా చూడాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బీ సురేష్‌బాబు కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కేవీ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. పారిశుధ్యం అధ్వానంగా ఉండి దోమలు విజృంభిస్తున్నం దున డెంగ్యూ జ్వరాలు వ్యాప్తిచెందే ప్రమాదం ఉందన్నారు. ఖాళీ స్థలాలలో చిల్లచెట్లు ఇతర పిచ్చిచెట్లు పెరిగి విషస ర్పాలకు ఆవాసాలుగా మారి రాత్రివేళల్లో స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకుడు ఆనంద్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రకాశం'లో ధ్యాన తరగతులు

**కందుకూరు, సెప్టెంబరు 2:** స్థానిక ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులకు సోమవారం ధ్యానంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. పిరమిడ్ మాస్టర్ టీఎస్ రామమూర్తి(రాము) ధ్యానం ఆవశ్యకతను వివరించారు. ప్రతిఒక్కరూ దినచర్యలో ధ్యాన్యాన్ని భాగం చేసుకుంటే ఏకాగ్రత పెరిగి ఉన్నతస్థితికి చేరుతారని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు పలు రంగాలలో ప్రవేశం కల్పిస్తుండటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కర స్పాండెంట్ కంచర్ల రామయ్య, ప్రిన్సిపాల్ డాక్టరు సీహెచ్ రవి కుమార్, రజని, ప్రసాద్, ఎస్ఎన్ మీరావలి పాల్గొన్నారు.

## వైద్యశాలలో పింఛన్ అందజేత

**వరికుంటపాడు, సెప్టెంబరు 2:** జీ.కొండారెడ్డిపల్లికి చెందిన ఓ వృద్ధురాలు అనారోగ్యంతో నెల్లూరు వైద్యశాలలో చికిత్స పొందుతోంది. సోమవారం గ్రామంలో పింఛన్ల పంపిణీకి వెళ్లిన వెల్ఫేర్ అసిస్టెంట్ కె.మహేష్ విషయం తెలుసుకుని నెల్లూరులో ఆమె చికిత్స పొందుతున్న వైద్యశాలకు వెళ్లి పింఛన్ నగదు రూ.4వేలను అందజే శారు. విషయం తెలుసుకున్న అధికారులు, గ్రామస్థులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.